ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-1-2024 శనివారం సంపుటి : 29 సంచిక : 337 పేజీలు : 10+4 వెల : 6.50

అంతరిక్షంలో పిఒఇఎం-3 పనితీరు పరీక్షించిన ఇస్రో

రాజ్యసభకు ఆప్‌నేత స్వాతిమలివాల్

5లో






శుక్రవారం హైదరాబాద్ జెఎన్‌టియు వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

## వర్సిటీల్లో కొత్త కోర్సులకు ఇస్రో సౌజన్యం

### భావితరాలకు మేలు చేసే ప్రయోగాలు చేయాలి

### వైఫల్యాల నుంచే మనకు విజయాలు: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), జనవరి 5, ప్రభాతవార్త:** కూకట్‌పల్లి జెఎన్‌టియు యూనివర్సిటీలో 12వ స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్, సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పెస్ డా.శ్రీధర్ పనికర్ సోమనాథ్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రపంచం ఇప్పుడు భారతదేశం పైపు చూస్తుందని డిగ్రీ పొందడంలో మీకు తల్లిదండ్రులకు ఆచార్యవర్గం వారు మీరు ఎంత కృషి చేశారో మీరు ఎప్పుడు మరువకూడదని అన్నారు. మానవీయ కోణంలో మీరు ఆలోచన చేయాలని జీవితంలో అనేక ఫెల్యూర్ వస్తాయి ఫెల్యూర్ నుండి మనంవిజయాల కోసం కృషి చేయాలి తప్పా అయ్యో ప్రయత్నంలో వెనుకపడ్డాం కదా అని మన ప్రయత్నం ఎప్పుడు ఆపకూడదన్నారు. ఇస్రో సంస్థ కూడా 2023లో దాదాపు విజయం వస్తుంది అన్న సమయంలో నాలుగు ఫెల్యూర్ వచ్చాయని అయినా కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దేశప్రజలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం వారు మాపైన ఎంతో నమ్మకం ఉంచారు. మేము కూడా ఎక్కడ పొరపాటు ≫2

## ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి 'రక్షణ' భూములివ్వండి

### రాష్ట్రంలో సైనిక్ స్కూలు ఏర్పాటు చేయాలి

### కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌ను కోరిన ముఖ్యమంత్రి

### గ్రేటర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి

### వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రూ.1800 కోట్లు విడుదల చేయండి: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సిఎం రేవంత్ విజ్ఞప్తి



శుక్రవారం ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన సిఎం రేవంత్, చిత్రంలో మంత్రి ఉత్తమ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి5:** హైదరాబాద్ నగరంలో రహదారులు,ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ పరిధిలో ఉన్న భూములు కేటాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం కలిశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మెహిదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామని, ఇందుకోసం అక్కడ ఉన్న రక్షణ శాఖ భూమి 0.21 హెక్టార్లను బదిలీ చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆ భాగంలో మినహా స్కైవే నిర్మాణం పూర్తి కావస్తున్నందున ఆ భూమిని వెంటనే బదిలీ చేయాలని కోరారు. అందుకు రక్షణ శాఖ మంత్రి సుముఖత వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్-రామగుండంను కలిపే రాజీవ్ రహదారిలో ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, ఎంట్రీ,ఎగ్జిట్ ర్యాంపుల నిర్మాణానికి మొత్తంగా 11.30 కిలోమీటర్ల కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ భూమి అవసరమని దానిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. నాగ్‌పూర్ హైవే(ఎన్‌హెచ్-44)పై కండ్లకోయ సమీపంలోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ మొత్తంగా 18.30 కిలోమీటర్ల మేర ప్రతిపాదించామని,అందులో 12.68 కిలోమీటర్ల మేర ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి,నాలుగు ప్రాంతాల్లో ఎగ్జిట్,ఎంట్రీలకు,భవిష్యత్తులో డబుల్ డెక్కర్(మెట్రో కోసం) కారిడార్, ఇతర నిర్మాణాలకు మొత్తం 56 ఎకరాల రక్షణ శాఖ భూములు బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రికి ≫2

**నామినేటెడ్ ఎమ్మెల్సీల కేసు:**

## బిఆర్ఎస్ పిటిషన్ పరిశీలన తర్వాతే విచారణ

### ఈ నెల 23కి వాయిదా

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** నామినేటెడ్ ఎమ్మెల్సీల నియామకాలపై బిఆర్ఎస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌కు విచారణార్హత ఉందా? లేదా? అనే విషయాన్ని ముందు తేలుస్తామని ఆ తర్వాతే విచారణపై నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర హైకోర్టు స్పష్టంచేసింది. తదుపరి విచారణను ఈ నెల 23 కు వాయిదా వేసింది. నామినేటెడ్ కోటాలో రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరినియామకానికి సంబంధించిన ఫైలును గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌కు పంపగా ఆమె తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ బిఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు విచారించింది. శాసనమండలిలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు పార్టీ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలను నామినేట్ చేస్తూ గత సెప్టెంబర్‌లో అప్పటి సిఎం కేసిఆర్ అధ్యక్షతన ≫2

## రాష్ట్రంలో 33 జిల్లాల గ్రంథాలయ చైర్మన్ల తొలగింపు

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** తెలంగాణలో రేవంతరెడ్డి ప్రభుత్వం పాలనా పరమైన పలు మార్పులు, చేర్పులూ చేపట్టింది. మరోపక్క గత కేసీఆర్ ప్రభుత్వం నియమించిన వివిధ కార్పొరేషన్లు, సంస్థలకు సంబంధించిన చైర్మన్లతో కూడి పాలకవర్గాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా నామినేటెడ్ పోస్టులైన చైర్మన్లు, పాలక వర్గాల సభ్యుల్లో కొందరు మాత్రం వైదొలగకుండా పదవులనే అంటిపెట్టుకుని ఉన్నారు.మరికొందరుఅయితే తమంత తామే రాజీనామా చేసి పదవుల నుండి వైదొలగుతున్నారు. ఇటువంటి వారి విషయంలో మాత్రం ప్రస్తుత ప్రభుత్వం నిర్ధాక్షణ్యంగా వ్యవహరించాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే గత ప్రభుత్వం నియమించిన 54మంది వివిధ కార్పొరేషన్ల చైర్మన్ల నియామకాను ఇటీవలే రద్దు ≫2



## హైకోర్టుకు 100 ఎకరాలు

### క్యాంపస్ కోసం రాజేంద్రనగర్ మండలంలో స్థలం కేటాయింపు

### ఉత్తర్వులు జారీచేసిన సర్కార్

### ఈ నెలలోనే శంకుస్థాపన

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు కొత్త భవనానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. హైకోర్టు భవనం ప్రాంగణం నిర్మాణం కోసం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలో 100 ఎకరాల భూమి కేటాయించింది. భూకేటాయింపులు చేస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం జీవోఎంఎస్ నంబర్ 55 జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి ఎం రఘునందన్ ఉత్తర్వులు ఇచ్చారు. హైకోర్టు భవనం ప్రాంగణం కోసం స్థలం కేటాయించాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ 2021 ఫిబ్రవరి 12న, 2023 నవంబర్ 3 న లేఖల ద్వారా ప్రభుత్వానికి చేసిన వినతిమేరకు భూకేటాయింపులు చేసినట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అంతేగాక ఇటీవల రెండు సార్లు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేతో సిఎం ఎ రేవంత్ రెడ్డి ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైకోర్టుకు భూకేటాయింపులపై చర్చించారు. భూమి కేటాయిస్తామని ఇచ్చిన హామీ మేరకు రాజేంద్రనగర్ మండలంలోని ప్రేమావతిపేట్, బుద్వేల్ గ్రామాల పరిధిలో ఉన్న ప్రొఫెసర్‌జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటి (పిజెటిఎస్ఎయూ), కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చరల్ యూనివర్సిటి (ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యూ) వర్సిటీలకు చెందిన భూములు కేటాయించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు రెండు యూనివర్సిటీలకు చెందిన అధికారులు సైతం సుముఖత వ్యక్తం చేయడంతో భూకేటాయింపుల ప్రక్రియ వేగంగా జరిగింది. సర్వే నంబర్ 40పి లో 9 ఎకరాల 4 గుంటలు, 42 పి లో 4 ఎకరాల 4 గుంటలు, 43 లో 17 ఎకరాల 1 గుంట, 44పి లో 13 ఎకరాల 23గుంటలు, 65 పిలో 11 ఎకరాల 23 గుంటలు, 66 లో 1 ఎకరా 30గుంటలు, 67 లో 1 ఎకరా 26 గుంటలు, 68పి లో 9 ఎకరాల 15 గుంటలు, 69 లో 14 ఎకరాల 23 గుంటలు, 70 పి లో 9 ఎకరాల 38 గుంటలు, 71 పి లో 1 ఎకరా 12 గుంటలు, 72 పి లో 1 ఎకరా, 73 పి లో 19 గుంటలు వర్సిటీలకు చెందిన భూములు కేటాయించారు. అదే విధంగా ప్రేమావతిపేట్ గ్రామంలో సర్వేనంబర్ 267 పి లో 4 ఎకరాల 22 గుంటలు మొత్తం 100 ఎకరాలు కేటాయించారు.

ఇదిలా ఉండగా ఈ నెలలోనే హైకోర్టు నూతన భవనం ప్రాంగణానికి శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. చీఫ్ జస్టిస్, ముఖ్యమంత్రి మధ్య జరిగిన చర్చల సందర్భంగా కూడా జనవరిలోనే శంకుస్థాపన చేయాలని నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు సిఎం కార్యాలయం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కూడా ఈ నెలలోనే శంకుస్థాపన జరుగుతుందని ప్రకటించింది. ఇప్పుడున్న భవనాన్ని హెరిటేజ్ భవనంగా పరిరక్షించాలని ప్రభుత్వం భావిస్తోంది. సిటిసివిల్ కోర్టు లేదా మరో కోర్టుకు కేటాయించనుంది. హైకోర్టు భవన నిర్మాణం కోసం ప్రధాన న్యాయమూర్తి చర్యలు తీసుకుంటున్నారని హైకోర్టు అడ్వకేట్ జనరల్ ఎ సుదర్శనరెడ్డి చెప్పారు. అంతేగాక అడిగిన వెంటనే హైకోర్టు ప్రాంగణానికి భూకేటాయింపులు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికికృతజ్ఞతలు తెలియజేశారు. సుదర్శనరెడ్డి అడ్వకేట్ జనరల్‌గా నియమితులైన సందర్భంగా ≫2



## రాష్ట్రం నుంచే సోనియా పోటీ!

### ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ ఏదోఒక చోట బరిలో..

**హైదరాబాద్, జనవరి 5,ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలంగాణలో సోనియాగాంధీ పోటీ చేసే లోక్‌సభ నియోజకవర్గాలపై ఊహాగానాలతో చర్చ జోరుగా సాగుతోన్నది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోనియాగాంధీ తెలంగాణలో పోటీ చేయాలని ప్రతిపాదించగా అందరు బలపరచడంతో ఆ తీర్మానం ఏఐసిసికి నివేదించారు. దీనికి ముందు టిపిసిసి రాజకీయ వ్యవహారాల కమిటి కూడా ఇదే తీర్మానం చేసింది. అమేథి లోక్‌సభ నియోజకవర్గంలో రాహుల్ గాంధీని ఓడించి స్మృతి ఇరానీ గెలిచింది. హింది బెల్ట్ రాష్ట్రాలలో కాంగ్రెస్ గెలుపు నానాటికి ప్రతికూలత పెరిగిపోతున్నది. ఇలాంటి పరిస్థితిలో గాంధీ కుటుంబం దక్షిణాది రాష్ట్రాలలో పోటీ చేయడమే సురక్షితం అనే భావన కాంగ్రెస్ శ్రేణుల్లో వ్యక్తం అవుతుంది. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా ఇక్కడ అత్యధిక లోక్‌సభ స్థానాలు సంపాదిస్తే ఇండియా కూటమిలో అతిపెద్ద పార్టీగా కాంగ్రెస్ అవతరించవచ్చనే ఆశతో వుంది. అతిపెద్ద పార్టీగా కాంగ్రెస్ ఢిల్లీ పీఠం కూడా దక్కేందుకు సులభమవుతుందని తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు ఆశతో వున్నారు. తెలంగాణ నుంచి సోనియాగాంధీ కూడా పోటీ చేసేందుకు సుముఖంగా వున్నారని సంకేతాలు వెలువడంతో ప్రస్తుతం ఆమె పోటీ చేసే నియోజకవర్గాలపై వూహాగానం మొదలైంది. తెలంగాణ పల్లెల్లో ఎక్కడ రచ్చబండకాడ కూర్చున్నా సోనియాగాంధీ మెదక్‌లో పోటీ చేసుందని ఒకరు అంటే మరొకరు కాదు కాదు ఆమె మహబూబ్‌నగర్‌లో పోటీ చేసందని, మరికొందరు ఖమ్మంలో పోటీస్తారని,నల్లగొండ సిటీకి దగ్గర కనుక ఆమె అక్కడి నుంచి బరిలో వుంటారని వూహాగానాలు మొదలైనాయి.మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్ కూడా వుంటుంది. ఖమ్మంలో డిప్యూటీ ముఖ్యమంత్రి అసెంబ్లీ సెగ్మెంట్ వుంటుంది. నల్లగొండ నుంచి మాజీ పిసిసి ప్రస్తుతం నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎంపిగా మొన్నటి వరకు ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణలో ≫2

### యూపిఎస్‌సి తరహాలో

## టిఎస్‌పిఎస్‌సి

### రాజకీయ ప్రమేయం లేకుండా చైర్మన్, సభ్యుల నియామకం

### డిసెంబర్ చివరి నాటికి 2 లక్షల ఉద్యోగాల భర్తీ లక్ష్యం

### యుపిఎస్‌సి చైర్మన్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** తెలంగాణ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్‌సీ) తరహాలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ)ని రూపకల్పన చేయాలని తెలంగాణ సర్కార్ భావిస్తోంది. యూపీఎస్‌సీ ఎలాగైతే పారదర్శకంగా నిర్దిష్ట కాలపరిమితితో పరీక్షలను, ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది.. అదే పద్ధతిలో టీఎస్‌పీఎస్‌సీని కూడా రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. ≫2



మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లో శుక్రవారం డిసిఎంకు నిప్పుపెట్టిన ఆందోళనకారులు

## మితిమీరిన అతివేగం

### ఆటో, బైక్‌ను ఢీ కొన్న డిసిఎం

### ఐదుగురి మృతి

### ఇద్దరి పరిస్థితి విషమం

### డిసిఎంకు నిప్పు పెట్టిన ఆందోళనకారులు

### సిఐ, కానిస్టేబుల్‌పై స్థానికుల దాడి

### మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ వద్ద ఘటన

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 5, ప్రభాతవార్త:** డీసీఎం డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం ఐదుగురి ప్రాణాలను బలిగొన్నది. డీసీఎం ఆటో, బైక్ ఢీకొన్న ఘటనలో ఐదుగురు మృత్యువాతపడ్డ ఘటన మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే..శుక్రవారం బాలానగర్‌లో సంత కావడంతో చుట్టు పక్కల గ్రామాల వారు వందలాదిగా మండల కేంద్రానికి తరలివస్తుంటారు. ఈక్రమంలో బాలానగర్ నుంచి 7మంది ఆటోలో జడ్చర్లకు వస్తుండగా బాలానగర్ మండలం కేంద్రంలో సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో డీసీఎం (ఏపీ 03టీఏ 5898)అతివేగంగా వచ్చి బైక్‌ను వెంటనే ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో బీబీనగర్ పంచాయతీ సేవియా తండాకు చెందిన నరేశ్ కూతురు జున్ను ≫2

## ఉత్తమ పోలీసు స్టేషన్‌గా రాజజేంద్రనగర్ పిఎస్

### కేంద్ర హోం మంత్రి అమిత్ షా నుంచి అవార్డు అందుకున్న ఎస్‌హెచ్‌ఒ నాగేంద్ర బాబు

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** పౌరులకు సేవలు అందించడం, కేసుల విచారణలో వేగంగా, ఉత్తమంగా నిలవడంతో పాటు రహదారి భద్రతను పటిష్టంగా ని ర్వహించడంతో పాటు పోలీసు శాఖకు సంబంధించిన అన్ని అంశాలలో మెరుగైన ఫలితాలు సాధించినందుకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ జాతీయ స్థాయిలో మొదటి స్థానం దక్కించుకుంది. దేశ వ్యాప్తంగా గల 17 వేల పోలీసు స్టేషన్ల నుంచి ప్రతీయేటా కేంద్ర హోం శాఖ వివరాలు సేకరించి అందు లో నుంచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన పోలీసు స్టేషన్లకు అవార్డులను అందచేస్తుంది. ≫2




కేంద్ర హోం మంత్రి అమిత్ షా నుంచి అవార్డు అందుకున్న ఎస్‌హెచ్‌ఓ నాగేంద్ర బాబు

## ఉత్తమ పోలీసు స్టేషన్‌గా రాజజేంద్రనగర్ పిఎస్

≫ 2023కిగానూ రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ కేంద్ర హోం శాఖ నిర్వహించి న పరిశీలనలో మొదటి స్థానంలో నిలిచింది. కాశ్మీర్ టౌన్ పోలీసు స్టేషన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని మరో పోలీసు స్టేషన్ ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకు న్నాయి. కాగా దేశంలోనే అత్యుత్తమ పోలీసు స్టేషన్‌గా నిలిచినందుకుగానూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా నుంచి రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ నాగేంద్ర బాబు అవార్డును అందుకున్నారు. జైపూర్‌లో శుక్రవారం నాడు జరిగిన డిజిపిల సదస్సులో కేంద్ర హోం మంత్రి నుంచి రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ నాగేంద్ర బాబు ఈ అవార్డును అందుకున్నారు. కాగా రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ జా తీయ స్థాయిలో అత్యుత్తంగా నిలిచి మొదటి స్థానం సాధించినం దుకు రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకుగానూ రాష్ట్ర పోలీసు శాఖను, రాజేం ్ర దనగర్ పోలీసులను సిఎం అభినందించారు.

## ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి 'రక్షణ' భూములివ్వండి

≫ సిఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. సిఎం విజ్ఞప్తుల మేరకు రక్షణ శాఖ మంత్రి సానుకూల స్పందన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సైనిక పాఠశాల ఏర్పాటు చేయాలని రక్షణ శాఖ మంత్రిని సిఎం రేవంత్ కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ఓఎస్డీ అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

**నిధులు విడుదల చేయండి**

తెలంగాణకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కింద 2019-20,2021-22 నుంచి 2023-24 వరకు సంవత్సరానికి రూ.450 కోట్ల చొప్పున విడుదల చేయాల్సి న రూ.1800 కోట్లు విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం ఢిల్లీలోని ఆమె కార్యాలయంలో కలిశారు. 15వ ఆర్థిక సంఘం నుంచి తెలంగాణకు రావాల్సి న రూ.2,233.54 కోట్లు త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర సిఎస్‌తో పాటు సిఎంఓ అధికారులు పాల్గొన్నారు.

**రెండు రోజులు ఢిల్లీలో బిజిబిజీగా సిఎం రేవంత్**

గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వచ్చిన ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు బిజీబిజీగా గడిపారు. తొలిరోజు రాష్ట్ర పునర్విభజన చట్టం సమస్యలపై చర్చించేందుకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాత్ భేటీ అయ్యారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పన కోసం జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను,హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి,ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం కేంద్ర గృహనిర్మాణ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురీతో భేటీ అయ్యారు. రెండోరోజు శుక్రవారం యుపిఎస్సీ చైర్మన్,. కార్యదర్శిలతో సుదీర్ఘసమావేశం జరిపి టిఎస్‌పిఎస్సీ ప్రక్షాళన అంశంపై చర్చించారు.హైదరాబాద్‌లో రక్షణ శాఖ భూముల బదలాయింపుపై రక్షణ శాఖ భూముల బదలాయింపుపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో తెలంగాణకు కేంద్రఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి చర్చించారు. శుక్రవారంరాత్రి ఆయన ఢిల్లీ నుంచి బయలుదేరి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు దెబ్బ

### ఒకే తేదీలో రెండు విడివిడిగా ఎన్నికలు

### కాంగ్రెస్‌కు 2 ఎమ్మెల్సీ స్థానాలు దక్కే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి5:** రాష్ట్రంలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో ఆశావాహులు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. సభ్యుల సంఖ్య రీత్యా కాంగ్రెస్,బిఆర్ఎస్‌లకు ఒక్కో స్థానం దక్కే అవకాశం ఉన్నప్పటికీ, ఈ రెండు స్థానాల ఎన్నికలు వేర్వేరుగా జరిగితే కాంగ్రెస్‌కే రెండు సీట్లు దక్కుతాయని చర్చ జరుగుతోంది. 65 స్థానాలు ఉన్న కాంగ్రెస్‌కు వేర్వేరు ఎన్నికల వల్ల ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. పాడి కౌశిక్‌రెడ్డి, కడియం శ్రీహరి రాజీనామాలతో ఉప ఎన్నికలు వచ్చాయి. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ రెండు స్థానాలకు జనవరి 29వ తేదీన విడివిడిగా ఎలక్షన్ కమిషన్ ఎన్నికలు నిర్వహించనుంది. ఒకే తేదీలో రెండు విడివిడిగా ఎన్నికలు జరుగుతాయని ఈసీ తెలిపింది. రెండు సార్లు తమ ఓటును ఎమ్మెల్యేలు వినియోగించుకో నున్నారు. కడియం,పాడి కౌశిక్‌రెడ్డి ఒకేసారి నామినేట్ కానుందన ఎన్నికల నిబంధనల ప్రకారం విడివిడిగా ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల అధికారులు అంటున్నారు. 119 మంది ఎమ్మెల్యేలలో 65 స్థానాలతో అధికార పార్టీ బలంగా ఉంది. సంఖ్యా బలం కారణంగా రెండు ఎమ్మెల్సీ స్థానాలు మాకేనని కాంగ్రెస్ అంటోంది. రెండు స్థానాలను బిఆర్ఎస్ పోగొట్టుకోనుంది.కాగా, అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి దాదాపు 12 మంది లైన్‌లో ఉన్నారు. సీనియర్ల కోటాలో కొందరు, బీసీ కోటాలో ఇంకొందరు, మైనారిటీ కోటాలో మరి కొందరు తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన వారు కూడా తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. అంజన్‌కుమార్ యాదవ్, షబ్బీర్ అలీ, రోహిన్‌రెడ్డి, ఫిరోజ్‌ఖాన్ తమ వంతు ప్రయత్నాలను ప్రారంభించారు. సీనియర్ల కోటాలో జానారెడ్డి, మధుయాస్కీ, చిన్నారెడ్డి, సంపత్‌కుమార్,జగ్గారెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్లు కూడా వినపడుతున్నాయి. వీరితో పాటు పారిజాత నర్సింహారెడ్డి, ఇనుగాల వెంకట్రామిరెడ్డి, సామ రామ్మోహన్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి.

## కొత్త కోర్సులకు ఇస్రో సౌజన్యం

≫ జరిగిందో మళ్ళీ మళ్ళీ ఆలోచన చేసి పలు తప్పులను సరిచేసుకొని చంద్రయాన్‌ను మీ అందరి సపోర్ట్‌తో విజయం సాధించిన సందర్భంగా ప్రజలు ఎప్పుడు మరువరని చెప్పారు. నేను మీకు ఇచ్చే ఒకే సలహా ఎప్పుడూ కూడా ఇక చాలు అన్న అలోచన మీరు మనసులోకి రానివ్వకండి ఇంకా ఇంకా ఎంతో నేర్చుకోవలసి ఉన్నది అన్న ఆలోచనతో ముందుకు పోవాలి తప్పా ఎప్పుడు కూడా ఓ డిగ్రీ వచ్చింది కదా అని ఎలాంటి ప్రయత్నం చేయకుండా ప్రయోగాలు చేయకుండా ఉండకూడదని హితవు పలికారు. మనం చదువుకున్న చదువు సమాజానికి, ముందు తరాలకు ఉపయోగపడేలా మనం ప్రయోగాలు చేయాలని అలాగే నిరంతరం ఆలోచన చేస్తూ ఉండాలని కొత్త కొత్త ఆలోచనలు రావాలన్నారు. యూనివర్సిటీలో కూడా కొత్త కొత్త కోర్సులు ముఖ్యంగా ఇస్రోతో చర్చలు చేసి మా సహాయంతో కొత్త విద్యా విధానంలో మార్పు కోసం యూనివర్సిటీలు మందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో ఆలోచన శక్తి పెరిగిందని కొత్త ఆవిష్కరణల కోసం వారు ముందుకు వస్తున్నారన్నారు. మన విజయం మన ఆలోచనతోనే ఉంటుంది విద్యార్థులు విద్యార్థి దశలో ఇతర వ్యాపకాలకు వారి మనసు మరోదారి పట్టకుండా చూసుకొని జీవితంలో మంచి విజయాల కోసం కృషి చేయాలన్నారు. తనకు గౌరవ డాక్టరేట్ ప్రధానము చేసిన సందర్భంగా యూనివర్సిటీలో ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. యూనివర్సిటీ పరీక్ష విభాగం డాక్టర్ కె.వెంకటేశ్వరరావు వేదిక మీద బంగారు పథకాలు పొందిన 54 మంది విద్యార్థులను వేదిక మీదకు పిలవగా డా. శ్రీధర పనికర్ సోమనాథన్ వారికి మెడలో గోల్డ్ మెడల్ వేసి ఘనంగా సత్కరించారు. యూనివర్సిటీ డైరెక్టర్ అకాడమిక్ ప్లానింగ్ విభాగం డాక్టర్ కె.లక్ష్మణరావు వేదిక మీద పీహెచ్‌డి పొందిన 142 విద్యార్థులకు డా.శ్రీధర పనికర్ సోమనాథన్ వైస్ ఛాన్సలర్ వారికి డిగ్రీ పట్టాలు ఇచ్చి సత్కరించారు. యూనివర్సిటీ 12 స్నాతకోత్సవంలో బీటెక్‌వారు 69573 మంది విద్యార్థులు కాగా, అన్ని డిపార్ట్‌మెంట్‌లో పీజీ విద్యార్థులు 2586మంది, అలాగే ఎంబీఏ వారు 6113 మంది విద్యార్థులు డిగ్రీలు అందుకున్నారు. యంఫార్మ్‌సి వారు 188మంది, బీఫార్మ్‌సి వారు 5509మంది, వారివారి డిగ్రీలు యూనివర్సిటీ ప్రధానం చేసింది. ఫార్మడి వారు 804మంది పట్టాలు అందుకోగా ఎమ్‌టెక్, పీటపీజి వారు56మంది వారి వారి డిగ్రీలు అందుకున్నారు. మొత్తంగా 12వ స్నాతకోత్సవంలో అన్ని రంగాల్లోని విద్యార్థులు వివిధ రకాల కోర్స్ పూర్తి చేసినవారు 88,226 మంది ఉన్నారు. వైస్ ఛాన్సలర్ యూనివర్సిటీ కొత్త కోర్సులకు అధిక ప్రాధ్యనత ఇస్తుందని అన్నారు.

## మితిమీరిన అతివేగం

≫ (3), బాలానగర్ మండలం మోతీఘణపూర్‌కు చెందిన రాజు కూతురు పింకి(8), రాజు భార్య సునీత(32), రాజాపూర్ మండలం బీబీనగర్ తండాకు చెందిన దీప్లా భార్య పస్నీ(50),బాలానగర్ మండల కేంద్రానికి చెందిన నర్సింహులు కుమారుడు జశ్వంత్(10) మృతిచెందారు. మధ్యప్రదేశ్‌కు చెందిన భద్రసింగ్ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించగా,బాలానగర్ మండలం బీబీనగర్‌కు చెందిన మౌనిక మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద ఘటనలో ఏడుగురు మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ దవాఖానకు రాగా ఇద్దరు దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందారని, భద్రను హైదరాబాద్ తరలించామని సూపరింటెండెంట్ డా జీవన్ తెలిపారు. మౌనిక పరిస్థితి కూడా సీరియస్‌గా ఉందని వెల్లడించారు.

అయితే ఘటన అనంతరం డీసీఎం డ్రైవర్ పరారీలో ఉన్నారు. బాలానగర్ ఘటనలో క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్ ఆదేశించారు. దవాఖానకు చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. ఘటనపై ఆరా తీశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో అనిల్‌కుమార్, వైద్యారోగ్య శాఖ అధికారి కృష్ణ, 108 అంబులెన్ ఇన్‌చార్జి కేరవి, దవాఖాన సూపరింటెండెంట్ జీవన్ ఉన్నారు. బాలానగర్ ఘటనలో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి భరోసానిచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులు, అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**బాలానగర్‌లో ఉద్రిక్తత..** బాలానగర్ చౌరాస్తా రణరంగంగా మారింది. డీసీఎం ఘటనతో ఉద్రిక్తత చోటుచేసుకున్నది. ఒక్కసారిగా వేలాది మంది చేరుకొని ఆందోళన నిర్వహించారు, పోలీస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. స్థానికులు బాధిత కుటుంబ సభ్యులు అందరు చౌరాస్తా వద్దకు చేరుకొని డీసీఎంకు నిప్పు పెట్టారు. ఘటన జరిగిన సమయంలో పోలీసులు అక్కడ లేకపోవడంతో స్థానికులు పెద్ద ఎత్తున వాహనాలను నిలిపివేశారు. అప్పటికే ఆవేశంలో ఉన్న ఆందోళనకారులు ప్రజాపాలన కార్యక్రమం అనంతరం అక్కడకు చేరుకున్న సీఐ జములప్ప,కానిస్టేబుల్‌పై దాడి చేశారు. వెంటనే రోడ్డు పక్కనే ఉన్న టైలర్ దుకాణంలోకి వెళ్లి తలదాచుకొని అనంతరం అక్కడి నుంచి బయటబడ్డారు. జాతీయ రహదారి కావడంతో గంటల తరబడి వాహనాలు నిలిచిపోవడంతో కిలోమీటర్ల పొడవునా వాహనాలు ట్రాఫిక్ జామ్ అయింది. అనంతరం మహబూబ్‌నగర్ నుంచి స్పెషల్ బెటాలియన్ రావడంతో ఆందోళనకారులను చెదరగొట్టారు. రాత్రి 10గంటల వరకు ట్రాఫిక్ క్లియర్ చేశారు.



బాలానగర్ చౌరాస్తాలో నిరసన తెలుపుతున్న ఆందోళనకారులు

## యూపిఎస్‌సి తరహాలో టిఎస్‌పిఎస్‌సి

≫ టిఎస్‌పిఎస్‌సీలో గతంలో జరిగిన పేపర్ లీకేజీల కారణంగా టిఎస్‌పిఎస్‌సీని ప్రక్షాళన చేయాలని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం ఢిల్లీలోని యూపిఎస్‌సీ కార్యాలయంలో ఛైర్మన్ డాక్టర్ మనోజ్ సోని, కార్యదర్శి శశిరంజన్‌ను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, టీఎస్‌పిఎస్‌సీ కార్యదర్శి అనితా రామచంద్రన్‌తోపాటు కలిశారు. వందేళ్ల చరిత్ర కలిగిన యూపిఎస్‌సీ నిర్దిష్ట కాలపరిమితిలోనే నోటిఫికేషన్, పరీక్షలు, ఇంటర్వ్యూలు, నియామక ప్రక్రియ చేపట్టడం అభినందనీయమని.. అన్నింటా పారదర్శకత పాటిస్తోందని అభినందనలు తెలిపారు. టీఎస్‌పిఎస్‌సీని కూడా అదేవిధంగా రూపొందించాలని తాము భావిస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి యూపిఎస్‌సీ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. టీఎస్‌పిఎస్‌సీ ప్రక్షాళన కోసం తీసుకోవల్సి న చర్యలపై సుమారు గంటన్నరపాటు చర్చించారు. వందేళ్లకుపైగా పోటీ పరీక్షలను నిర్వహిస్తూ ఇంత మరక కూడా అంటకుండా పరీక్షలను న్విహిస్తున్న యూపిఎస్‌సీ తీరుపై సీఎం వివరాలను సేకరించారు. తెలంగాణలో నియామక ప్రక్రియలో నూతన విధానాలు, పద్ధతులు పాటించాలనుకుంటున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు స్పందించిన యూపిఎస్‌సీ ఛైర్మన్ యువ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియామకాల ప్రక్రియపై దృష్టి సారించడం అభినందనీయమన్నారు. ఇదే సమయంలో యూపిఎస్‌సీ ఛైర్మన్, సభ్యుల నియామకంలో రాజకీయ ప్రమేం ఉండదని.. సమర్థతా ఆధారంగా ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. 2024 డిసెంబర్ చివరి నాటికి రెండు లక్షల ఉద్యోగ నియామకాలు చేపట్టాలని భావిస్తున్నామని, ఇందుకు టీఎస్‌పిఎస్‌సీని ప్రక్షాళన చేయాలనకుంటున్నట్టు యూపిఎస్‌సీ ఛైర్మన్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. గత ప్రభుత్వం టీఎస్‌పిఎస్‌సీ ఛైర్మన్, సభ్యుల నియామకాన్ని రాజకీయం చేసి, దానిని రాజకీయ పునరావాసకేంద్రంగా మార్చిందన్నారు. ఫలితంగా పేపర్ లీకేజీలు, నోటిఫికేషన్ల జారీ, పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి ఒక ప్రహసనంగా మాదిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని.. కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం, అసమర్థతతో నియామకాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చోటు చేసుకుందన్నారు. తాము రాజకీయ ప్రమేయం లేకుండా ఛైర్మన్, సభ్యుల నియామకం చేపడతామని ముఖ్యమంత్రి తెలిపారు. టీఎస్‌పిఎస్‌సీలో అవకతవకలకు తావు లేకుండా సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమిస్తామని వివరించారు. ఇందుకు స్పందించిన యూపిఎస్‌సీ ఛైర్మన్.. యూపిఎస్‌సీ తరహాలో తీర్చిదిద్దాలనుకుంటున్నందున టీఎస్‌పిఎస్‌సీ ఛైర్మన్‌తోపాటు సభ్యులకు తాము శిక్షణ ఇస్తామని, సచివాలయ సిబ్బందికి అవగాహన తగరతులను నిర్వహిస్తామని తెలిపారు. కొత్తగా కమిషన్ ఛైర్మన్, సభ్యుల నియామకం అనంతరం యూపిఎస్‌సీ ఛైర్మన్‌తో అవగాహన తరగతులను నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్టు అధికారులు తెలిపారు.

## రాష్ట్రం నుంచే సోనియా పోటీ!

≫ సోనియాగాంధీ పోటీ చేస్తే ఎంపి స్థానాలు కూడా అత్యధికంగా గెలుచుకునే వీలు కూడా దక్కుతుందని దీనితో తెలంగాణలో కాంగ్రెస్ ప్రతిష్ట కూడా పెరుగుతుందని కాంగ్రెస్ నాయకులు ఆశిస్తున్నారు. తెలంగాణలో గత నెల పదిరోజుల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికలలో రెండుశాతం లోపు ఓట్లతేడాతో కాంగ్రెస్ గెలిచి అధికార పగ్గాలు చేపట్టింది. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గలలో సిపిఐతో కూటమిగట్టి 65 సీట్లు కాంగ్రెస్ గెలిచింది. నల్లగొండ జిల్లాలో 12 శాసనసభ నియోజకవర్గాలు వుండగా 11 స్థానాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిచారు ఖమ్మంలో 10 నియోజకవర్గాలలో 9 నియోజకవర్గాలలో కాంగ్రెస్ గెలిచింది. మహబూబ్‌నగర్‌లో 14 అసెంబ్లీ నియోజక వర్గాలు వుండగా అందులో 12మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిచారు. ఖమ్మం,నల్లగొండ,మహబూబన్‌నగర్ జిల్లాలు కాంగ్రెస్‌కు కంచుకోటగా వున్నాయి. ఇక్కడ సోనియాగాంధీ పోటీ చేయడం చాలా సురక్షితమనే అభిప్రాయం అత్యధిక కాంగ్రెస్ శ్రేణుల్లో వ్యక్తం అవుతోన్నది. 2024లో సోనియాగాంధీ ఈ మూడు లోక్‌సభ నియోజకవర్గాలలో ఏదో ఒకటి ఎంపిక చేసుకునే అవకాశం ఉంది. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందజేసి మిత్రపక్షాలతో కలిసి 17లోక్‌సభ స్థానాలలో కనీసం 15లోక్‌సభస్థానాలో జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 06-01-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
దశమి రా.12.42, స్వాతి రా.9.23
వ.రా.3.09-4.48
దు.ఉ.6.47-8.19, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం - ఉ.5.00-5.35
రాహుకాలం - ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలు సన్నిహితుల సహాయంతో పూర్తిచేస్తారు. వాహన యోగ సూచన

**వృషభం :** వాహనాల కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. శుభవార్తలు వింటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ముఖ్యమైన ఆహ్వానాలు అందుతాయి.

**కర్కాటకం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువ చాలా అవసరం. నూతన వస్తు కొనుగోలు.

**కన్య :** ఏ పని చేపట్టిన విజయవంతంగా పూర్తిచేస్తారు. రుణాలు చాలా వరకు తీరుస్తారు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. స్వల్ప ధనలాభం

**వృశ్చికం :** వైద్య, విద్య రంగాలలోని వారికి సన్మానాలు, సత్కారాలు ఉంటాయి. దైవదర్శనం చేసుకుంటారు.

**ధనుస్సు :** సంఘంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మకరం :** జీవితభాగస్వామి నుండి సహాయసహకారాలు పొందుతారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త.

**కుంభం :** పారిశ్రామిక, వైద్య రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు ఉంటాయి. ధనలాభం

**మీనం :** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 100 ఎకరాలు

≫ హైకోర్టు బార్ అసోసియేషన్ శుక్రవారం బార్ అసోసియేషన్ హాలులో ఎజిని ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ఎజి మాట్లాడుతూ , నూతన హైకోర్టు భవన నిర్మాణానికి బార్ అసోసియేషన్ సహకరించాలని కోరారు. గతంలో అగ్ని ప్రమాదం జరిగిన సమయంలోనే హైకోర్టును తరలించాలనే ప్రతిపాదన వచ్చిందని, పెరుగుతున్న అవసరాలు, ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ సదుపాయాలను దృష్టిలో ఉంచుకుని కొత్త భవనం అవసరమని చెప్పారు. ఈ సందర్భంగా నూతనంగా అదనపు అడ్వకేట్ జనరల్ ్గా నియమితులైన టి రజనీకాంత్ రెడ్డి, మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్‌లను కూడా బార్ అసోసియేషన్ ఘనంగా సన్మానం చేసింది. ఈ కార్యక్రమంలో హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఇతర నాయకులు చెంగల్వ శ్రీధర్, దేవేందర్, ప్రదీప్ కుమార్, ఎన్ కృష్ణకుమార్ గౌడ్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ల తొలగింపు

≫ చేశారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం నియమించిన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల గ్రంథాలయ సంస్థల చైర్మన్లు, సభ్యులను తొలగించారు. ఈ మేరకు దీనికి సంబంధించి శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రంథాలయ సంస్థల చైర్మన్లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## పరిశీలన తర్వాతే విచారణ

≫ జరిగిన మంత్రిమండలి తీర్మానించి ఆమోదం కోసం గవర్నర్‌కు పంపిందని, కేబినెట్ తీర్మానానికి వ్యతిరేకంగా గవర్నర్ తిరస్కరించారని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. గవర్నర్ చర్య రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆర్టికల్ 171 ప్రకారం మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ నిలిపివేయడానికి వీలుకాదని విన్నవించారు. గవర్నర్ తన పరిధి దాటి వ్యవహరించారని తెలిపారు. వెంటనే ఆ ఇద్దరి నియామకాలను ఆమోదించేలా ఆదేశించాలని అభ్యర్థించారు. ఆ తర్వాత గవర్నర్ తరపు న్యాయవాది వాదిస్తూ.., రాజ్యాంగంలోని ఆర్టికల్ 361 ప్రకారం పిటిషన్‌కు విచారణార్హత లేదని విన్నవించారు. నామినేటెడ్ ఎమ్మెల్యేలుగా నియామకాలకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు ఉంటాయని, వాటి ప్రకారమే గవర్నర్ తిరస్కరించారని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం ముందుగా పిటిషన్ విచారణార్హతపై నిర్ణయం తీసుకుంటామని, ఆ తర్వాతే విచారణపై నిర్ణయం ఉంటుందని స్పష్టం చేసింది. విచారణను వాయిదా వేసింది. ఇదిలు ఉండగా , నామినేటెడ్ ఎమ్మెల్సీల ఫైలును నిరుడు సెప్టెంబర్ 19 న గవర్నర్ తిరస్కరించిన విషయం తెలిసిందే.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:05/01/24

DAY - SINGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 245255
2nd Prize Rs.7000/- 50075
3rd Prize Rs.3500/-
03995 05408 05476 11645 53965
58550 65257 77661 90431 92626
4th Prize Rs.200/-
0977 1505 3068 3373 4973 6608 6918
9288 9914 9974
5th Prize Rs.100/-
1381 1721 2649 3237 3694 3971 4040
5858 6203 6708
6th Prize Rs.50/-
0037 2005 3095 4772 6612 7754 8841
0292 2063 3281 4907 6719 7801 8888
0517 2085 3287 4962 6734 7931 8936
0670 2099 3314 4965 6775 7954 9381
0735 2313 3325 5207 6817 8024 9443
1050 2371 3353 5284 6842 8031 9573
1125 2426 3586 5492 6871 8167 9632
1283 2622 3814 5646 6901 8270 9669
1299 2659 3843 5707 6967 8354 9827
1384 2703 4034 5772 7012 8393 9881
1426 2763 4164 5842 7034 8413
1591 2774 4181 6198 7149 8425
1633 2831 4299 6422 7215 8693
1908 2941 4545 6521 7557 8712
1931 3065 4558 6601 7672 8807

DAY - KUIL SERIES Dr No:220
1st Prize Rs.100000/- 437572
2nd Prize Rs.7000/- 90384
3rd Prize Rs.3500/-
10235 15663 17257 19920 22526
26445 31668 38312 65576 69563
4th Prize Rs.200/-
0312 1772 3051 3452 4101 5619 8061
8210 8226 9206
5th Prize Rs.100/-
0367 0885 1529 3602 3608 5716 7514
8564 9419 9420
6th Prize Rs.50/-
0059 1875 3316 4603 5993 7870 8788
0125 1900 3328 4686 6000 7900 8790
0268 1959 3337 4704 6153 7926 8880
0511 2019 3489 4799 6210 8004 9021
0565 2223 3616 4822 6212 8085 9443
0569 2234 3619 4949 6229 8088 9461
0655 2312 3621 5101 6294 8122 9579
0850 2568 3638 5282 6421 8224 9671
1090 2581 3758 5414 6577 8403 9775
1213 2771 4037 5447 6685 8405 9993
1318 2809 4088 5501 6993 8478
1384 3005 4369 5607 7247 8561
1456 3132 4433 5708 7438 8592
1639 3150 4511 5850 7686 8701
1658 3155 4585 5963 7862 8724

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:05/01/24

DAY - ROSA SERIES Dr No:220
1st Prize Rs.100000/- 295195
2nd Prize Rs.7000/- 16006
3rd Prize Rs.3500/-
01165 09566 27325 35374 42717
64128 69624 72922 89825 90981
4th Prize Rs.200/-
0088 3814 5036 5688 6278 6961 7491
8123 8340 8768
5th Prize Rs.100/-
1499 3596 3755 5009 5794 6156 6948
8762 9083 9234
6th Prize Rs.50/-
0059 2131 4323 5753 6447 7503 9123
0120 2143 4349 5796 6604 7731 9303
0177 2280 4428 5829 6632 7954 9313
0216 2391 4573 5832 6686 8116 9521
0499 2467 4712 5895 6708 8162 9611
0530 2669 4800 5952 6716 8189 9745
0618 2829 4891 6073 6743 8267 9858
0704 2950 4916 6113 6753 8332 9871
1231 3088 5207 6122 6792 8453 9933
1257 3188 5230 6166 6798 8553 9972
1296 3218 5399 6178 6828 8650
1556 3228 5411 6233 6906 8822
1687 3371 5413 6269 7035 8824
1804 3586 5652 6311 7113 8871
2022 4005 5665 6317 7288 9006

DAY - DEAR SERIES Dr No:220
1st Prize Rs.100000/- 146384
2nd Prize Rs.7000/- 74176
3rd Prize Rs.3500/-
00049 02032 17231 41835 50876
51964 52178 63016 69585 79672
4th Prize Rs.200/-
0110 1862 3460 3741 4314 4913 7648
8151 9604 9983
5th Prize Rs.100/-
0655 2625 2917 2973 3800 3951 4091
4604 5110 8691
6th Prize Rs.50/-
0009 1903 3058 4787 6150 7580 8860
0014 1920 3086 4847 6151 7597 8864
0195 1958 3176 4952 6201 7634 8937
0314 2072 3191 4999 6334 7707 9082
0316 2080 3305 5178 6598 7786 9338
0468 2310 3619 5205 6614 7975 9417
0770 2387 3879 5242 6674 7993 9653
0842 2449 4099 5257 6679 8153 9671
0863 2464 4231 5276 6859 8289 9721
0896 2519 4243 5661 6946 8293 9740
1070 2585 4256 5679 6991 8325
1352 2673 4345 5885 6999 8390
1354 2753 4443 5921 7163 8505
1451 2892 4540 6020 7331 8666
1631 3052 4609 6126 7382 8846

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:05/01/24

DAY - THANGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 315115
2nd Prize Rs.7000/- 17859
3rd Prize Rs.3500/-
04981 07629 09454 23981 34080
59523 61356 67666 71745 87248
4th Prize Rs.200/-
0007 0356 0473 1679 5981 6386 7140
8157 8650 9618
5th Prize Rs.100/-
2017 2831 4545 4838 5459 6936 7608
8068 8734 9126
6th Prize Rs.50/-
0118 1132 2738 4544 6220 7679 8843
0157 1214 2810 4620 6428 7686 8901
0470 1254 2824 4737 6469 8047 8954
0486 1321 2911 4808 6545 8108 8979
0487 1377 3032 4844 6625 8131 9000
0645 1595 3065 4868 6683 8304 9041
0651 1653 3212 5179 6769 8341 9043
0735 1730 3450 5189 6787 8392 9093
0737 1799 3542 5264 6810 8401 9678
0782 1802 3700 5698 6885 8427 9906
0795 1913 3813 5785 6997 8431
0810 1916 3859 5929 7027 8523
0853 2318 4150 6007 7209 8547
1088 2364 4247 6011 7218 8551
1128 2626 4495 6159 7295 8662

DAY - VAIRAM SERIES Dr No:79
1st Prize Rs.50000/- 831506
2nd Prize Rs.7000/- 53101
3rd Prize Rs.3500/-
12256 13194 26923 31569 36267
48570 52845 73278 98964 99124
4th Prize Rs.200/-
0799 1170 2071 2904 4643 4750 5844
6492 9282 9397
5th Prize Rs.100/-
0529 1585 1649 1991 2646 2978 5863
6182 6602 9514
6th Prize Rs.50/-
0136 1867 3875 5280 6340 7885 9057
0227 2083 3895 5407 6396 8039 9186
0329 2109 4208 5442 6403 8132 9205
0376 2367 4220 5511 6469 8169 9263
0406 2493 4243 5579 6757 8193 9429
0560 2505 4294 5617 6777 8449 9521
0587 2686 4345 5701 6916 8491 9552
0676 2734 4367 5708 7033 8554 9684
0874 2965 4785 5724 7070 8641 9801
1073 3319 4832 5810 7099 8727 9890
1179 3406 5055 5823 7214 8849
1323 3455 5156 5942 7317 8865
1587 3503 5182 5977 7366 8909
1600 3615 5191 6031 7520 9020
1853 3711 5217 6175 7822 9022

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:05/01/24

DAY - NALLANERAM SERIES Dr No:220
1st Prize Rs.50000/- 924789
2nd Prize Rs.7000/- 07294
3rd Prize Rs.3500/-
10386 22388 42586 53655 69166
74727 84538 88389 92758 93182
4th Prize Rs.200/-
0380 0716 1285 2034 2957 3253 3631
3674 5304 9108
5th Prize Rs.100/-
0000 0400 1312 2440 3598 5499 6427
6455 7156 9938
6th Prize Rs.50/-
0047 1188 2679 4072 5753 7124 8377
0132 1214 2710 4107 5771 7153 8463
0375 1258 2796 4292 5792 7273 8510
0620 1402 3204 4524 5852 7355 8614
0638 1420 3220 4615 5883 7441 8658
0639 1680 3243 4792 5946 7601 8823
0705 1692 3403 4841 6005 7632 9074
0739 1696 3452 4943 6104 7664 9084
0753 1757 3594 4953 6233 7696 9315
0817 1939 3604 5022 6393 7734 9688
0837 1968 3617 5042 6642 7869
0861 2045 3793 5182 6824 8031
0928 2234 3860 5449 6936 8062
0962 2363 3985 5596 7098 8310
1148 2575 4046 5610 7117 8320

DAY - MANI SERIES Dr No:79
1st Prize Rs.50000/- 564684
2nd Prize Rs.7000/- 99701
3rd Prize Rs.3500/-
25250 35135 45056 46471 54578
58529 62700 77648 81613 81976
4th Prize Rs.200/-
1441 2581 2774 3413 4213 4928 5907
7109 7442 9075
5th Prize Rs.100/-
0799 1085 3692 4867 5559 6424 7684
8263 9791 9889
6th Prize Rs.50/-
0143 0960 2575 3706 5123 6928 8277
0262 1010 2598 3735 5338 6961 8609
0316 1322 2943 3770 5344 7212 8674
0318 1384 2947 3772 5351 7306 8681
0323 1630 2970 3805 5586 7368 9057
0393 1705 3016 3841 5872 7453 9063
0450 1809 3091 4071 6031 7459 9513
0509 1990 3134 4257 6094 7618 9536
0518 2029 3238 4298 6151 7675 9773
0554 2067 3240 4317 6244 7679 9951
0719 2165 3308 4341 6303 7859
0768 2359 3412 4430 6364 7978
0788 2402 3452 4503 6645 8038
0795 2520 3488 4807 6836 8087
0911 2548 3505 5119 6885 8275

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:05/01/24

DAY - KUMARAN SERIES Dr No:220
1st Prize Rs.50000/- 762853
2nd Prize Rs.7000/- 56496
3rd Prize Rs.3500/-
00450 05146 07782 09551 13435
13943 37794 50722 64779 68256
4th Prize Rs.200/-
0483 0973 3722 4458 4603 5475 6920
7603 8412 9007
5th Prize Rs.100/-
1019 1306 2281 2465 3362 4925 6205
7170 9150 9304
6th Prize Rs.50/-
0115 1567 2938 4169 5789 7273 8474
0203 1624 3001 4181 5874 7418 8482
0214 1627 3125 4353 5883 7499 8811
0472 1715 3290 4361 5977 7541 8871
0640 1760 3293 4496 6039 7660 9048
0686 1776 3314 4503 6217 7803 9339
0806 1836 3511 4730 6225 7891 9353
0812 1853 3559 4739 6377 7899 9522
0919 1922 3564 4858 6439 7982 9907
1083 2023 3608 4867 6563 8005 9959
1109 2365 3673 5302 6665 8036
1114 2371 3713 5354 6713 8096
1127 2494 3746 5496 6723 8128
1201 2592 3959 5624 6768 8440
1248 2869 4120 5765 6946 8458

DAY - VISHNU SERIES Dr No:220
1st Prize Rs.50000/- 958465
2nd Prize Rs.7000/- 35100
3rd Prize Rs.3500/-
00531 05018 10253 46557 59918
64441 80145 88013 89210 92988
4th Prize Rs.200/-
0697 1463 2064 5623 5815 5875 6320
6585 8170 8687
5th Prize Rs.100/-
2446 3003 3838 4592 5545 5831 8253
8505 9679 9975
6th Prize Rs.50/-
0167 2481 3441 5275 6662 8194 9449
0359 2508 3447 5809 6680 8290 9458
0400 2525 3582 5891 6735 8418 9574
0423 2528 3586 5906 6744 8547 9590
0550 2600 3641 5990 6875 8575 9658
0564 2675 3672 6037 7145 8601 9729
0742 2809 4173 6189 7358 8666 9757
0908 2833 4197 6220 7367 9006 9810
1013 2921 4251 6314 7380 9063 9896
1032 3053 4375 6339 7692 9081 9953
1126 3067 4429 6377 7697 9148
1271 3078 4535 6409 7734 9356
1432 3085 4607 6540 7738 9420
2425 3278 4804 6644 8014 9421
2463 3405 5220 6651 8024 9440

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:05/01/24

SWARNALAXMI SERIES Dr No:220
1st Prize Rs.50000/- 321532
2nd Prize Rs.7000/- 98502
3rd Prize Rs.3500/-
19563 19963 21825 32903 43553
54678 65305 76500 87215 87779
4th Prize Rs.200/-
3090 4909 5247 5254 6288 6608 7818
7927 8297 9503
5th Prize Rs.100/-
0921 0934 0942 3297 3932 5950 7587
7681 7880 9469
6th Prize Rs.50/-
0348 1349 3260 4762 5827 7647 8573
0361 1519 3268 4900 5935 7655 8592
0463 1667 3281 4924 6054 7946 8689
0495 1744 3401 4951 6190 7949 8935
0551 1877 3664 4995 6244 8023 9001
0723 2000 4027 5054 6252 8119 9101
0796 2084 4174 5066 6682 8156 9521
0824 2316 4359 5154 6841 8303 9836
0864 2322 4446 5192 6903 8332 9856
0967 2541 4493 5231 6942 8369 9891
1098 2661 4517 5314 7345 8464
1107 2774 4555 5410 7372 8474
1138 2916 4569 5437 7437 8477
1264 3009 4713 5485 7568 8498
1281 3206 4730 5799 7609 8546

DAY - LION SERIES Dr No:79
1st Prize Rs.50000/- 153119
2nd Prize Rs.7000/- 75954
3rd Prize Rs.3500/-
18801 29303 31419 42376 53741
64961 75141 75789 86580 97920
4th Prize Rs.200/-
0449 4133 5230 5389 5614 6139 6598
7002 8849 9838
5th Prize Rs.100/-
0211 0987 2994 4537 4774 5302 5877
7193 8840 9005
6th Prize Rs.50/-
0289 2369 3328 4474 5787 7393 9073
0547 2398 3346 4478 5916 7460 9113
0599 2466 3476 4694 6005 7630 9215
0680 2689 3776 4860 6132 7778 9313
0708 2735 3995 4925 6133 7930 9478
0962 2815 3996 4981 6143 8035 9688
1069 2827 4000 5036 6260 8085 9722
1209 2972 4003 5111 6349 8174 9747
1394 3026 4055 5145 6450 8210 9809
1669 3038 4056 5245 6644 8276 9978
1821 3047 4075 5365 6733 8478
2173 3065 4135 5383 6959 8777
2201 3117 4276 5454 7056 8875
2273 3262 4360 5533 7069 8884
2361 3308 4411 5665 7252 8952

# లైసెన్స్ లేకుండా అలోపతిక్ మందుల తయారీ

## డిసిఎ దాడులు.. గోల్‌మాల్ కంపెనీ గుట్టురట్టు

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ ఔషధాల తయారీ, క్రయ విక్రయాలపై వరుసగా దాడులు చేస్తున్న డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డిసిఎ) శుక్రవా రం నాడు మరో గోల్‌మాల్ కంపెనీ గుట్టు రట్టు చేసింది. సంగారెడ్డి జిల్లా బొంతపల్లిలో రక్షిత్ డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట నడుస్తున్న ఫ్యాక్టరీ కి సర్కారు నుంచి ఎలాంటి లైసెన్స్ లేదు. అయితే ఈ కంపెనీలో దయాసెరిన్ అనే మందును తయారు చేస్తున్నారు. ఔషధాల తయారీకి లైసెన్స్ లేకుండా మందులను తయారు చేయడం చట్ట ప్రకారం నేరం. అయితే ఈ విషయాలను పట్టించుకోని సదరు కంపెనీ నిర్వాహకులు చట్ట వ్యతిరేకంగా దయాసెరిన్ అనే మందును తయారు చేస్తూ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న డిసిఎ అధికారులు రెండు బృందాలుగా విడిపోయి శుక్రవారం ఉదయం సదరు ఫ్యాక్టరీపై దాడులు చేశారు. ఈ సందర్భంగా 50.25 లక్షల దయాసెరిన్ మందును జప్తు చేశారు. కంపెనీ నిర్వాహకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డిసిఎ డైరక్టర్ కమలాసన్ రెడ్డి నేతృత వ్వంలో ఈ దాడులు జరిగాయి.



డిసిఎ అధికారుల దాడుల్లో పట్టుబడ్డ దయాసెరిన్ ఔషధం

# శంషాబాద్ విమానాశ్రయానికి ఎట్టకేలకు మెట్రోరైలు ఖరారు

**మొదటి మార్గం.. ఎల్‌బినగర్, డిఆర్‌డిఒ చౌరస్తా, చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవుపల్లి, ఆరాంఘర్, గగన్‌పహాడ్ మీదుగా ఎయిర్‌పోర్టు వరకు**

**రెండోమార్గం.. ఎంజిబిఎస్, దారుల్‌షిఫా, శాలిబండ, లాల్‌దర్వాజ, ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట మీదుగా ఆరాంఘర్ మార్గానికి అనుసంధానం**

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** శంషాబాద్ విమానాశ్రయానికి మెట్రోమార్గం ఎట్టకేలకు ఖరార యింది. రెండు మార్గాల గుండా మెట్రో రైల్ శంషాబాద్ విమానాశ్రయానికి ఏర్పాటు కానుంది. ఇందులో మొదటిది ఎల్‌బినగర్ నుంచి డిఆర్‌డిఓ చౌరస్తా, చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవుపల్లి ఆరాంఘర్, గగన్‌పహాడ్ మీదుగా ఎయిర్ పోర్టు వరకు నిర్మిస్తుండిగా రెండోది ఎంజిబిస్ నుంచి దారుషిఫా, శాలిబండ, లాల్‌దర్వాజ, ఫలక్ నుమా, చాంద్రాయణగుట్ట మీదుగా ఆరాంఘర్ మార్గానికి అనుసంధానించడం. ఇందులో మొదటి మార్గం ముందుగా పూర్తయ్యే వీలుందని, రెండోది కొంత ఆలస్యం కానుందని మెట్రో రైల్ అధికారులు చెబుతున్నారు. ప్రయాణీ కుల రద్దీతో పాటు ఆదాయం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో వుంచుకుని శంషాబాద్ విమానాశ్రయానికి రెండు మార్గాల ద్వారా మెట్రోను నిర్మిస్తున్నట్లు అధికారులు వివరిస్తున్నారు.

15 యేళ్ల క్రితం ఏర్పాటై పదేళ్ల క్రితమే అంత ర్జాతీయ విమానాశ్రయంగా గుర్తింపు పొందిన శంషాబాద్ రాజీవ్‌గాంధీ విమానాశ్ర యానికి సుధీర్ఘ కాలం తరువాత రైలు కూత వినిపించనుంది. శంషాబాద్ విమానాశ్ర యానికి ఏ మార్గం గుండా మెట్రో రైలు నిర్మించాలనే దానిపై సర్కారు తుది నిర్ణయానికి రావడంతో దీనికి సంబం ధించిన పనులు త్వరలో పూర్తి కానున్నాయి. వాస్తవానికి మెట్రో రైలు కన్నా ముందు శంషాబాద్ విమానాశ్రయానికి ఎంఎంటి ఎస్ రైలు ఏర్పాటు కావాల్సి వున్నా అ నేకానేక కారణాల వల్ల ఇది కలగానే మిగిలింది. మొదట ఎంఎంటిఎస్ రైలు ఏర్పాటుకు పరిస్థితులు అనుకూలంగా లేకున్నా మూడేళ్ల క్రితం అన్నీ కుదిరినా కూడా ఇది ఏర్పాటు కాలేదు. దీనికి రైల్వే, విమానాశ్రయ అధికారులు సంయుక్తంగా విఫలమయ్యారనే విమర్శ వుంది. ప్రపంచ స్థాయి విమానాశ్రయాలలో మొదటి ఐదు స్థానా ల్లో వున్న శంషాబాద్ విమానాశ్రయం ఇప్పటికీ క్యాబ్‌లు, బస్సుల వల్ల వస్తున్న వాయు కాలుష్యం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతోంది. ఒకవేళ ఎంఎంటిఎస్ రైలు ఏర్పా టై వుంటే కాలుష్య సమస్య తీరడంతో పాటు శంషాబాద్ విమానాశ్రయం నుంచి నగరంలోని అనేక ప్రాంతాలకు అరగంట నుంచి గంట వ్యవధిలోనే చేరుకునే వీలుండే ది. ఇదే సమయంలో ఈ మార్గంలోని రహదారులపై వాహనాల రద్దీ బాగా తగ్గే వీలుండేది. ఎంఎంటిఎస్ రైలు ఇప్పట్లో ఏర్పాటయ్యే అవకాశాలు లేకపోవడంతో ఏడాదిన్నర క్రితం అప్పటి బిఆర్ఎస్ సర్కారు ఓఆర్ఆర్ మీదుగా మెట్రోకు శంకుస్థాపన చేసింది. అయితే కాంగ్రెస్ సర్కారు దీనని రద్దు చేసి ఎల్‌బి నగర్ నుంచి డిఆర్‌డిఓ చౌరస్తా, చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవుపల్లి ఆరాంఘర్, గగన్ పహాడ్ మీదుగా మెట్రో ఏర్పాటుకు ఒకే చేసింది. దీంతో పాటు పాతబస్తీ మీదుగా రెండవ మార్గానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మార్గం సుమారు 35 కిలోమీటర్ల దూరం వరకు వుంటుందని అంచనా. ఇదే సమయంలో ఈ మార్గం పొడవునా అనేక బస్తీలు, కాలనీలు వుండడంతో ప్రయా ణికుల రద్దీ ఎక్కువగా వుండే వీలుం టుందని, ఆదాయం కూడా బాగా వస్తుందని మెట్రో రైల్ అధికారులు నిర్ణయానికి వచ్చారు. ఇదే సమయం లో ఇదే మార్గంలో గగన్‌పహాడ్ వద్ద 100 ఎకరాలలో నూతన హైకోర్టు భవనం నిర్మిస్తుం డడంతో ఇది కూడా మెట్రో రైల్‌కు బాగా కలిసి వస్తుందని అధికారులు అంచ నాకు వచ్చారు. ఇక ఈ మార్గంలో భూసేకరణ అవసరం పెద్దగా వుండక పోవచ్చని అధికారులు చెబుతున్నారు.

ఎల్‌బినగర్ నుంచి ఆరాంఘర్ వరకు గల రహదారి విశాలంగా వుండడంతో అక్కడక్కడ కొద్దిపాటి భూసేకరణ జరిపితే మెట్రో రైలుకు సరిపోతుంది. ఇక ఆరాంఘర్ నుంచి శంషాబాద్ విమనాశ్రయం వరకు భూసేకరణ అ వరం పెద్దగా వుండదని అదికారులు అంచనా వేయసాగారు. మొదటి మార్గంతో పాటు రెండవ మార్గమైన ఎంజిబిస్, దారుషిఫా, శాలిబండ, లాల్‌దర్వాజ, ఫలక్‌నుమా, మీదుగా చాంద్రాయణ గుట్ట వరకు కొన్నిచోట్ల భూసేకరణ వుంటుందని వారంటున్నారు. ఈ విషయంలో సర్కారు తుది నిర్ణయం తీసుకోవడంతో వెంటనే పనులు చేబ ట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయగలిగితేనే నిర్మాణ వ్యయం అనుకున్నంతగానే వుంటుందని అధికారులు చెబుతున్నారు.

**శంషాబాద్ విమానాశ్రయానికి కాలుష్యం నుంచి విముక్తి**

శంషాబాద్ విమానాశ్రయానికి మెట్రో రైల్ ఏర్పాటయితే అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరొందిన దీనికి కాలుష్యం నుంచి పూర్తిగా విముక్తి లభించనుంది. ప్రస్తుత ం సగటున ప్రతీరోజు రెండు వేలకు పైగా కార్లు ఇతర వాహనాలు విమానాశ్రయానికి ప్రయాణీకులను దించడం, తీసుకువెళ్లడంలో రాకపోకలు సాగిస్తున్నాయి. ఇందులో మెజారిటీ వాహనాలు డీజిల్‌వే కావడం విశేషం. వీటివల్ల విపరీతమైన కాలుష్యం వెలువడుతోంది. మెట్రో రైలు అందుబాటులోకి వస్తే వీటి సంఖ్య 10 శాతం వరకు ప డిపోయే వీలుందని అధికారుల అంచనా. ఇదే సమయంలో ఇక్కడకు రాకపోకలు సాగించే వారు మెట్రోను వాడే వీలుంది.



# చదువుల్లో అంతరాలు పోవాలి

**ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**

**ప్రమాణాలతో కూడిన విద్యావ్యవస్థ ఉండాలి: మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్**

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** చదువుల్లో ఉన్న అంతరాలు పోవల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి అన్నారు. చదువుల్లో అంతరాలు పోయి సమానత్వం సాధిస్తేనే సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగుతాయని అన్నారు. రాష్ట్రంతోపాటు దేశంలోనూ ప్రమాణాలతో కూడిన విద్యా వ్యవస్థ అవసరం ఉందని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె నాగేశ్వర్ అన్నారు. టీఎస్ యూటీఎఫ్ రూపొందించిన 2024 డైరీ, క్యాలెండర్‌ను వారు యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, కోశాధికారి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు మాణిక్‌రెడ్డి, అరుణమ్మ, కమలకుమారి, గాలయ్య, కొండల రావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా ప్రమాణాలతోపాటు.. మౌలిక వసతులు పెరిగాలని అన్నారు. ప్రమాణాలతో కూడిన విద్యా వ్యవస్థ ఉండాలని.. అందుకోసం తెలంగాణ రాష్ట్రంలో అడుగులు పడాలని ఆకాంక్షించారు. అంతరాలను అధిగమించేలా విద్యా ఉండాలన్నా రు. తలసరి ఆదాయంలో దేశంలో మెరుగైన స్థానంలో ఉన్న తెలంగాణ మానావాభివృద్ధిలో మాత్రం వెనుకబడి ఉంద న్నారు. మానవా భివృద్ధిలో మెరుగు పడాలంటే విద్యారంగంలో మార్పు రావాలన్నారు. చిన్న వయస్సులోనే పెళ్లిళ్లు అవుతున్న నేపథ్యంలో మహిళల్లో ఉన్నత విద్యా శాతం తక్కువగా ఉంటుందన్నారు. ప్రభుత్వ బడులు నిలబడేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సి రెడ్డి అన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేయాలంటే విద్యకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలన్నారు. రాష్ట్రంలో 11వేలు ఉన్న ప్రైవేటు పాఠశాలలోలన గత ఏడాది 32 లక్షల మంది విద్యార్థులు ఉంటే..ఈ ఏడాది వారు కాస్త 34 లక్షలకు చేరారని.. కానీ 28వేలకుపైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 28 లక్ష మంది విద్యార్థులున్నారని అన్నారు. పట్టణాల్లో ఎన్‌రోల్‌మెంట్ పెరుగుతోందని.. అదే గ్రామీణ ప్రాంతాల్లో ఇంత ఎన్‌రోల్‌మెంటన ఉండటం లేదని అన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యా య రంగం సంక్షోభంలో ఉందని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు.

# కరీంనగర్ పార్లమెంటు బరిలో యువనేత!

## అధిష్ఠానం పరిశీలనలో దుద్దిళ్ల శ్రీనుబాబు పేరు



మంత్రి శ్రీధర్‌బాబుతో శ్రీనుబాబు

**మంథని - ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న రెండు పార్లమెంటు స్థానాలు ఉండగా కరీంనగర్ పార్లమెంటు స్థానం నుండి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పేరును పార్టీ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. దుద్దిళ్ల శ్రీనుబాబుకు ఉమ్మడి జిల్లాలోని వివిధ అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉన్న సంబంధాలు అదేవిధంగా యువతలో శ్రీనుబాబు పట్ల ఉన్న ప్రత్యేక అభిమానం క్రేజీని దృష్టిలో ఉంచుకుని శ్రీనుబాబును కరీంనగర్ పార్లమెంటు బరిలో దింపటానికి అదిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో తన సోదరుడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విజయం కోసం తనదైన శైలిలో ప్రత్యేకంగా ప్రచారం నిర్వహించటంతో పాటు అన్నితానై నిలుస్తూ 5సార్లు శ్రీధర్‌బాబు విజయం వెనుక శ్రీనుబాబు ఉన్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రి పదవులు నిర్వహిస్తున్న శ్రీధర్‌బాబు రాష్ట్ర రాజధానిలో బిజిబిజీగా ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహిస్తుంటే మంథని నియోజవర్గం ప్రజలకు ఏలాంటి సమస్యలు రాకుండా శ్రీనుబాబు నియోజకవర్గంలో పర్యటిస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారిలో నూతనోత్సాహాన్ని నింపుతున్నారు. అదేవిదంగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు బరిలో శ్రీనుబాబును నిలిపితే తన సోదరుని గెలుపు కోసం రా ష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యక్షంగా ప్రచారంలో ఉంటూ సోదరున్ని విజయ తీరాలకు చేరుస్తాడని అధిష్ఠానం భావిస్తుంది. కరీంగనర్ పార్లమెంటు అభ్యర్థిగా అధిష్ఠానం దృష్టిలో పలువురి పేర్లు ఉన్నా దుద్దిళ్ల శ్రీనుబాబు పేరు ప్రధానంగా వినవస్తుంది. జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరును కరీంనగర్ ఎంపి స్థానానికి పరిశీలించగా జీవన్‌రెడ్డి ఎంపిగా పోటీ చేయటానికి ఆసక్తి చూపటం లేదు. మంత్రివర్గంలో జీవన్‌రెడ్డికి అవకాశం కల్పించే సూచనలు ఉండటంతో పోటీకి పెద్దగా ఆసక్తి చూపటం లేదని తెలుస్తోంది. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఓడిపోయిన అభ్యర్థులు కూడ కరీంనగర్ ఎంపీ స్థానానికి యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పేరును అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం. ఇదిలా ఉండగా మంథని నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, యువకులు శ్రీనుబాబుకు కరీంనగర్ పార్లమెంటు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం బరిలో దింపాలని కోరుకుంటున్నారు.

# పెళ్లి బృందంపై కారుతో దాడి

## భూతగాదాలే కారణం

## ఒకరి మృతి.. మరో ఐదుగురికి గాయాలు

### ఒకరి పరిస్థితి విషమం

**రామాయంపేట మున్సిపాలిటీ (రెడ్డిపల్లి- చేగుంట), జనవరి 5, ప్రభాతవార్త :** పాత కక్షల కారణంగా పెళ్లి బృందంపై కారుతో విచక్షణారహితంగా దాడి చేయడంతో ఒకరు మృతిచెందగా, ఐదుగురికి గాయాలు కాగా, అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని రెడ్డిపల్లి వడ్డెర కాలనీలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రెడ్డిపల్లి వడ్డెర కాలనీకి చెందిన ఉప్పు వెంకటి తన కుమార్తె సువర్ణ వివాహాన్ని గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళ పెళ్లి కూతురు సువర్ణను అత్తారింటికి సాగనంపి తిరిగివస్తున్న క్రమంలో అదే కాలనీకి చెందిన ఉప్పు నరేందర్ తన కారుతో పెళ్లి బృందంపై దాడి చేశారు. పెళ్లి బృందంపై కారుతో ముందుకు వెనక్కు తీసుకుంటూ ప్రమాదం చేయడంతో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఉప్పు వెంకటి, ఉప్పు నరేందర్ మధ్య భూమికి సంబంధించిన పాత తగాదా ఉన్న నేపథ్యంలో పెళ్లి బృందంపై దాడి చేయడం జరిగినట్లు తెలుస్తుంది. కారు దాడిలో కాలనీకి చెందిన ఉప్పు రమ్య, ఉప్పు దుర్గయ్య, సంపంగి యాదగిరి, ఉప్పు సుజాత, బబ్బులులకు గాయాలయ్యాయి.



రమ్య (ఫైల్)

కాగా ఉప్పురమ్య, ఉప్పు దుర్గయ్యల పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఉప్పు రమ్య మరణించగా, ఉప్పు దుర్గయ్య పరిస్థితి విషమంగా ఉంది. కాగా దాడి జరుగుతున్న సమయంలో బైక్‌పై వెళ్తున్న భీమ్‌రావుపల్లికి చెం దిన కాపు యాదగిరి బైకు సైతం ధ్వంసం అయింది.

చేగుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి, గాయపడ్డ వారిని చికిత్స నిమి త్తం తరలించారు. పెళ్లి బృందంపై కారుతో ఢీకొట్టిన ఘటనలో మృతి చెందిన రమ్య బంధు వులు శుక్రవారం రెడ్డిపల్లి 44వ జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డి, రామా యంపేట సిఐ లక్ష్మీబాబు తదితరులు ఎలాంటి ఆందోళన జరగకుండా చర్యలు చేపట్టారు.

**నిందితుడిపై హత్య కేసు**

కారుతో దాడిచేసిన నిందితుడు ఉప్పు నరేందర్‌పై హత్య కేసు నమోదు చేసినట్లు తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డి తెలిపారు. నిందితుడి గాలింపునకు రెండు బృందాలను ఏర్పాటు చేశామని, త్వరలోనే నిందితుడిని కోర్టుకు అప్పగిస్తామని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకుల శాపనార్థాలు తగవు

## సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

**హైదాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 6 గ్యారంటీల అమలుకు ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో జీర్ణుంచుకోలేని బీఆర్ఎస్ నాయకులు అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తున్నారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలరోజులు కూడా పూర్తికాకుండానే బీఆర్ఎస్ నాయకుల మాటలు గర్హనీయమన్నారు. బీఆర్ఎస్ నాయకులు 420 అని శాపనార్థాలు పెడుతున్నారని విమర్శించారు. బీజేపీ నాయకులు కాళేశ్వ రంపై సీబీఐ విచారణ చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగు తున్నారని.. దానికి బీఆర్ఎస్ నాయకులు కూడా వంత పలుకుతున్నారని మండిపడ్డారు. సీబీఐ కేంద్ర ప్రభుత్వ కీలుబొమ్మ అని చాడ మండిపడ్డారు. కాళేశ్వరం కుంగిపోవడం, మేడిగడ్డ వద్ద గుంతలు పడటం సుందిళ్ల ప్రాజెక్టు తదితర ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణ చేపట్టడం శుభపరిణామం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడుతుంది.. ఈ ప్రజా పాలనలో కోటి వరకు దరఖాస్తులు వస్తున్నాయని అన్నారు. దుబారా ఖర్చులు పెట్టకుండా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా పాలన కొనసాగాలని చాడ కోరారు. ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, విద్యార్థి, యువత, నిరుద్యోగ యువకులు మేధావులు రైతుల ఆకాంక్షలకు అనుణంగా పరిపాలనను సాగించి ప్రజల మెప్పు పొందాలని చాడ వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు.

# బిఆర్ఎస్, బిజెపి కుట్రలను మహిళలు గమనించాలి

## తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**హైదాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** ఆటో డ్రైవర్లను ఉసిగొల్పుతూ బిఆర్ఎస్ బిజెపిలు మహిళలకు మహాలక్ష్మీ పథకం కింద ఉచిత ప్రయాణం చేయకుండా అడ్డుపడుతున్నారని మహిళలు ఈ కుట్రను గమనించి సరైన సమయంలో వారికి బుద్ధిచెప్పాలని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. శుక్రవారం సునీతారావు సికిందరాబాద్ సిటి బస్‌స్టేషన్, జూబ్లిబస్‌స్టేషన్, ఇబ్రహీంపట్నం బస్‌స్టేషన్‌ల వద్ద మహాలక్ష్మీ ఆరు గ్యారెంటీ పథకాలపై మహిళకు అవగాహన కోసం చైతన్యకార్యక్రమాలు చేపట్టారు. ఆటోక్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి 12వేల రూపాయలు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అందజేస్తుందని ఆమె తెలిపారు. ఆటో క్యాబ్ డ్రైవర్లు ప్రమాదవశాత్తు మృతిచెందితే ఐదులక్షల ఎక్స్‌గ్రేషియా కూడా అందిస్తామని తెలిపారు. ప్రతి మహిళకు 2500 రూపాయలు నెలకు చెల్లించేందుకు కట్టుబడి రేవంత్ ప్రభుత్వం ఉందని ఆమె తెలిపారు.

# ప్రైవేట్ వర్సిటీలో విద్యార్థిని బలవర్మరణం

## ఐదో అంతస్తు నుండి దూకి ఆత్మహత్య

**పటాన్‌చెరు, జనవరి 5, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం రుద్రారం గ్రామ పరిధిలోని ప్రైవేటు యూనివర్సిటీలో ఘోర విషాదం చోటు చేసుకుంది. యూనివర్సిటీలో బిటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న కూకట్‌పల్లికి చెందిన రేణుశ్రీ శుక్రవారం సాయంత్రం కళాశాల ప్రాంగణంలోని ఐదో అంతస్తు నుండి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించింది. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు కావలికి చెందిన తండ్రి మోటపర్తి రాహుల్, లక్ష్మీ సరస్వతిల కూతురు రేణుశ్రీ రుద్రారంలోని గీతం యూనివర్సిటీ కాలేజీలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతుంది. కూకట్‌పల్లి ఎల్లమ్మ బండలోని శంశీగూడ శిల్పా బృందావనం కాలనీలో నివాసం ఉండగా శుక్రవారం గీతం యూనివర్సిటీలో ఐదవ అంతస్తు నుండి కింద పడి రేణుశ్రీ(18), అనే బీ-టెక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. పటాన్‌చెరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పటాన్‌చెరు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి వెల్లడించారు.



రేణుశ్రీ (ఫైల్)

# నిండుగర్భిణి దారుణ హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు

**నలుగురు నిందితులకు జీవిత ఖైదు విధించిన కూకట్‌పల్లి కోర్టు**



ఆరేళ్ల క్రితం పోలీసులు అరెస్టు చేసిన నిందితులు(ఫైల్)

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జనవరి 5, ప్రభాతవార్త:** గత ఆరేళ్ల క్రితం నగరంలోని గచ్చిబౌలిలో దారుణ హత్యకు గురైన నిండు గర్భిణి పింకి హత్య కేసులో కూకట్‌పల్లి కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. పింకిని దారుణంగా హత్య చేసి, ముక్కలు ముక్కలుగా కోసి, బొటానికల్ గార్డెన్ రోడ్డులో వేసిన నలుగురు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చింది. ఆరేళ్ల క్రితం నగరంలో సంచలనం స ృష్టించిన ఈ కేసుకు సంబంధించి కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ఆరేళ్లగా నలుగురు నిందితులు జైలులో ఉండగా, వీరు బెయిలు కోసం 18మార్లు పెట్టుకున్న పిటీషన్‌ను కోర్టు తిరస్కరించింది. మొత్తం ఆధారా లను సేకరించిన పోలీసులు, సిసి కెమెరా ఫుటేజీ, హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, సాక్షులను కోర్టుకు సమర్పిం చడంతో కోర్టు ఎట్టకేలకు పింకి హత్య కేసులో తీర్పు వెల్లడించింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరేళ్ల క్రితం చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బింగి అలియాస్ పింకి(38), దినేష్‌లు భార్య,భర్తలు. కాగా పింకికి అదే గ్రామానికి చెందిన వికాస్ కాశ్యప్(32)తో వివాహేతర సంబంధం ఏర్పడింది. వికాస్ కాశ్యప్, పింకిలు 2017లో పింకి రెండవ కుమారుడు జతిన్‌తో కలిసి పింకి సొంత గ్రామం బీహార్‌కు వచ్చి సహజీవనం చేశారు. అదే సమయంలో అదే గ్రామానికి చెందిన మమతా జా(36)తో వికాస్‌కు అక్రమ సంబంధం ఏర్పడింది. మమతా వీరి ఇంటికి సమీపంలోనే తన భర్త అనీల్ జా(60), కుమారుడు అమర్‌కాంత్ జా(24)లతో నివాసం ఉండేది. మమతతో ఏర్పడిన అక్రమ సంబంధం నేపథ్యంలో వికాస్, పింకిల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. దీంతో మమత తన కుమారుడు అమర్‌కాంత్ తోడుగా వికాస్‌ను హైదరాబాద్‌కు పనినిమిత్తం పంపించింది. కొన్నిరోజుల తరువాత మమత, ఆమె భర్త అనీల్‌లు సైతం నగరానికి రాగా, నలుగురు కలిసి గచ్చిబౌలి పరిధిలోని సిద్దిఖ్‌నగర్‌లో ఇల్లు అద్దెకు ఉన్నారు. వికాస్ జాడ తెలుసుకున్న 8నెలల గర్భిణి పింకి 2018 జనవరిలో నగరానికి వచ్చి వీరి గదిలోనే నివాసం ఉండసాగింది. పింకి రావడంతో వికాస్, మమతల మధ్య అక్రమ సంబంధానికి అడ్డుగా మారడంతో ఎలాగైనా పింకి అడ్డు తొలగించుకోవాలని పథకం వేశారు. దీంతో 2018 జనవరి 27వ తేదీన మమత, వికాస్, అనీల్, అమర్ కాంత్‌లు పింకి దారుణంగా హత్య చేసి, ఎలక్ట్రికల్ కట్టర్‌తో శరీరాన్ని ముక్కలు ముక్కలుగా కట్ చేసి గోనే సంచిలో కుక్కారు. గోనే సంచిని ద్విచక్రవాహనం మీద తీసుకువచ్చి బొటానికల్ గార్డెన్ రోడ్డులో పడవేశారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు ప్రత్యేక బ ృందాలతో గాలింపు చేపట్టి నిందితులను ఫిబ్రవరి 12న అరెస్టు చేశారు.

**నిందితులకు జీవిత ఖైదు**

గత ఆరేళ్లగా విచారించిన కోర్టు పింకిని హత్య చేసిన నలుగురు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు నిచ్చింది. గత ఆరేళ్ల కాలంలో నిందితులు 18సార్లు బెయిల్ పిటిషన్లు పెట్టుకోగా కోర్టు తిరస్కరించింది. కోర్టుకు హత్యకు సంబంధించిన 16 సిసి కెమెరా వీడియోలను పోలీసులు సమర్పించడంతో పాటు హత్యకు ఉపయోగించిన మొత్తం 81 వస్తువులను సమర్పించారు. దీంతో పాటు పింకి తల్లి డిఎన్ఎ ఆధారంగా చనిపోయింది పింకిగా గుర్తించారు. మొత్తం 65మంది సాక్షులను విచారించి చివరికి నలుగురు నిందితులకు జీవితఖైదుతోపాటు ఒక్కొక్కరికి 10వేల రూపాయల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు నిచ్చింది.

GOVT OF INDIA/MIN OF DEFENCE
MILITARY HOSPITAL, SECUNDERABAD-500015
REGISTRATION OF VENDORS 2024-25

Applications are invited for Registration of Vendors for Repairs & Maintenance of Electro medical equipments and Non-electro medical equipments used by MH Secunderabad and 09 ECHS Polyclinics. Application form may be collected from Med Stores of Military Hospital, Secunderabad.

Last date of submission of application form is 10 Feb 2024.

Presiding Officer, Vendor Registration Board MH Secunderabad, medicalstoremh@yahoo.com
(Divinakumar KJ) Col,
Accounts Officer
For Commandant

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
టెండర్ నోటీసు
NIT No.09/S6/2023 తేది: 04.01.2024
సిద్దిపేట జిల్లాలో పనుల కొరకు సీల్ టెండర్లు కోరబడుతున్నవి. 1). మర్పడగ నర్సరీలో అదనపు ఇనుప కంచె నిర్మాణం. 2) గజ్వేల్ అర్బన్ పార్క్ కాటేజిలో ఫర్నీచర్ సప్లై. 3) గజ్వేల్ అర్బన్ పార్క్ కాటేజిలో ఎయిర్ కండీషనర్ల సప్లై మరియు అమర్చుట. టెండర్ డాక్యుమెంట్ అమ్మకం మరియు బిడ్ డాక్యుమెంట్ దాఖలు: 05.01.2024 ఉ.10.30గం.ల నుండి 11.01.2024న మ.2.30గం.ల వరకు. బిడ్ తెరచు తేది: 11.01.2024న మ.3.00గం.లకు. చిరునామా: జిల్లా అటవీ అధికారి, సిద్దిపేట (కలెక్టరేట్ కాంప్లెక్స్, సిద్దిపేట), హైదరాబాదు రోడ్, సిద్దిపేట-502110 (సంప్రదించవలసిన నెం. 9182977502-టెక్నికల్ ఆఫీసర్).
సం/-. జిల్లా అటవీ అధికారి, సిద్దిపేట.
DIPR.No.2401-DP/CL/Advt/1/2023-24 తేది: 05.01.2024

కళ్యాణ మహోత్సవము మరియు బ్రహ్మోత్సవములు (జాతర) 2024 సం॥ ఆహ్వాన పత్రిక
శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానము
కొమురవెల్లి గ్రా॥ & మం॥, సిద్దిపేట జిల్లా. సెల్: 9491000652
తేది. 07-01-2024 నుండి
తేది. 08-04-2024 వరకు



తేది 07-01-2024 ఆదివారం దృష్టికుంభము, శ్రీస్వామివారి కళ్యాణము, ఏకాదశ రుద్రాభిషేకము, శకటోత్సవము (బండ్లు తిరుగుట) రథోత్సవము
తేది 08-01-2024 సోమవారం లక్షబిల్వార్చన
తేది 08-03-2024 శుక్రవారం మహాశివరాత్రి, లింగోద్భవము, శ్రీ స్వామివారి సేవ, పెద్దపట్నం
తేది 07-04-2024 ఆదివారం అగ్నిగుండము ప్రజ్వలన
తేది 08-04-2024 సోమవారం అగ్నిగుండములో ప్రవేశము
శ్రీశ్రీశ్రీ స్వామివారి అన్నదాన పథకంలో చేరి అన్నదాతలు కండి, శాశ్వత నిత్యకళ్యాణంలో పాల్గొనండి - తరించండి.

వార్త

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంతవరకూ విజయం సాధించలేడు.

-ఎమర్సన్

# అవినీతే అసలు సమస్య!

అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లు పడక తప్పదు. అభివృద్ధి ముందుకునడిచేకొద్దీ అవినీతి వెనక్కి గుంజుతూ ఉంటుంది.కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే అవినీతి ఏదో ఒకరూపంలో ఉంటుంది. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు.అలాగని సంక్షేమ ప్రభుత్వాలు ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలు అభివృద్ధికి సోపానాలని రహదారులు,పరిశ్రమలు, ప్రాజెక్టులు తదితర విషయాల్లో చొరవ తీసుకొని నిధులు కేటాయించి కార్యక్రమాలు చేపట్టకపోతే అసలు ప్రజాస్వామ్యానికేఅర్థం ఉండదు. అయితే ఇందులో ప్రజాధనం ఏమాత్రం పక్కదారి పట్టకుండా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన గురుతర బాధ్యత ఇటుపాలకులపైన, అటు అధికారగణం పైన ఉన్నది. అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ అవినీతిని నియంత్రించలేకపోతున్నారు. కంచె చేను మేసినట్లు ప్రజాధనానికి కాపలా ఉండాల్సిన కొందరు పాలకులే అవినీతి బకాసురుల అవతారం ఎత్తుతున్నారు. చిన్నస్థాయి నుండి కొందరు రాజకీయ నాయకులు అవినీతి విషయంలో బరితెగించిపోతున్నారు. దేశవ్యాప్తంగా కూడా ఎంతో మంది ప్రజాప్రతినిధులపై అవినీతి ఆరోపణలు కోకొల్లలుగా వినిపిస్తున్నాయి.కొన్నింటిలో విచారణ కూడా చేయిస్తున్నారు. ఇక రాజకీయ పార్టీల నేతలు మీరు అవినీతి పరులంటే కాదు మీరే అవినీతిపరులంటూ వేదిక లెక్కి పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రులుగా పనిచేసినవారు, కేంద్ర మంత్రులుగా పనిచేసినవారు సైతం ఈ అవినీతి ఆరోపణల్లో ఇరుక్కుపోతున్నారు. అవినీతి జిడ్డు అంటకుండా ఉన్న కేరళ ముఖ్యమంత్రి పినయరాయ్ విజయన్ బంగారం స్మగ్లింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అక్కడే కాదు ఉత్తరాదిలో ఎంతో మంది ముఖ్యమంత్రులు అవినీతి కుంభకోణాల్లో మునిగితేలుతున్నారు. కేసులు, దర్యాప్తుల పేరుతో దశాబ్దాల కాలం గడుపుతున్నారు. న్యాయస్థానాల్లో చాలీచాలని సిబ్బంది, న్యాయమూర్తుల కొరత ఇలాంటి కారణాలు ఎన్నో ఈ కేసులు ఏళ్ల తరబడి కొనసాగడానికి కారణాలవుతున్నాయి. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సంబంధించిన ఆదాయానికి మించిన ఆస్తులు అక్రమ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె నెచ్చెలి శశికళ నాలుగుయేళ్లపాటు జైలుశిక్ష అనుభవించి మొన్న ఆ మధ్యనే బయటకు వచ్చారు. ఆమెకు అప్పట్లోనే ఘనమైన స్వాగతం లభించింది. తమిళనాడులోనే కాదు ముఖ్యమంత్రులుగా పనిచేసినవారు అవినీతి కేసులు ఎదుర్కొంటున్నవారు ఎందరో ఉన్నారు. గడ్డి కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొని ముఖ్యమంత్రి పదవితోపాటు రాజకీయ ప్రాబల్యం, ప్రజాభిమానం కోల్పోయిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ ఇప్పటికీ ఆ కేసుల నుంచి పూర్తిగా బయట పడలేకపోతున్నారు. బహుశా ఆయన శేషజీవితం అలాగే ముగిసిపోతుందేమో. హర్యానాలో 2000 ప్రాంతంలో ఉపాధ్యాయ నియామకాల్లో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై అప్పటి ముఖ్యమంత్రి ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ పార్టీ అధినేత ఓంప్రకాశ్ చౌతాలా విచారణ ఎదుర్కోవలసి వచ్చింది. న్యాయస్థానం ఆదేశం మేరకు సిబిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. 2013లో ఆయనను, ఆయన కుమారుడితో మరికొందరిని దోషులుగా నిర్ధారించింది. అలాగేకాంగ్రెస్ పార్టీకి చెందిన అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి వీరభద్ర సింగ్ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో సిబిఐ విచారణ ఎదుర్కొన్నారు. ఇక జార్ఖండ్ రాష్ట్రంలో ఇనుప ఖనిజం, బొగ్గుగనుల కేటాయింపుల్లో చోటుచేసుకున్న అవకతవకల్లో అప్పటి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మధుకోడాపై ఆరోపణలు వచ్చాయి. జార్ఖండ్ కోర్టు ఆదేశం మేరకు సిబిఐ విచారణ చేపట్టింది, జైలుపాలయ్యారు. ఇక తాజాగా లిక్కర్ స్కామ్‌లో అనేకమంది ప్రముఖులతో పాటు ఢిల్లీ ఉపముఖ్యమంత్రి, అనేక మంది ప్రముఖుల పేర్లు వినిపిస్తున్నాయి. దర్యాప్తులు కూడా ఎదుర్కొంటున్నారు. మరికొందరు నేతలు ఈ అవినీతి ఆరోపణ ఊబిలో చిక్కుకొని ఉజ్వలమైన తమ రాజకీయ భవిష్యత్‌కు మంగళం పాడుకున్నారు. అవినీతిని సహించేది లేదని, అది ఏ రూపంలో ఉన్నా కూకటివేళ్లతో పెకిలించివేస్తామని ఇటు రాష్ట్రాల పాలకులు అటు కేంద్ర పాలకులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు, ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. కానీ అవినీతి ఏమాత్రం తగ్గడంలేదు. అవినీతి పరుల్లో భయంభక్తి లేకుండాపోతున్నది. చట్టాల్లో ఉన్న లోపాలను ఉపయోగించుకొని కొందరు అవినీతిపరులు కేసుల నుంచి బయటపడగలుగుతున్నారు. వర్ధమాన దేశాల్లో ప్రజలకు ప్రధాన సూత్రం అవినీతేనని ప్రపంచ బ్యాంకు ఎన్నోసార్లు హెచ్చరించింది. అమెరికా, జర్మనీ లాంటి దేశాల్లో లంచాలు వంటి కేసులపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. హంగేరి, దక్షిణకొరియాల్లోలంచగొండితనం నిరోధక చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు. చైనాలో అవినీతిపరులైన నేతలకు, అధికారులకు భారీ జరిమానాలు,కొన్ని సందర్భాల్లో మరణశిక్షలు కూడా విధిస్తున్నారు.కానీ మనదేశానికి సంబంధించి చట్టాలుఎన్ని ఉన్నా అమలులో జరుగుతున్న అవకతవకలతో అవినీతి పరుల్లో భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. ఉన్నతస్థాయిలో ప్రధానంగా రాజకీయ అవినీతిని నియంత్రించలేనంత కాలం పరిస్థితి ఇలాగే కొనసాగుతుంది. ఎంత అభివృద్ధి చేసినా, ఎన్ని పథకాలు ప్రకటించినా అవినీతిని అదుపు చేయకపోతే వ్యర్థమనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.

ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమైన నిబంధన.



మహాత్మాగాంధీ

పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమిసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.



నాని పాల్కీవాలా

# విషసంస్కృతి విషమిస్తే విలయమే!

**సమాజంలో విపరీత ధోరణులు చూపుతున్న ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం నడుం కట్టాలి. మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనీయండి. కానీ వాటితోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయి నుంచి పిల్లలు తెలుసుకునేలా విద్యావిధానం రూపొందించాలి. అలాగే ఈ క్లబ్బులు, పబ్బుల్లో, సైబర్ కేఫ్‌ల్లో నీలిచిత్రాలు,అంగాంగ ప్రదర్శనలపై ఉక్కుపాదం మోపాలి. శుభాకాంక్షలన్నీ శుభప్రదంగా ఉండాలి. ఈ విషయంలో ప్రభుత్వంతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు కల్పించుకోవాలి. మన సంస్కృతి, సంప్రదాయాలను రక్షించేందుకు సంసిద్ధులు కావాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతిపరిరక్షణకు ఏకైక మార్గం.**

దామెర్ల సాయిబాబ

చదువుకోకముందు పెసలు అనేవారు, చదివిన తర్వాత పిసలు అన్నారట వెనుకటికి ఎవరో. చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనల్లో మార్పులు రావాలి. ఏది మంచో, ఏది చెడో గ్రహించే విచక్షణ ఈ చదువులతోపాటు పెంపొందాలి. సంస్కారం, సభ్యత అలవర్చుకోవాలి. అందుకు విద్యాబోధనే కాదు ఆ పరిసరాలు కూడా దోహదపడాలి. అందుకే గతంలో రాజులు తమ కుమారులనువిద్యాభ్యాసం కోసం ఆశ్రమాలకు పంపేవారు. ఇతర విద్యార్థులతోపాటు కలిసిమెలిసి చదువుకునేవారు. సాధ్యమైనంతవరకు తాము రాచబిడ్డలమని, రాచరికపు ప్రభావం వారి మీద పడకుండా జాగ్రత్తపడేవారు. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందాం.విద్యావిధానంలో సమగ్రమైన మార్పులు వచ్చాయి. అత్యంత ప్రతిభావంతులైన యువకులు అహర్నిశలు శక్తి వంచన లేకుండా కృషిచేసి దేశవిదేశాల్లో గుర్తింపు తెస్తున్నారు. కానీ పాశ్చాత్య మోజులో పడి మన సంస్కృతి, సంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు. పరిస్థితి గమనిస్తే రానురాను భారతీయ సంస్కృతి అదృశ్యమైపోతుందేమోననే కలవరం కలగక తప్పదు. నూతన సంవత్సరం ఆరంభం పేరుతో వెర్రిగంతులు వేయడం,కొన్ని క్లబ్బుల్లో నృత్యాల పేరుతో చేసే వెకిలిచేష్టలు వెర్రితలలు వేస్తున్న విష సంస్కృతికి పరాకాష్ఠ. యువతీయువకులు కేరింతలు కొడుతూ నూతన సంవత్సరాన్ని స్వాగతం పేరుతో నానా హంగామా చేశారు. 'హ్యాపి న్యూయిర్' అంటూ నినాదాలు చేశారు. అసలు వారు ఎవరికి చెప్తున్నారో వారికే తెలియదు. ఈసారి పోలీసులు తీసుకున్న జాగ్రత్తలు, పటిష్టమైన చర్యల కారణంగా ప్రమాదాలు తగ్గాయనే చెప్పొచ్చు. అయినా కొన్ని పబ్బులు, క్లబ్బుల్లో ఈ ఆనందకేళిలో అదుపు తప్పి ఎంత మంది గాయపడ్డారో తెలియదు. అర్ధరాత్రితో ముగించాలని పోలీసులు ఆరాటపడినా, ఆదేశాలు ఇచ్చినా కొన్ని హోటళ్లలో తెలవార్లూ పాశ్చాత్య సంగీతపుహోరు, అశ్లీల నృత్యాల జోరులో మునిగిపోయాయి. ఇది హైదరాబాద్‌కే పరిమితం కాలేదు. తెలుగు రాష్ట్రాల్లో అనేక పట్టణాల్లో, నగరాల్లో చివరకు కొన్ని గ్రామాల్లో కూడా ఈ విష సంస్కృతి వికృత రూపం దాల్చింది.కొన్ని టీవీల్లో జుగుప్సాకరమైన నృత్యాల ప్రచారం జరిగింది. తల్లిముందు కూతురు, తండ్రి ముందు కొడుకు ఇలా కుటుంబ సభ్యులంతా కలిసి కూర్చొని టీవీ చూడలేని విధంగా కొన్ని కార్యక్రమాలు సాగాయి.ఇటువంటి కార్యక్రమాలు యువతీయువకులకు ఒకింత ఆనందం కలిగించినప్పటికీ అవి ఆ క్షణానికే పరిమితం అవుతాయి.పాశ్చాత్య సంస్కృతి ప్రభావం క్రమేణ నగరాలను దాటి కుగ్రామాలకు సైతం పాకిపోతున్నది. గ్రామీణ జనజీవన స్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న మన సంస్కృతి,సంప్రదాయాలకు అద్దం పట్టే కూచిపూడి, భరతనాట్యం, జానపద కళలు పాశ్చాత్య నాగరికత వెల్లువ ఆధునిక ముసుగులో కనుమరుగైపోతున్నాయి. అనేక మతాలు, కులాల అంతరాల దొంతర్లపై నిర్మితమైన మన కళాసంస్కృతిని కాపాడుకోలేమోననిపిస్తున్నది. గతంలో జాతరలు, తిరునాళ్లు జరిగిన ఆయా ప్రాంతాలకు ఆచార వ్యవహారాలకు అద్దంపట్టే జానపద కళలు, పురాణాలకు చెందిన హరికథలు, బుర్రకథలు, ఒగ్గుకథలు, నాటకాలు, పగటివేషాలతో ఎంతో ఆహ్లాదకరంగా ప్రదర్శించేవారు. పండుగ దినాల్లో కూడా ఇలాంటి కళలతోపాటు కోలాటం, భజనలు చేస్తుండేవారు. ప్రతి కళారూపం మనసంస్కృతికి అద్దంపట్టడమేకాక ధర్మాధర్మ వివేచన, ఆలోచనల్లో ఉజ్జీవనం పెంపొందించేందుకు ఉపయుక్తంగా ఉండేవి. మనం వేసే ప్రతి అడుగులోనూ మన సంస్కృతి,నాగరికతలు విశిష్టత పరిమళాలు గుబాళిస్తుండేవి. మన ప్రతి మాటలో సభ్యత, సంస్కారం తొణికిసలాడుతుండేవి. దసరా, సంక్రాంతి ఏ పండుగ తీసుకున్నా వాటికి ఒక విశిష్టత ఉండేది. ఇప్పుడు ఆ పండుగల జాబితాలో 'జనవరి ఫస్ట్'కూడా చేరిపో


ఒక్క మాట

యింది.కానీ కళారూపాల స్థానాల్లో డిస్కో,రికార్డు డాన్సులు ప్రత్యక్షమయ్యాయి. గ్రామాల్లో సైతం వేలాదిప్రజల ముందు అంగాంగ ప్రదర్శనలు చేస్తున్నారు.మద్యం,మత్తు, సెక్స్‌సీమలుగా గ్రామసీమలు మారిపోతున్నాయి. ఏ సందర్భంలోనైనా పండుగ,పబ్బాలకేకాదు చావులాంటి విషాద సందర్భాల్లోకూడా మద్యంవాడకం విపరీతంగాపెరిగిపోతున్నది. ఒక్క తెలంగాణలోనే మొన్న జనవరి ఒకటి సందర్భంగా వెనకా ముందు మూడు రోజుల్లో ఆరువందల నలభైరెండు కోట్ల రూపాయలమద్యం అమ్ముడుపోయింది. ఐదులక్షల డెబ్భై ఐదువేల కేసులకుపైగా మద్యం, ఆరు లక్షల ఇరవైఆరువేల కేసుల బీరుసేవించారు.దీనికితోడు డ్రగ్స్ కూడా పెద్దఎత్తునే వినియోగం అయింది.సరఫరా చేస్తూ బిటెక్ విద్యార్థి ఒకరు పట్టుబడ్డాడు. ఢిల్లీ నుంచి హైదరా బాద్‌కు తీసుకువస్తున్న డ్రగ్స్‌తోసహా మరొక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నిజామాబాద్ పోలీసులకు చిక్కాడు. ఇక రాజేంద్రనగర్ పరిధిలో ఒక ఐటి కంపెనీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని డ్రగ్స్‌తోసహా పోలీసులు పట్టుకున్నారు. ఈ ఆనందకేళి కార్యక్రమంలో పాల్గొని తెల్లవారుజామున ఇంటికివెళుతూ దుర్గం చెరువు వద్ద డివైడర్‌ను ఢీకొని ఇంజినీరింగ్ కళాశాలలో సెకండియర్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే చనిపోగా మరొకరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరి మృత్యువుతో పోరాడుతున్నాడు.ఇక గుడుంబా,అక్రమసారా గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇక వినాయక చవితి సందర్భంగా కొందరు మత్తులో తూగుతూ చిందులు వేస్తున్న దృశ్యంచూస్తే ఎవరికైనా ఆవేదన కలగకతప్పదు. ఏపండుగ అయినా మద్యం, మత్తు వినియోగం విపరీతంగా పెరిగిపోతున్నది. మన సంస్కృతిని కాపాడేందుకు ప్రభుత్వపరంగా కూడా పెద్దగా చర్యలు తీసుకున్నట్లు కన్పించదు. ఏదో సందర్భం వచ్చినప్పుడు వేదికలెక్కినప్పుడు తప్పదన్నట్లుగా హామీలు ఇస్తున్నారుతప్ప అంతగా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ విషయం ఒకటి, రెండుసార్లు రాష్ట్ర శాసనసభలో చర్చకూడా జరిగింది. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న విష సంస్కృతి, అందువల్ల ఏర్పడుతున్న దుష్ప్రభావంపై 1999 మార్చి నాలుగోతేదీన శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది. దీనిపై పలువురు శాసనసభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పటి హోంమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి చర్చలోపాల్గొంటూ పెరుగుతున్న ఈ విష సంస్కృతి పట్ల ఆందోళన వ్యక్తంచేశారు.జంటనగరాల్లో నిబంధనలను ఉల్లంఘించే పబ్‌లకు, డిస్కోటెక్‌లకు లైసెన్సులను రద్దు చేయగలమని ప్రకటించారు. అంతెందుకు మొన్న ఆ మధ్య తెలంగాణ హైకోర్టు దృష్టికి అర్ధరాత్రి తర్వాత కూడా వికృతచేష్టలు, అరుపులు, వెర్రికేకలు వింత శబ్దాలతో క్లబ్బుల్లో జరిగే విన్యాసాలను కొందరు పౌరులు తీసుకొచ్చారు. జనవాసాల్లో అలా ఎలా అనుమతులు ఇచ్చారంటూ న్యాయస్థానం సంబంధిత అధికారులను ప్రశ్నించింది. దీంతో ఆ ప్రాంతంలో తాత్కాలికంగా తగ్గినా మళ్లీ యథాతథంగానే జరుగుతున్నాయి. ఈ విష సంస్కృతి గతంలో మగవారికే పరిమితమై ఉండేది. కానీ అది క్రమేణా యువతులు కూడా అందులో భాగస్వాములు కావడం ఆందోళన కలిగించే అంశం. మధ్యతరగతికి చెందిన యువతీయువకులుఏదోవిధంగా ఆ క్లబ్బుల్లో ప్రవేశానికి ఆరాటపడుతున్నారు. ఇదొక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. కొందరు యువతీయువకులు కేవలం తమ విలాస జీవితాలకోసం డ్రగ్స్ సరఫరాతోపాటు దొంగతనాలకు పాల్పడుతున్నారు. అంతెందుకు మొన్న జనవరి ఒకటిన డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడ్డ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తాను చేసిన అప్పులు తీర్చేందుకు ఈ డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నట్లు పోలీసుల ఎదుట అంగీకరించారు. మరొకపక్క లైంగిక నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. మిగిలిన నేరాలు తగ్గుతున్నప్పటికీ ఈ నేరాలు పెరగడానికి విష సంస్కృతి కూడా కారణమని పోలీసు అధికారులు అంగీకరిస్తున్నారు.మన సంస్కృతి,సంప్రదాయాలను తెలిపేపురాణ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అతికొద్ది ప్రాంతాలకే పరిమితమవుతున్నాయి. ముఖ్యంగా గ్రామాల పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. మఠాధిపతులు చేసే ఆసక్తికరమైన ఆధ్యాత్మిక ప్రసంగాలు, ఇతిహాస పురాణగాథలు, నిరుపేద, మధ్య తరగతి గ్రామీణులకు అందాల్సిన అవసరం ఉంది. సమాజంలో విపరీత ధోరణులు చూపుతున్న ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం నడుం కట్టాలి. మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనీయండి. కానీ వాటితోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయినుంచి పిల్లలు తెలుసుకునేలా విద్యావిధానం రూపొందించాలి. అలాగే ఈ క్లబ్బులు, పబ్బుల్లో, సైబర్ కేఫ్‌ల్లో నీలిచిత్రాలు,అంగాంగ ప్రదర్శనలపై ఉక్కుపాదం మోపాలి. శుభాకాంక్షలన్నీ శుభప్రదంగా ఉండాలి. ఈ విషయంలో ప్రభుత్వంతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు కల్పించుకోవాలి. మన సంస్కృతి, సంప్రదాయాలను రక్షించేందుకు సంసిద్ధులు కావాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతి పరిరక్షణకు ఏకైక మార్గం. •

# అనాథల ఆక్రందనలు-ప్రపంచానికి శాపాలు!

ఐ.ప్రసాదరావు

రోమన్ కాలంలోనే యుద్ధాల సందర్భంగా అనాథులైన వారిని, వితంతువులను చేరదీసివారి అభివృద్ధికి సహాయ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.అయితే ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ సంవత్సరం జనవరి 6వ తేదీన జరుపుకునే "ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవం (వరల్డ్ వార్ ఆర్ఫన్స్ డే)కు మాత్రం కారణం ఫ్రాన్స్‌కు చెందిన 'ఓ.యస్.ఎన్ ఫాంట్స్ ఎన్‌డిట్రెస్' సంస్థ ప్రతిపాదించింది. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధాలు, వ్యాధులు,పేదరికం, కరవు ప్రకృతి విపత్తుల వలన 18సంవత్సరాలలోపు పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయిన లేక ఎవరైనా కోల్పోయినట్లయితే వారిని అనాథలుగా పరిగణిస్తారు అని యూనిసెఫ్ తెలిపింది.ప్రస్తుతం ప్రపంచంలో 14 కోట్లమంది అనాథలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.యుద్ధాల సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న అనాథలపై దృష్టి రెండవ ప్రపంచ యుద్ధానంతరం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. దీనికి కారణం రెండవ ప్రపంచయుద్ధం తరువాత ఒక్క పోలెండ్‌లోనే 3లక్షల మంది, యుగోస్లేవియాలో 2 లక్షలమంది అనాథలుగా మారారు. వీరి భవిష్యత్తు కోసం తీసుకోవలసిన చర్యలపై దృష్టి సారించారు. ప్రస్తుతం మన కళ్లముందే జరుగుతున్న "ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధంలో" సుమారు 30,000మంది మరణించారు. వారిలో 9077 మంది అభం-శుభం తెలియని పసికందులు మరణించుట చూసి యావత్ ప్రపంచాన్ని కన్నీటితో ముంచెత్తింది. అంతర్జాతీయ స్థాయిలో ఇటువంటి యుద్ధాలు ఆపడానికి అన్ని దేశాలు ముందుకు రావాలి.అనాథలుగా మారుతున్నవారి సంక్షేమం కోసం అంతర్జాతీయసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు తగిన చర్యలుచేపట్టాలి. లేకపోతే ఇటువంటి అనాథలే భవిష్యత్తులో సంఘ విద్రోహశక్తులుగా మారతారు అని గ్రహించాలి. అందుకే 'బ్రూక్ రాండోల్స్' 'కుటుంబంలేని పిల్లలు ప్రపంచంలో అత్యంత హానికలిగించే వ్యక్తులు" అని తెలిపారు. ఆధిపత్యం కోసం, మతవ్యాప్తికోసం,జాతి,లింగ, భాషా,ప్రాంత వంటి వివక్షతలతో మనుషులు మధ్య, దేశాలమధ్య ఘర్షణలు, యుద్ధాలు జరుగుతూ అనేకమంది అనాథలుగా మారుతూ




ఉండుట జరుగుతుంది. ఇక మనదేశంలో అనాథలుగా ఎక్కువ మంది మారాడానికి ప్రధాన కారణం తల్లిదండ్రులు పిల్లలను పోషించలేకపోవడం, పేదరికం,ఉపాధి లేకపోవడం.అవిద్య, కుల,మత, ప్రాంతీయ,లింగ అసమానతలు ప్రస్తుతం మన దేశంలో సుమారు 30 లక్షలమంది అనాథలుగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఎక్కువమంది చైల్డ్ అబ్యూసైకి,అక్రమ రవాణాకు గురవుతున్నారు. భిక్షాటన, స్కైవింజర్ వంటి వృత్తులు చేపడుతున్నారు. అవిద్య,అనారోగ్యం, పోషకాహార లోపం, ఇంటి వసతి లేకపోవడం, కుటుంబ కారణాలు వంటి సమస్యలతో బాధపడుతున్నారు.అంతర్జాతీయ న్యాయసూత్రాలకు అనుగుణంగా ప్రతి దేశం పయనించాలి. లేకపోతే 'పెరిగే అనాథల సంఖ్య' పెను ఉపద్రవాలకు కారణం అవుతుందని గ్రహించాలి. 2015 నాటికే ప్రపంచ వ్యాప్తంగా 14కోట్లమంది ఉన్నట్లు తెలుస్తోంది.వీరిలో ఆసియాలో 6.1 కోట్లు, ఆఫ్రికాలో 5.2 కోట్లు, లాటిన్ అమెరికా, అరేబియన్ దేశాల్లో ఒక కోటి, తూర్పుఐరోపా, సెంట్రల్‌ఆసియాలో 73లక్షల మందిఅనాథలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇలా వివిధరకాలుగా అనాథలుగా మారుతున్న వారి సంక్షేమం, ఆరోగ్యం,చదువు, ప్రయోజకులుగా మార్చే ఉద్దేశ్యంతోనే ప్రపంచవ్యాప్తంగా యుద్ధ అనాథల దినోత్సవం జరుపుకుంటున్నాం.ముఖ్యంగా అభివృద్ధిచెందినదేశాలు తమ ఆధిపత్యం ధోరణి విడనాడాలి. అంతర్జాతీయ సంస్థలు పారదర్శకంగా పనిచేయాలి. అసమానతలు,వివక్షతల నిర్మూలనకు కృషి చేయాలి. ధనిక,పేద ప్రజల మధ్య అంతరం తగ్గించాలి.జాతి,లింగ, వివక్షతను తొలగించాలి. ఆర్థిక, సామాజిక అంతరాలు తగ్గించాలి.విద్య అందరికీ సమానంగా అందించాలి. సామ్యవాద లౌకిక, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రపంచ దేశాలు పయనించాలి. దోపిడీ వ్యవస్థలకు, అవినీతి, లంచగొండితనం, అఘాయిత్యాలు, మానభంగాలు వంటి వాటిపై పోరుబాట పట్టాలి. ముఖ్యంగా అనాథలను వివక్షతతో చూడరాదు. మానసికంగా శారీరకంగా హింసించరాదు. లైంగిక వేధింపులు చేయరాదు. చదువు,సంస్కారం నేర్పాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి.వలసలను అరికట్టాలి.'అనాథలే నిజమైన దేశభక్తులు' అని ప్రపంచానికి చాటి చెప్పాలి.అనాథల ఆక్రందనలు ప్రపంచానికి శాపాలు అని గ్రహించాలి. అనాథలను అన్నిరకాలుగా అభివృద్ధిపరచి, మంచి పౌరులుగా తీర్చిదిద్దుటయే ఆ యుద్ధ అనాథల దినోత్సవ పరమార్థం. •

# ప్రజావాక్కు



## చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధజిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక కోటలు, బురుజులు కాలగమనంలో కూలిపోతున్నాయి.కరీంనగర్‌లోనిఎలగంధులఖిల్లా, ఖిలా వరంగల్‌లో రాతిస్తంభాలు,రామప్ప వేయి స్థంభాల గుడి ఇలా ఎన్నో అపురూప శిల్పకళా సంపద భవిష్యత్‌లో కనుమరుగు అవుతుందని భావన కలుగుతుంది. బహుజనులరాజ్యాధికారంకోసం ఉద్యమించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించిన చారిత్రక కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. జయశంకర్ భూపాలపల్లి ఘనపురంమండల కేంద్రంలోని కోటగుళ్లు, జనగామ జిల్లా రఘునాథ్‌పల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో గల నాలుగు వందల ఇరవై సంవత్సరాల చరిత్ర ఉన్న కట్టడం కూలిపోవడం బాధాకరం.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ప్రజాపాలన దరఖాస్తులు

తెలంగాణ రాష్ట్రకొత్త ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న తెలంగాణ ఉద్యమకారుల దరఖాస్తులలో22వకాలంలో ప్రత్యేకంగాపొందుపరచడం చాలా అభినందనీయం.దరఖాస్తులను ప్రత్యేకంగా విచారణ చేసి ప్రభుత్వ సంక్షేమపథకాలలో తప్పకుండా ప్రాధాన్యత కల్పించాలి. 250 గజాల ఇంటి స్థలం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్. బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు, తెలంగాణ ఉద్యమకారుల కాలనీలను మండల జిల్లా రాష్ట్ర స్థాయిలలో ఏర్పాటు చేయాలి.ఉచిత ప్రయాణం, ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## పర్యాటక స్థలాలను అభివృద్ధిపరచాలి

ఉమ్మడి మహబూబ్‌నగర్ (పాలమూరు) జిల్లాలో అనేక పర్యాటక స్థలాలు, దేవస్థానాలు ఉన్నాయి. పిల్లలమర్రి, అలంపురం బీచుపల్లి ఆంజనేయస్వామి దేవస్థానం గద్వాల కోట ఇలా ప్రాచీన దేవస్థానాలు కోటలు ఉన్నాయి. వీటికి పర్యాటకంగా అభివృద్ధి చేయాలి. కొత్త ముఖ్యమంత్రి ఈ విషయాన్ని గమనించాలి.

-ఎస్.రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

## ట్రాఫిక్ నియమాలు పాటించండి

ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదు. ప్రతి వ్యక్తి రోడ్డు మీదప్రయాణించేటప్పుడు గమనిస్తూనే ఉంటారు. ప్రమాదాలు ముఖ్యంగా నాలుగు రకాలుగా జరుగుతున్నాయి. అవి ఒకటి యువకులు 2వీలర్‌లో ప్రయాణం చేసే వారికి లైసెన్సులు ఉండవు. అయినప్పటికీ అతివేగంగా ప్రయాణం చేయడంతో ప్రమాదాలు చేస్తూఉంటారు. మరొకటి కొంతమంది ఆటోవాళ్లు అతివేగంగా ప్రయాణం చేయడంవల్ల ప్రమాదాలకు గురి చేస్తూ ఉంటారు. మరో కొంత మంది అల్లరిమూకలు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వల్ల అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రక్కువాళ్లు అతివేగంగా ప్రయాణం చేస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. వీరిని ఎవరు అరికట్టాలి. ఎవరు అరికడతారు. ప్రజలు ప్రతిరోజు సతమతమవుతున్న అతిపెద్ద సమస్యలు.

-కొండమూరి సుబ్బరాయుడు, సాయిపేట, కడప

## కేప్‌టౌన్ టెస్ట్ విజయం

దక్షిణాఫ్రికాతో కేప్‌టౌన్‌లో జరిగిన రెండవ క్రికెట్ టెస్ట్‌మ్యాచ్‌లో రోహిత్ సారథ్యంలో టీం ఇండియా విజయం సాధించింది. ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై భారత ఫాస్ట్ బౌలర్లు మహమ్మద్‌సిరాజ్,బుమ్రా అత్యుత్తమ ప్రదర్శనచేశారు. సిరాజ్ దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 15 పరుగులకే ఆరు వికెట్లు సాధించగా రెండవ ఇన్నింగ్స్‌లో బుమ్రా ఆరుగురు బ్యాట్స్‌మెన్‌లను పెవిలియన్‌కు పంపారు. భారత టాప్ ఆర్డర్ బ్యాటర్లు కూడా దక్షిణాఫ్రికా బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు.ఇది భారత జట్టు సాధించిన అత్యుత్తమ టెస్ట్‌మ్యాచ్ విజయాల్లో ఒకటిగా భారత్ కెప్టెన్ పేర్కొన్నారు. విదేశాల్లో ఫాస్ట్‌పిచ్‌లపై లభించిన ఈ విజయంజట్టులోని యువ క్రీడాకారులకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## అన్నీ ఉచితంగా ఇవ్వొద్దు

ప్రతి వస్తువు ఉచితంగాఇస్తే ఎవ్వరూ కష్టపడరు.అందరూ కష్టపడాల్సిందే. ఉచితంగా భోజనం,విద్య, వైద్యం, పేదరికంతో ఉన్నవాళ్లకిఇవ్వాలి.అంతేగాని అందరికీకాదు. ఉద్యోగులకు, పెన్షనర్‌లకు ఉచితపథకాలు రద్దుచేయాలి. సాధారణంగా ఆరోగ్యం, విద్యవంటి వాటిదగ్గర ఎవరూ పసినారితనం చేయరు. డబ్బులు ఖర్చు చేస్తారు. అలాంటి వాళ్ల ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.అలా చేస్తేపేదవాళ్లని ఆదుకున్నవారవుతారు.

-వి.వివేక్, విశాఖపట్నం

# కొత్త ప్రభుత్వ పాలనలో కొత్తతరం పాలన చూస్తామా?

డా. సదానందం గుళ్లపెల్లి

భారతదేశంలో ఒక సుదీర్ఘమైన పోరాటాలు చేసేప్రజలు ఎవరైనా ఉన్నారు అంటే అది తెలంగాణ ప్రజలు మాత్రమే అని గొప్పగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఈ గడ్డ ప్రజలు 75ఏళ్లపాటు నిర్విరామంగా అలసట లేకుండాపోరాటాలు చేస్తూనే ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఉద్యమ ఆశయాలు బిఆర్‌ఎస్‌లో ఉన్న ఉద్యమకారులు మాత్రమే నెరవేర్చుతారు అని ప్రజలు 2014లో టిఆర్‌ఎస్ పార్టీకిఅధికారం అప్పచెప్పారు.మొదటి ప్రభుత్వంలో ఉద్యమకారులకు పదవులువచ్చాయి.మొదట్లో కొంతవరకుకాళేశ్వరం, మిషన్ కాకతీయ, భగీరథ పథకాలు మొదలెట్టారు. కానీ ఉద్యోగ నిరుద్యోగ సమస్యలు నీరుగార్చడంతో ప్రభుత్వ వ్యతిరేకత చాలాపెరిగింది.కానీ 2018 ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ చంద్రబాబు పార్టీతో పొత్తుపెట్టుకోవడంతో తెలంగాణ సెంటిమెంటును పండించి అనూహ్యంగా టిఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చింది.కానీ రెండవసారి ప్రభుత్వంలో ఉద్యమకారుల ఊసేలేకుండాపోయింది. తద్వారా సగటుప్రజలకు పాలకులు దూరమయ్యారు. నియామకాలు, ఉద్యోగులు, నిరుద్యోగుల విషయంలో ప్రభుత్వ అసమర్థత కొట్టొచ్చినట్టు అగుపడింది.పాలనమీద వ్యతిరేకత పెరిగింది. ప్రభుత్వ నిర్బంధాలను అధిగమించి తెలంగాణ సమాజం పోరాటాలు చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. టిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుమూడేళ్లకే మేడిగడ్డవద్ద కుంగిపోయింది. కార్పొరేట్ వైద్యం మొత్తాన్ని కబళించేస్తాం అన్నారు. కానీ కనీసం ప్రభుత్వ పాఠశాలలలో టాయిలెట్స్‌లేని పరిస్థితిని చూశాం. కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య అన్నారు. కానీ గల్లీకి ఒక బెల్టుషాపుల పేరుతో మద్యం మాత్రం ఏరులైపారింది. ఉద్యోగాలు లేక, ఉద్యోగాల పేపర్లు లీక్ అయి,యూనివర్సిటీలలో భర్తీలేక నిరుద్యోగుల అవస్థలు అనంతం. ఉద్యమంలో చెప్పినట్లు దళిత ముఖ్యమంత్రి లేరు. అలాగే బిసి,ఎస్సీ,ఎస్టీ వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాల్సిన చోట దళితబంధు, బర్లు, గొర్లు, చేపలు, భవనాలు అంటూ ఏమరుస్తూ ఉద్యమ పార్టీ కాస్త కుటుంబ పార్టీగా మారిపోయి తీవ్రమైన వ్యతిరేకతతో అధికారం కోల్పోయి ఈ ఎన్నికల్లో 39స్థానాలు మాత్రమే గెలవగలిగింది. రాష్ట్రం ఏర్పడిన దశాబ్దకాలంపాటు అధికారంలో ఉన్న టిఆర్‌ఎస్ పాలన మీద ప్రజల పక్షం నుండి కొట్లాడిన ప్రధాన పార్టీలుగా కాంగ్రెస్, బిజెపిలు ప్రజల్లోకి వెళ్లాయి. అయితేమొదట్లో రెండుదఫాలుగా కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేలు గెలవడం తరువాత టిఆర్‌ఎస్ పార్టీలోకి పోవడంతో కాంగ్రెస్ పార్టీబలహీనపడింది. రేవంత్‌రెడ్డి పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికవడం, బట్టి విక్రమార్క సిఎల్పీ నేతగా పాదయాత్రలు చేయడం పార్టీకి కలిసివచ్చిన అంశాలు. అలాగే 2019 పార్లమెంటు ఎన్నికలలో బిజెపిపార్టీ నాలుగు సీట్లు గెలవడం, బండి సంజయ్ అధ్యక్షుడు అయినా తరువాత జిహెచ్‌ఎంసి ఎన్నికలు, దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో విజయం సాధించడం, అలాగే సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రలతో గ్రామీణ ప్రాంతాలకు పార్టీని విస్తరించడంతో తెలంగాణలో టిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయ పార్టీగా బిజెపి అని ప్రజల్లోకి బాగాపోయింది. కానీ అది కుదరలేదు. తరువాత సమయంలో కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడంతో అదే జోరు తెలంగాణలో కూడా ఉంటదని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భావించారు. ఈ రెండు విషయాలు ప్రజల్లోకి పోయిన సందర్భంలో బిజెపి పార్టీలోని నాయకుల మధ్య విభేదాలను పరిష్కరించే ప్రయత్నంలో భాగంగా బండి సంజయ్ అధ్యక్ష పదవినుండి తప్పించి కేంద్ర నాయకత్వం వ్యూహాత్మక తప్పిదం చేసింది. కిషన్‌రెడ్డి బిజెపిపార్టీ అధ్యక్షుడు అయ్యాక పరిస్థితిని అంచనా వేయడంలో వైఫల్యం అయ్యారు. చివరికి కేంద్ర నాయకత్వం కళ్లుతెరిచి పార్టీ శ్రేణులు పూర్తిగా నిరుత్సాహంలోకి వెళ్లకుండా ఉండేందుకు ఎన్నికల సమయంలో వ్యూహాత్మకంగా ఎన్నికల్లో గెలిస్తే బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని, ఎస్సీ వర్గీకరణకుమద్దతు ఇస్తూ మాదిగ విశ్వరూప మహాసభకు ప్రధానిరావడం లాంటివి జరిగినా కూడా అప్పటికే జరగాల్సిన నష్టంజరిగిపోయి చివరికి ఎన్నికల్లో 8స్థానాల్లో మాత్రమేగెలిచింది. కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడంతో దానిప్రభావం తెలంగాణలో ఉంటుంది కాబట్టిఇక్కడ కాంగ్రెస్ గెలవకుండా బిఆర్‌ఎస్,బిజెపి పార్టీలు ఒక్కటయ్యాయి. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దశాబ్ద కాలం తరువాత ఇప్పుడు తెలంగాణ ఇచ్చినపార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ ఈ కొత్త ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. అందులో ఒకటి బిఆర్‌ఎస్ పార్టీకి పదేళ్లు ప్రతిపక్షం లేకుండా పాలనకొనసాగింది. కానీ ఇప్పుడు అలా కాదు.బలమైన ప్రతిపక్షం స్థానంలో బిఆర్‌ఎస్ నుండి కెసిఆర్, కెటిఆర్‌లను ఎదుర్కోవల్సి ఉంటుంది. బిఆర్‌ఎస్ పార్టీ చేసిన తప్పులను సరిచేస్తూ,ఉద్యమ ఆకాంక్షలైన నీళ్లు,నిధులు,నిరుద్యోగ, ఉద్యోగ సమస్యలు, విద్య,వైద్యరంగాల పటిష్టత, రైతాంగ సమస్యలు పరిష్కరిస్తూ అన్నిరంగాలను అభివృద్ధి చేస్తూ, గ్రామాల్లో మద్యం మాత్రం ఏరులైపారకుండా బెల్టుషాపుల తొలగింపు చేయాలి.కొత్త రాష్ట్రంలో కొత్తరకం, కొత్తతరం పాలనతో సబ్బండ వర్గాల ప్రజలకు రాజ్యాధికారం ఇవ్వడంలో కాంగ్రెస్‌పార్టీ కృషి చేయాలి. •

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com




## పవార్ మనవడి సంస్థలో ఇడి సోదాలు

**ముంబయి,జనవరి 5:** మనీ లాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో ఎన్సీపీ అధినేత శరద్ పవార్ మనవడికి చెందిన సంస్థలో శుక్రవారం ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహించింది. పవార్ మనవడు రోహిత్ పవార్‌కు చెందిన బారామతి ఆగ్రో,అనుబంధ సంస్థల్లో తనిఖీలు జరిగాయి.మహారాష్ట్ర స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకు కుంభకోణంలో మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా భారామతి, పుణె, ఔరంగాబాద్, అమరావతితో సహా దాదాపు ఆరు ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగాయి.రోహిత్ పవార్.. శరద్ పవార్ సోదరుడి మనవడు.మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు పలు ఇడీ సమన్లు జారీ అవుతున్న నేపథ్యంలో శరద్ పవార్ ఆయనకు మద్దతు పలికారు.విపక్షాలను అణచివేసేందుకు దర్యాప్తు సంస్థలను భాజీపా దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు.అప్ అధినేతను ప్రజలు ఓటేసి ఎన్నుకున్నారన్నారు. ఇప్పటికే ఆప్‌నేతలు జైల్లో ఉన్నారని, కేజ్రీవాల్‌ను కూడా అరెస్టు చేసేందుకు చర్యలు ప్రారంభించారని దుయ్యబట్టారు. బీజేపీ హిట్లరా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాలిఫోర్నియాలో హిందూ ఆలయంపై దాడి

**వాషింగ్టన్, జనవరి 5:**కాలిఫోర్నియా హేవార్డ్‌లోని హిందూ ఆలయంపై దాడి జరిగింది. స్థానిక షేరావలి (దుర్గాదేవి) ఆలయంపై కొందరు దుండగులు, ఖలిస్థానీకి మద్దతుగా, భారత్‌కు వ్యతిరేకంగా రాతలురాశాలు. ఈ విషయాన్ని ది హిందూ అమెరికన్ ఫెడరేషన్ (హెచ్ఎఎఫ్) 'ఎక్స్'లో పేర్కొంది. బే ఏరియాలోని మరో హిందూ ఆలయంపై ఖలిస్థానీ మద్దతు రాతలు




రాశాలు. హేవార్డ్‌లోని ది విజయస్ షేరావలి ఆలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రెండు వారాల క్రితం స్వామి నారాయణ్ ఆలయపంఐ దాడి, వారం క్రితం శివ్‌దుర్గ ఆలయంలో దొంగతనం తర్వాత ఇప్పుడీ ఘటన చోటు చేసుకొంది. ఆలయ పెద్దలతో, స్థానిక పోలీసులతో హెచ్ఎఎఫ్ టచ్‌లో ఉంది' అని పేర్కొంది. ఖలిస్థానీల నుంచి ముప్పు పెరుగుతుండడంతో సెక్యూరిటీ కెమెరాలు, అలారమ్ బెల్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని హెచ్ఎఎఫ్ పేర్కొంది. అమెరికాలోని ఆలయ పెద్దలు హిందూ అమెరికన్ టెంపుల్ సేఫ్టీ గైడ్‌ను చూడాలని సూచించింది. అక్టోబర్‌లో కాలిఫోర్నియాలోని శాక్రమెంటో నగరం పార్క్‌వే ప్రాంతంలో ఉన్న ఓం రాధా కృష్ణా మందిరంలో హుండీ చోరీకి గురైంది. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, ఆరుగురు దుండగులు చోరీకి పాల్పడినట్లు గుర్తించారు.



## మావోరి తెగ భాషలో ప్రసంగించి అదరగొట్టిన మహిళా ఎంపి


**వెల్లింగ్టన్, జనవరి 5:** న్యూజిలాండ్‌లో మావోరి తెగకు చెందిన 21 ఏళ్ల మహిళా ఎంపి హనా రాహితి మైపి క్లార్క్ తొలిసారి ఇటీవల పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. 170 యేళ్ల న్యూజిలాండ్ పార్లమెంట్ చరిత్రలో అతిపిన్న వయసులో ఎంపికైన నేతగా ఆమె రికార్డు క్రియేట్ చేశారు. గత యేడాది అక్టోబరులో జరిగిన ఎన్నికల్లో ఆమె పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. హౌరకి వైకాటో స్థానం నుంచి ఆమె గెలుపొందారు. న్యూజిలాండ్ స్థానిక తెగ మావోరిల గురించి మైపిక్లార్క్ చాన్నాళ్ల నుంచి పోరాటం చేస్తున్నారు. అయితే పార్లమెంట్‌లో తొలి ప్రసంగం చేసిన మైపిక్లార్క్ మావోరి భాషలో మాట్లాడారు. భావోద్వేగానికి లోనైన ఆమె చాలలా ఆవేశపూరితంగా మావోరి స్వరాన్ని వినిపించారు. మీ కోసం చస్తా.. కానీ మీ కోసం కూడా జీవిస్తాను అని ఆమె తన ప్రసంగంలో పేర్కొన్నారు. మావోరిలో తమ భాషలో మాట్లాడుతుంటే ఎలాంటి సంకేతాలు ఇస్తారో.. అలా ఆమె పార్లమెంట్‌లో మాట్లాడుతూ అందర్నీ ఆకర్షించారు. అక్లాండ్, హామిల్టన్ మధ్య ఉన్న చిన్న పట్టణం హాంట్లే ఆమె సొంత ఊరు. అక్కడ మావోరి కమ్యూనిటీ గార్డెన్ నడిపిస్తోంది. మొక్కల పెంపకంపై చిన్నారులను ఆమె ఎడ్యుకేట్ చేస్తోంది. చంద్రమానం క్యాలెండర్ ప్రకారం మావోరిలు గార్డెనింగ్ చేస్తుంటారు. మావోరి తెగ ప్రజల స్వరాన్ని పట్టించుకోవాలని ఆమె తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# జైల్లోని తమిళనాడు మంత్రికి సుప్రీంలో ఊరట



**న్యూఢిల్లీ,జనవరి 5:** మనీలాండరింగ్ కేసుతో ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసిన తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీకి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. బాలాజీని మంత్రి పదవి నుంచి తప్పించాలంటూ ఓ సామాజిక కార్యకర్త దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం శుక్రవారం కొట్టివేసింది. తమిళనాడు ముఖ్యమంత్రి అనుమతి లేకుండా రాష్ట్ర కేబినెట్ నుంచి తొలగించడం కుదరదని కోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. పోర్ట్‌ఫోలియో లేని బాలాజీని మంత్రిగా కొనసాగించాలా వద్దా అనేది ముఖ్యమంత్రే నిర్ణయం స్టాలిన్ చెబుతా ఇంతకు ముందు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం సమర్థించింది. ఒక మంత్రిని తొలగించే అధికారం గవర్నర్‌కు ఉందా?లేదా? అనే విషయాన్ని హైకోర్టు పరిగణలోకి తీసుకుంటుంది. అంతే గానీ సంబంధిత వ్యక్తిగా కొనసాగాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకునే బాధ్యతను ముఖ్యమంత్రికి వదిలివేస్తుంది అని జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకాతో కూడిన ఏకసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. మద్రాస్ హైకోర్టు అభిప్రాయంతో ఏకీభవిస్తున్నామని అత్యున్నత ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపింది. గతంలో మద్రాస్ హైకోర్టు తీర్పును సామాజిక కార్యకర్త ఎంఎల్ రవి సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. మనీలాండరింగ్ కేసులో బాలాజీని దర్యాప్తు సంస్థ ఇడి అరెస్టు చేసినప్పటికీ.. ఆయన తమిళనాడు ప్రభుత్వంలో పోర్ట్‌ఫోలియోలేని మంత్రిగా కొనసాగడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. ప్రజా ప్రాతినిధ్య చట్టం కూడా క్రిమినల్ ప్రాసిక్యూషన్ పెండింగ్‌లో ఉన్న వ్యక్తిని మంత్రి పదవిని నిర్వహించకుండా నిరోధించలేదని, కేవలం అతడు దోషిగా తేలితే మాత్రమే ఆ పదవికి అనర్హుడిగా గుర్తిస్తారని కోర్టు ప్రస్తావించింది. ఎంఎల్‌రవి పిటిషన్‌ను తోసిపుచ్చింది. కాగా మనీ లాండరింగ్ కేసులో సెంథిల్ బాలాజీని ఇడి అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. అయితే ఆయన అనారోగ్యం కారణం పదేపదే మంత్రి సెంథిల్ బాలాజీని బెయిల్‌పై బయటకు తీసుకొచ్చేందుకు న్యాయవాదులు తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. హైకోర్టు, సుప్రీం కోర్టులోనూ సెంథిల్‌కు బెయిల్ దక్కలేదు.

# అంతరిక్షంలో పిఒఇఎం-3 పనితీరును పరీక్షించిన ఇస్రో



అంతరిక్షంలో కృత్రిమ కక్ష్య కోసం ప్రయోగించిన పిఓఇఎం3

**శ్రీహరికోట (తడ), జనవరి 5 ప్రభాతవార్త:** ఈ నెల 1న శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్‌వి సి-58 రాకెట్ ద్వారా ప్రయోగించిన ఉపగ్రహాల శ్రేణి అక్కడ కృత్రిమ కక్ష్య ఏర్పాటు చేసుకున్న వైనాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు పరీక్షించారు. ఈ మేరకు శుక్రవారం ఇస్రో ఒక ప్రకటన చేసింది. ఎక్స్‌పో శాట్ ఉపగ్రహంతో పాటు మరో తొమ్మిది మినీ పేలోడ్లను ఆ రాకెట్ ద్వారా ప్రయోగించారు. రాకెట్ శీర్ష భాగంలోని నాలుగో దశలో ఉన్న ద్రవ ఇంధనాన్ని మండిస్తూ ఈ దశను కిందికి దించారు. ఇక్కడ కక్ష్య వేదిక, ఇతర సాంకేతిక అంశాలను ద్రవ ఇంధనం ఎంత మిగిలి ఉందన్న దానిని కూడా శాస్త్రవేత్తలు పరీక్షించారు. ఫ్యూయల్ సెల్ ఫ్లైట్ సామర్థ్యంతో మిషన్లను శక్తివంతం చేయడం, నీటిని మాత్రమే విడుదల చేయడం ఈ ఇంధన ఘట్టాలు అంతరిక్ష ఆవాసాలలో భవిష్యత్‌లో విద్యుత్ ఉత్పత్తికి గల అవకాశాలను కూడా పరిశీలించారు. పిఓఇఎం3 ప్లాట్‌ఫారంపై అయాన్ సెల్స్ యొక్క పరికరాన్ని ఇస్రో విజయవంతంగా ప్రదర్శించింది.

బ్యాటరీ మార్స్ పొదుపుతో సెల్‌లు భవిష్యత్‌లో స్పేస్ మరియు గ్రౌండ్ అప్లికేషన్లను తేలికగా మరింత సమర్ధవంతంగా చేయడానికి అనుసంధానం చేశారు. మొత్తంమీద అంతరిక్షంలో కూడా ఇస్రో సామర్థ్యం ఈ విధంగా కృత్రిమ స్టేషన్ల వంటివి ఏర్పాటు చేసుకుని అక్కడి నుంచి పరిశోధనలు చేయడానికి అవకాశాలకు మరింత దగ్గరైంది.

# ఖతర్‌లో భారతీయులకు జైలుశిక్ష: అప్పీలుకు 60 రోజుల గడువు




**ఖతర్, జనవరి 5:** ఖతర్‌లో గూఢచర్యం ఆరోపణలపై అరెస్టైన 8మంది భారత నేవీ మాజీ ఉద్యోగులకు మరింత ఊరట లభించింది. వీరికి విధించిన మరణశిక్షను ఇప్పటికే న్యాయస్థానం జైలు శిక్షగా మార్చింది. తాజాగా దీనిపై కూడా అప్పీలు చేసుకోవడానికి 60 రోజుల వ్యవధిని ఇచ్చినట్లు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడించారు. 'ఎనిమిది మంది భారతీయుల పిటిషన్‌పై డిసెంబరు 28న అక్కడి కోర్ట్ ఆఫ్ అప్పీల్ తీర్పునిచ్చింది. వారి మరణశిక్ష రద్దు చేసి జైలు శిక్షగా మార్చింది. మా న్యాయ బృందానికి తీర్పు కాపీ అందింది. మరణశిక్షను రద్దు చేసిన విషయాన్ని మాత్రం నేను కచ్చితంగా చెప్పగలను. మిగిలిన అంశాలు రహస్యం. ఈ సందర్భంగా కోర్టు భారత న్యాయ సహాయ బృందాలకు 60 రోజుల గడువు ఇచ్చింది. ఈ లోగా జైలు శిక్షపై కూడా అప్పీలు చేసుకోవచ్చని పేర్కొంది. ఈ అప్పీలు ఖతర్ అత్యున్నత న్యాయస్థానం ఎదుట విచారణకు వస్తుంది' అని వివరించారు. ఇక మరణశిక్ష రద్దు చేసిన నాటి నుంచి ఈ 60 రోజుల గడువు మొదలైందని పేర్కొన్నారు. 8 మంది భారత నౌకాదళ మాజీ సిబ్బందిని 2022లో ఖతర్ అధికారులు అదుపులోకి తీసుకొన్నారు. వారిలో కెప్టెన్లు సౌరభ్ వశిష్ఠ్, నవతేజ్ గిల్, కమాండర్లు బీరేంద్ర కుమార్ వర్మ, పూర్ణేందు తివారీ, సుగుణాకర్ పాకాల, సంజీవ్ గుప్తా, అమిత్ నాగ్‌పాల్, సెయిలర్ రాగేశ్ ఉన్నారు. వీరిలో సుగుణాకర్ విశాఖ వాసి. వీరిపై గూఢచర్యం ఆరోపణలున్నాయని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. దాదాపు రెండు నెలల తర్వాత అతికష్టం మీద భారత దౌత్య సిబ్బందితో కలిసే అవకాశం వీరికి కల్పించారు. 2023 మార్చి దాకా వారిపై నేరాభియోగాలనూ వెల్లడించలేదు. అక్కడి ప్రాథమిక కోర్టు రెండు, మూడుసార్లు మాత్రమే విచారణ జరిపింది. వారిపై ఉన్న అభియోగాలతో ఏకీభవిస్తూ మరణశిక్షను ఖరారు చేసింది. ఈ కేసు వివరాలపై ఇటు మన విదేశాంగ శాఖ, అటు ఖతర్ ప్రభుత్వం మౌనం వహించాయి. మరోవైపు భారత్ దౌత్య, న్యాయ మార్గాల్లో తీవ్రంగా ప్రయత్నించి కొంత సఫలీకృతమైంది. గల్ఫ్ దేశమైన ఖతర్‌లో లక్షల సంఖ్యలో భారతీయులు వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్నారు. భారత్ పెద్ద ఎత్తున ఎల్ఎన్‌జిని అక్కడి నుంచే దిగుమతి చేసుకుంటోంది. దోహాకు గణనీయంగా ఎగుమతులు చేసే దేశాల్లో భారత్ ఒకటి. ఉగ్రవాదానికి ఊతమిస్తోందనే ఆరోపణలపై గతంలో సౌదీ, యుఎఇ, బహ్రెయిన్, ఈజిప్ట్ దేశాలు ఖతర్‌కు దారితీసే జల, వాయు, భూమార్గాలను దిగ్బంధించాయి. ఆ కష్ట సమయంలో కూడా మనదేశం నిర్మాణ సామగ్రి, ఆహార సరఫరాలో దోహాకు లోటు చేయలేదు. ఇరుదేశాల మధ్య రక్షణ సహకార రంగ ఒప్పందాలున్నాయి.

# అగ్రరాజ్య హెచ్చరికలు బేఖాతరు.. ఎర్రసముద్రంలో ఆగని హౌతీ దాడులు



**వాషింగ్టన్, జనవరి 5:** అగ్రరాజ్యం అమెరికా సహా 12 దేశాలు చేసిన హెచ్చరికలను హౌతీ రెబల్స్ బేఖాతరు చేశారు. ఎర్రసముద్రంలో ఉద్రిక్తతలను మరింత పెంచే దుందుడుకు చర్యలకు పాల్పడ్డారు. పేలుడు పదార్థాలతో కూడిన ఓ డ్రోన్ బోట్‌ను పేల్చివేశారు. ఈ ఘటనలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదు. ఎర్రసముద్రంలో సరకు రవాణా నౌకలపై దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హౌతీ రెబల్స్‌కు అమెరికా సహా 12 దేశాలు బుధవారమే హెచ్చరికలు జారీచేశాయి. ఈ అక్రమ దాడులకు వెంటనే ముగింపు పలకాలని సూచించాయి. ఒక ప్రకటన విడుదల చేశాయి. ఈ ప్రకటనపై బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, జపాన్ తదితర దేశాలు సంతకాలు చేశాయి. ఇది జరిగిన ఒక రోజు వ్యవధిలోనే హౌతీలు మరో దాడికి పాల్పడడం విశేషం. సముద్రంలో దాదాపు 80 కిలోమీటర్ల లోపలికి చొచ్చుకెళ్లి, నౌకల రవాణాతో రద్దీగా ఉండే ప్రాంతంలో గురువారం డ్రోన్ బోట్ పేలిపోయిందని పశ్చిమాసియాలో అమెరికా నావికాదళాలకు నేతృత్వం వహిస్తున్న వైస్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ తెలిపారు. ఆ సమయంలో కొన్ని మైళ్ల దూరంలో వాణిజ్య, అమెరికా నేవీకి చెందిన నౌకలు ఉన్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు హౌతీలు ఎర్రసముద్రంలో 25 దాడులకు పాల్పడ్డట్లు కూపర్ వెల్లడించారు. దీంతో నౌకలకు రక్షణగా గత నెల అమెరికా సహా మరికొన్ని దేశాలు కలిసి ఆపరేషన్ 'ప్రాస్పెరిటీ గార్డియన్' చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం దీంట్లో 22 దేశాలు భాగస్వామ్యమైనట్లు తెలిపారు. రెండు క్రూజ్ క్షిపణులు, ఆరు 'యాంటీ-షిప్ బాలిస్టిక్ క్షిపణులు', 11 డ్రోన్లను కూల్చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతానికైతే యెమెన్‌లోని హౌతీ స్థావరాలపై దాడి చేసే ఉద్దేశం లేదని చెప్పారు. ఆపరేషన్ ప్రాస్పెరిటీ కేవలం రక్షణాత్మక చర్యల కోసమే ఏర్పాటైందని వివరించారు. మరోవైపు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో అమెరికా ప్రతినిధి మాట్లాడుతూ ఎర్రసముద్రంలో హౌతీల దాడులు తీవ్ర దశకు చేరుకున్నట్లు తాము భావిస్తున్నామని తెలిపారు. యెమెన్‌లో అత్యధిక భూభాగంపై పట్టున్న హౌతీలు 2023 నవంబరు 19 నుంచి ఎర్ర సముద్రంలో దాడులకు పాల్పడుతున్న విషయం విదితమే. గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యను నిరసిస్తూ వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీంతో పలు నౌకలు తమ మార్గాలను మార్చుకున్నాయి. ఫలితంగా రవాణా ఖర్చులు భారమవుతున్నాయి.

# సిజెఐ ముందు రెండు విస్కీ బాటిళ్లు..



**న్యూఢిల్లీ, జనవరి 5:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ ముందు రెండు విస్కీ బాటిల్స్ ఉంచారు. ఇది చూసిన ఆయన గట్టిగా నవ్వారు. ఈ బాటిల్స్ మీరు తెచ్చారా? అని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహ్తగిని ప్రశ్నించారు. రెండు మద్యం కంపెనీల మధ్య ట్రేడ్‌మార్క్ ఉల్లంఘన వివాదానికి సంబంధించిన కేసు విచారణ సందర్భంగా ఈ సంఘటన జరిగింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన జెకె ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ 'లండన్ ప్రైడ్' పేరుతో మద్యం తయారు చేస్తోంది. అయితే తమ కంపెనీ 'బ్లెండర్స్ ప్రైడ్' ట్రేడ్‌మార్క్ 'ఇంపీరియల్ బ్లూ' బాటిల్ రూపాన్ని జెకె ఎంటర్‌ప్రైజెస్‌పై తాత్కాలికంగా నిషేధం విధించాలని మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించగా ఆ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. కాగా, మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాలపై పెర్నోడ్ కంపెనీ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. సిజెఐ చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం దీనిపై శుక్రవారం విచారణ జరిపింది. రెండు ఉత్పత్తులను కోర్టులోకి తీసుకురావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహ్తగీ, ధర్మాసన్నా అభ్యర్థించారు. అనంతరం రెండు మద్యం బాటిళ్లను తన టేబుల్‌పై ఉంచి వాదనలు వినిపించారు. మరోవైపు సుప్రీం కోర్టులో రెండు విస్కీబాటిల్స్ చూసిన సిజెఐ చంద్రచూడ్ బిగ్గరగా నవ్వారు. 'ఈ సీసాలు మీతోపాటు తీసుకు వచ్చారా?' అని సీనియర్ న్యాయ వాది ముకుల్‌ను అడిగారు. అవునని బదులిచ్చిన ఆయన రెండు ఉత్పత్తుల మధ్య సారూప్యతను చూపించడానికి వాటిని తెచ్చినట్లు చెప్పారు.ఈ కేసులో ట్రేడ్ మార్క్ ఉల్లంఘన ఎలా జరిగిందో అన్నది ఆయన వివరించారు. దీంతో గతంలో ఇలాంటి తరహా కేసువిచారణ గురించి సిజెఐ చంద్రచూడ్ ప్రస్తావించారు.

కాగా, వాదనల తర్వాత మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం స్టే విధించింది. ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. అనంతరం ఈ బాటిల్స్ తీసుకెళతారా? అని సీనియర్ న్యాయవాది ముకుల్ సరదాగా అడిగారు. దీనికి ఆయన నవ్వుతూ 'ఎస్ ప్లీజ్' అని అన్నారు.

## రోజుకో మలుపు తిరుగుతున్న డికె శివకుమార్ సిబిఐ కేసు



**బెంగళూరు, జనవరి 5:** కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ అక్రమాస్తుల కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. కేసువిచారణ కోసం గత బిజెపి ప్రభుత్వం హయాంలో సిబిఐకి ఇచ్చిన సమ్మతిని సిఎం సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికే ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. ఇలా ఉపసంహరించుకోవడం చెల్లదని సిబిఐ తాజాగా హై హైకోర్టును ఆశ్రయిం చింది. దీంతో ఈ కేసు వ్యవహారం మరింత రసకందాయకంలో పడింది. సిబిఐ వేసిన పిటిషన్లపై హైకోర్టు విచారించనుంది. ఈ విచా రణలో కోర్టు తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెల కొంది. దీనిపై స్పందించిన డిప్యూటీ సిఎం డికె సిబిఐకి హైకోర్టులో తమ ప్రభుత్వం సరైన సమాధానం ఇస్తుందని తెలిపారు. కాగా డికె శివకుమార్ అక్రమాస్తుల కేసులో సిద్ధరామయ్య ప్రభుత్వం సమ్మతి ఉపసంహరించుకోవడంఅనైతికం అని ప్రతిపక్ష బిజెపి, జెడిఎస్‌లు దుమ్మెత్తి పోస్తున్నాయి. అడ్వకేట్ జనరల్ అభిప్రాయం రాకముందే డికె శివకుమార్ కేసువిచారణ కోసం గత బిజెపి ప్రభు త్వం సమ్మతిఇచ్చిందని, ఇదిచెల్లనందునే తాము సమ్మతి ఉపసంహరించుకున్నామనిసిద్ధరామయ్య సమర్ధించుకుంటున్నారు.



## రాజస్థాన్ సిఎంకు ఎనిమిది మంత్రిత్వశాఖలు డిప్యూటీలకు సైతం కేబినెట్‌లో సింహభాగమే

**జైపూర్, జనవరి 5:** రాజస్థాన్ కేబినెట్ విస్తరణ జరిగింది. ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మ ఏకంగా తనవద్ద ఎనిమిది మంత్రిత్వశాఖలను ఎవ్వరికీ కేటాయించకుండా తనవద్దనే ఉంచుకున్నారు. బిజెపి ప్రభుత్వం ఏర్పాటయిన 15రోజుల తర్వాత కేబినెట్ విస్తరణ జరిగింది. హోంమంత్రిత్వశాఖతో సహా ఎనిమిదిశాఖలు ఇంకా ఎవ్వరికీ కేటాయించలేదు. ఎక్కువమంది నాయకులు మొదటిసారి మంత్రిపదవులు అలంకరించారు. పోర్టుఫోలియోలు కూడా ప్రకటించారు. డిప్యూటి ముఖ్యమంత్రి దియా కుమారికి ఆర్థికశాఖ, పర్యాటక, ప్రజాపనుల శాఖను కేటాయించారు.జైపూర్ పూర్వపు రాజవంశానికి చెందిన ఆమె మంత్రివర్గంలో కీలకశాఖలు చేజిక్కించుకున్నారు. మరో డిప్యూటి ప్రేమ్‌చంద్ భైర్వాకు ఆరుశాఖలు కేటాయించారు. విద్యాశాఖ, రవాణాశాఖ, ఆయుర్వేదం కూడా వీటిలో ఉన్నాయి. కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే అయిన రాజ్యవర్ధన్ రాథోర్‌కు పరిశ్రమలు ఇచ్చారు. గజేంద్రసింగ్ ఇంసార్‌కు ఆరోగ్యశాఖను ఇచ్చారు. కోటనుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన మదన్ దిలావర్‌కు విద్యాశాఖను కేటాయించారు. దిలావర్ ఎక్కువగా ఆర్ఎస్ఎస్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు.

## దక్షిణ కొరియా ద్వీపం దిశగా కిమ్ దళాల భారీ కాల్పులు!

**ప్యాంగ్యాంగ్, జనవరి 5:** ఉత్తర కొరియా భారీ కవ్వింపు చర్యకు పాల్పడింది. ఈ సారి ఏకంగా దక్షిణ కొరియా ద్వీపమైన యొన్పియోంగ్‌పై వందల సంఖ్య శతఘ్ని గుండ్లను పేల్చింది. ఈ విషయాన్ని దక్షిణకొరియా సైనిక వర్గాలు ధ్రువీకరించాయి. ఆ ద్వీపంలోని ప్రజలు తక్షణమే ఖాళీ చేయాలని హెచ్చరికలు జారీచేశాయి. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల మధ్యలో ఉత్తర కొరియా దాదాపు 20 శతఘ్ని గుండ్లను ఈ ద్వీపం దిశగా పేల్చింది. కాకపోతే, అవి దక్షిణ కొరియా భూభాగానికి చేరలేదు. మధ్యలోనే సముద్రంలోని బఫర్ జోన్‌లో పడిపోయాయి. దీనిపై దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్స్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు తమ దేశ పౌరులు, సైనిక సిబ్బందికి ఎటువంటి హానీ జరగలేదన్నారు. ఉత్తరకొరియా చర్యలు ఈ ప్రాంతంలో శాంతి సుస్థిరతకు ముప్పుగా మారాయన్నారు. 2010లో ఉత్తరకొరియా ఈ ద్వీపంపై జరిపిన కాల్పుల్లో నలుగురు చనిపోయారు. అంతేకాకుండా గత రెండేళ్లుగా వరుసగా క్షిపణి పరీక్షలు చేస్తూ సియోల్‌ను కవ్విస్తోంది. వీటిల్లో కొన్నింటి శకలాలు దక్షిణకొరియా సముద్ర జలాల్లో పడ్డాయి. అమెరికా, దక్షిణ కొరియా దేశాలు కవ్విస్తే, వాటిని నాశనం చేయడానికి సిద్ధంగా ఉండాలని నూతన సంవత్సరం సందర్భంగా ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్న ఇటీవలే సైన్యానికి పిలుపునిచ్చారు. ఇక నుంచి దక్షిణకొరియాతో ఎటువంటి సయోధ్య, పునరేకీకరణ ప్రయత్నాలు ఉండవని తేల్చేశారు. ముఖ్యంగా అమెరికా వైపు నుంచి వచ్చే ముప్పును కాచుకొని ఉండాలని ఆయన సూచించారు. వాషింగ్టన్, సియోల్ సైనిక ఘర్షణకు ప్రయత్నిస్తే, మా వద్ద ఉన్న అణ్వాయుధాలు కూడా వాడడానికి వెనుకాడ బోమని హెచ్చరించారు.

ఇది జరిగిన కొన్ని రోజుల్లోనే కిమ్ చిన్న కుమార్తె తదుపరి వారసురాలిగా నియమితులయ్యే అవకాశముందని దక్షిణ కొరియా నిఘా సంస్థ వెల్లడించింది.




## కుప్పకూలిన అమెరికా వాయుసేన విమానం

**వాషింగ్‌టన్,జనవరి 5:** అమెరికా వాయుసేనకు చెందిన యుద్ధవిమానం కుప్పకూలింది. శిక్షణ కార్యకలాపాల సమయంలో దక్షిణ డకోటాలోని ఎల్స్‌వర్త్ వాయుసేన స్థావరం సమీపంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. బాంబర్‌పై నియంత్రణ కోల్పోవడంతో అప్పటికే నలుగురు సిబ్బంది సురక్షితంగా బయటకు వచ్చేశారు. ప్రమాదానికి గల కారణాలు తెలియ రాలేదు. ఆ సమయంలో దట్టమన పొగమంచు ఉంది.ఈ ఘటనలపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించినట్లు సమాచారం. అమెరికా వాయుసేనకు చెందిన ఏకైక సూపర్ సానిక్ బాంబర్ 1985లో దీన్ని ప్రవేశపెట్టారు. ప్రస్తుతం 40వరకు వినియోగంలో ఉన్నట్లు సమాచారం.

ఇటీవల అనేక భద్రతా సమస్య కారణంగా ఈ యుద్ధ విమానాల కార్యకలాపాలను పలుమార్లు నిలిపివేశారు.మరోవైపు అమెరికా సైనిక విమానాలు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాయి. గతేడాది నవంబరులో ఓస్ప్రే విమానం జపాన్ తీరంలో కూలింది.ఎనిమిది మంది మంది మృతి చెందారు. అంతకు ముందు ఆగస్టులో ఒకే వారంలో రెండు వేర్వేరు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.మొత్తం నలుగురు మరణించారు.

## 15 మంది భారతీయులున్న మరో నౌక హైజాక్

**న్యూఢిల్లీ,జనవరి 5:** హిందూ మహాసముద్రంలో మరో నౌక హైజాక్‌కు గురైంది. సోమాలియ తీరంలో ఈ ఘటన చోటుచేసుకుంది.లైబీరియా జెండాతో ఉన్న ఈ నౌకలో దాదాపు 15 మంది భారతీయ సిబ్బంది ఉన్నట్లు అధికారులను వార్తలు వెలువడ్డాయి. ఈ ఘటన గురించి సమాచారం అందిన వెంటనే భారత నౌకాదళం స్పందించింది.ఈ హైజాకింగ్ గురించి యూకే మారిటైమ్ ఏజెన్సీకి నౌక సందేశం పంపింది. గుర్తుతెలియని సాయుధులు నౌకలోకి అక్రమంగా ప్రవేశించారని అందులో పేర్కొంది. వెంటనే స్పందించిన భారత నౌకాదళం నౌక గమనాన్ని సునిశితంగా పరిశీలిస్తోంది. సముద్ర తీర గస్తీ కోసం కేటాయించిన ఐఎస్ఎస్ చైన్నైను రంగంలోకి దించింది. దీంతోపాటు ఎయిర్‌క్రాఫ్ట్‌ను పంపింది. ప్రస్తుతం నౌకలోని సిబ్బందితో కమ్యూనికేషన్ ఏర్పడిందని అధికారులు తెలిపారు. వారు సురక్షితంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వేళ ఎర్రసముద్రంలో నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్న విషం తెలిసిందే. ఇటీవల కాలంలో హిందూ మహాసముద్రంలో ఈ ఘటనలు పెరుగుతున్నాయి. కొద్దిరోజుల క్రితం భారత్‌కు వస్తున్న ఓ వాణిజ్య నౌకపై గుజరాత్ తీరంలో డ్రోన్ దాడి జరిగింది. సమాచారం అందుక్ను భారత నేవి. వెంటనే 'ఐసీజీఎస్ విక్రమ్‌ను రంగంలో దించి సహాయక చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ ప్రమాదం నుంచి నౌకలోని 20 మంది భారతీయులు సహా సిబ్బంది అంతా సురక్షితంగా బయటపడ్డారని భారత నౌకదళం వెల్లడించింది.

## రాజ్యసభకు ఆప్ నేత స్వాతి మలివాల్



**న్యూఢిల్లీ,జనవరి 5:** ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్ రాజ్యసభకు వెళ్లనున్నారు. ఆమెను ఎగువ సభకు నామినేట్ చేస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు ఈశాన్య రాష్ట్రం సిక్కింలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాలకు జనవరి 19న ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలకు ముగ్గురు అభ్యర్థులను ఆమ్ ఆద్మీపార్టీ నామి నేట్ చేసింది. ఇందులో ఒకరు ఢిల్లీ మహిళా కమిషనర్ ఛైర్‌పర్సన్ స్వాతి మలావాల్ ఆమెను తమ అభ్యర్థిగా నామినేట్ చేస్తున్నట్లు పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ శుక్రవారం వెల్లడించింది.ఢిల్లీలోని మూడు రాజ్యసభ స్థానాలకు ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు సంజయ్ సింగ్, సుశీల్ కుమార్ గుప్తా. నారాయణ్ దాస్ గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరి ఆరేళ్ల పదవికాలం ఈ నెల 27తో ముగియనుంది. దీంతో వీటికి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ క్రమంలో సంజయ్ సింగ్,నారాయణ్ దాస్ గుప్తాను వరుసగా రెండోసారి నామినేట్ చేస్తున్నట్లు ఆప్ తెలిపింది. ఇక, సుశీల్ కుమార్ గుప్తా.. ఈ ఏడాది చివర్లో జరగబోయే హరియాణా అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి సారించాలని నిర్ణయించుకోవడంతో ఆ స్థానంలో స్వాతి మలివాల్‌ను పార్టీ ఎంపిక చేసింది. ఆమెను రాజ్యసభకు నామినేట్ చేస్తున్నట్లు ప్రకటించింది.సంజయ్ సింగ్ ప్రస్తుతం మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన జైల్లో ఉన్న సంగతి తెలిసిందే. దీంతో తాను రెండోసారి రాజ్యసభకు వెళ్తేందుకు వీలుగా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనామినేషన్ పత్రాలపై సంతకం చేసేందుకు తనను అనుమతించేలా జైలు అధికారులను అదేశించాలని కోరారు. ఇందుకు కోర్టు అంగీకరించింది. ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ జనవరి 2వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది.9వ తేదీలోగా నామి నేషన్ పత్రాలు దాఖలు చేయాలి. ఈ నెల19న ఎన్నికలు జరుగనున్నాయి.



శుక్రవారం జాతీయ పక్షుల దినోత్సవం సందర్భంగా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ

# పర్యావరణ సమతుల్యతలో పక్షుల పాత్ర కీలకం

## మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జనవరి 5, ప్రభావార్త:** పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో పక్షులు పోషించే పాత్ర కీలకమని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జాతీయ పక్షుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం మంత్రి ఆవిష్కరించిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జనవరి 5ను జాతీయ పక్షుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, శిక్షణ, పరిశోధనా సంస్థ పక్షుల జాతులు ఎదుర్కొంటున్న సవాళ్లపై ముఖ్యమైన వాస్తవాలను ప్రస్తావిస్తూ పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంతో పక్షులు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అయితే, పక్షి జాతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ప్రతీ ఒక్కరు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ ఏటా జాతీయ పక్షుల దినోత్సవాన్ని జరుపుకుటుంన్నట్లు ఈ సందర్భంగా మంత్రి సురేఖ వెల్లడించారు.

# మహాలక్ష్మి పథకంతో ఉపాధి కోల్పోయాం

## బస్సుల్లో ఆటో డ్రైవర్ల భిక్షాటన!

**హైదరాబాద్, జనవరి 5, ప్రభావార్త:** తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకంతో ఉపాధి కోల్పోయామని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణవ్యాప్తంగా పలువురు ఆటో డ్రైవర్లు ఆర్టీసీ బస్సుల్లో భిక్షాటన చేసి వినూత్న రీతిలో ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. శుక్రవారం పలువురు ఆటో డ్రైవర్లు రోజుకు రూ.100 కూడా సంపాదించలేక పోతున్నామని వాపోయారు. కుటుంబం గడవాలని ఆటోలు తీసుకుని బతుకుతున్న తమకు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఫ్రీ బస్ ప్రయాణంతో ఉపాధి లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఇల్లు గడవాలంటే చాలా ఇబ్బందిగా మారిందనీ, అందుకే భిక్షాటన చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల ఆవేదనను అర్థం చేసుకోవాలనీ, తమకు జీవనోపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండుగ వస్తున్నప్పటికీ ఆటోవాలాల ఇళ్లల్లో ఆనందం కరువైందనీ, ప్రయాణికులు ఆటోలలో ఎక్కేందుకు మొగ్గు చూపకపోవడంతో రోజువారీ ఆదాయం కోల్పోయామనీ, తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రోజువారీ ఆదాయం పడిపోవడంతో అప్పు తీసుకొచ్చి కొన్న ఆటోలకు నెలవారీ వడ్డీ చెల్లించలేని దుస్థితిలో ఉన్నామనీ, ప్రభుత్వం తమ ఇబ్బందులను గమనించి వెంటనే జీవనోపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## తమ భూములు, ప్లాట్లు కబ్జా చేశారని

# ప్రజాభవన్ ముందు ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు ఆందోళన

## ప్రజావాణి కార్యక్రమంలో మాజీమంత్రి మల్లారెడ్డి బాధితుల ఫిర్యాదు

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో శుక్రవారం ప్రజాభవన్‌కు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. ఈసందర్భంగా వివిధ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందజేయడంతోపాటు ఫిర్యాదులు చేశారు. ఈనేపథ్యంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమసాగర్‌రావు,




మాజీమంత్రి మల్లారెడ్డి బాధితులు ప్రజాభవన్ ముందు ఆందోళనకు దిగారు. వీరు తమ భూములను కబ్జా చేశారని ఆరోపిస్తూ బాధితులు నిరసన చేపట్టారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావునుంచి తమ ప్లాట్లను కాపాడాలంటూ కాప్రా కృష్ణానగర్ ప్లాట్ ఓనర్స్ నిరసన తెలిపారు. సర్వేనెంబర్ 647,1, 648,654 లో భూమిని ఎమ్మెల్యే కబ్జా చేశారంటూ ధర్నాకు దిగారు. సిఎం రేవంత్‌రెడ్డి తమకు న్యాయం చేయాలంటూ ప్లకార్డులన ప్రదర్శించి అనంతరం ప్రజాభవన్‌లోకి వెళ్ళి అధికారులకు వినతిపత్రం అందజేశారు. అలాగే మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి సర్వేనెంబర్ 648,650లో తమ భూములను మల్లారెడ్డి కబ్జాచేశారని ఆరోపిస్తూ సుమారు 200మంది బాధితులు ప్రజావాణి తరలివచ్చారు. శ్రీమల్లికార్జున నగర్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సొసైటీలో తమ భూములను మల్లారెడ్డి కబ్జా చేశారని ఆందోళనకు దిగారు. సిఎం రేవంత్‌రెడ్డి న్యాయం మల్లారెడ్డి నుంచి తమ భూములను కాపాడాలంటూ నినాదాలు చేశారు. కాగా ప్రజావాణిలో తమ సమస్యలు చెప్పుకోవడానికి పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ప్రజావాణి నోడల్ అధికారిగా ఉన్న హరిచందన నల్గొండ కలెక్టర్‌గా బదిలీ అయిన నేపథ్యంలో గతంలో అదిలాబాద్ కలెక్టర్‌గా పనిచేసిన ఐఏఎస్ దివ్వకు బాధ్యతలు అప్పగించారు.

# మేడిగడ్డ భూభౌతికస్థితిపై ఎలక్ట్రికల్ రెసెస్టివ్ టెస్ట్ ప్రారంభం

## లక్ష్మీబ్యారేజ్ పియర్స్ కుంగుబాటుపై డైనాసోర్ కన్సల్టెన్సీకి అప్పగింత

## సుందిళ్లను అధ్యయనం చేయనున్న పార్శిన్

**హైదాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ఇరిగేషన్ పథకంలో భాగమైన మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటు అధ్యయనం చేసేందుకు జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు బ్యారేజి నిర్మాణం జరిగిన భూభౌతిక పరిస్థితిపై ఎలక్ట్రికల్ రెసెస్టివ్ టెస్ట్ నిర్వహించడం మొదలు పెట్టారు. మేడిగడ్డ బ్యారేజి ఏడవ బ్లాక్‌లోని 16నుంచి21వ పియర్స్ వరకు మొదట అధ్యయనం చేస్తారు. ప్రస్తుత సీజన్‌లో వర్షపాతంతో కాలానుగుణంగా వర్షాపాతంలో జరుగుతున్న అంతరాలను కనిష్ఠ-గరిష్ఠ సగటుతో సరిపోల్చడం ద్వారా బ్యారేజ్ నిర్మాణ ప్రాంతం లోని భూభౌగోళిక మరియు వాతావరణ స్వభావాన్ని అంచనే వేసేందుకు ఎలక్ట్రిక్ రెసెస్టివ్ టెస్ట్ (ఇఆర్‌టి) చేస్తున్నారు. నీటిసాంద్రత, లవణీయత పెరిగితే ప్రవాహాన్ని ఎదుర్కొని పటుత్వంతో నిలబడే సామర్థ్యం భూమి పొరల్లో తగ్గుతుంది. ఇసుక దట్టంగా ఉండే చోట తక్కువ లవణీయతతో కూడిన నీరు వుంటే అధిక నిరోధకతను ఆ భూమి పొరలు ప్రదర్శిస్తాయి. మేడిగడ్డ భూభౌతిక స్థితి రెసిస్టివిటీనీ వెన్నర్ పద్దతిలో మదింపు చేస్తేనే బ్యారేజి భవితవ్యం తేల్చడం సాధ్యమయ్యే అవకాశం ఉంది. ఏడవ బ్లాక్ తరువాత అన్ని బ్లాక్‌లోని పియర్స్ వద్ద ఇఆర్‌టి చేసే అవకాశం వుంది. లక్ష్మీబ్యారేజి కుంగిపోవడం, సరస్వతి బ్యారే జికి బుంగపడటం, దీనికి ముందు పంపు హౌజ్‌లు ముంపుకు గురికావడంతో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం భద్రత పట్ల ప్రజల్లో భయాందోళన మొదలైంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణంలో సాంకేతికంగా అనేక లోపాలు వుండటంతో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిలను ఖాళీ చేసి సునిశితంగా పరిశీలించాలని జాతీయ ఆనకట్టల రక్షణ ప్రాధికార సంస్థ (ఎన్‌డిఎస్‌ఏ) సూచనలు పరిగణలోకి తీసుకొని ముందుగా భూభౌతికస్థితి తెలుసుకోవడానికి నిపుణులు కసరత్తు చేస్తున్నారు. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీ అధ్యయనం కోసం డైనాసోర్ కంపెనీకి అప్పగించారు. మేడిగడ్డ బ్యారేజి ఏడవ బ్లాక్‌లోని 19,20,21 పియర్స్ కుంగుబాటుకు కైవటీ(గుహ పోలిన గుంత) ఏర్పడటంకు గల కారణాలు ఈ సంస్థ అన్వేషిస్తుంది. ఏడో బ్లాక్ కు ఎదురుగా నదిలో నీటిని అడ్డుకొనేందుకు కట్టను కడుతున్నారు.

కాఫర్‌డ్యామ్ నిర్మాణం పూర్తైతే ప్రతి పిల్లర్ వద్ద లోతుగా అధ్యయనం చేయడం జరుగుతుంది. పక్కన ఉన్న బ్లాక్‌లపై కూడా భూభౌతిక పరిస్థితి కారణంగా ఏదైనా కైవటీ (తొర్ర) ఏర్పడే అవకాశం వుందా అనేది పూర్తిగా అంచనా వేయగలిగితే ఈ బ్యారేజి పునరుద్దరణకు వీలవుతుంది. సుందిళ్లను అధ్యయనం చేయడానికి పార్శిన్ అనే సంస్థకు అప్పగించారు. మూడు బ్యారేజిల వద్ద అధ్యయనం జరిగితే నిర్మాణ సమయంలో జరిగిన లోపాలు కూడా తెలుస్తాయి.

# ముగిసిన జాతీయ పోలీసు ఆశ్విక క్రీడలు

**హైదరాబాద్, జనవరి 5, ప్రభావార్త:** నగర శివార్లలోని శివరాంపల్లిలో గల సర్దార్ వల్లభ భాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో 42వ అ॥ల భారత పో లీసు అశ్విక క్రీడలు (ఈక్వెస్ట్రియన్) పోటీలు శుక్రవారం ముగిశాయి. గత నెల 26న మొదలైన ఈ పోటీల్లో 22 జట్ల తరపున 610 అశ్వారోహకులు, 311 గుర్రాలు ఇందులో పాల్గొన్నాయి. ఇందులో 15 మంది మహిళా క్రీడాకారులు కూడా ఉన్నారు. ముగింపు వేడుకల్లో దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమి కమాండంట్ ఎయిర్ మార్షల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అశ్విక క్రీడలు ప్రతీ ఏడాది కొనసాగుతుండడం మంచి పరిణామని అనా న్నరు. పోలీసులు క్రీడల్లో రాణిస్తుండడం, ఇందులో అనేక మంది జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో గెలుపొందుతుండడం సంతోషానిస్తోందని తెలిపారు. గత ఏడాది బిఎ స్ఎఫ్ ప్రధాన కేంద్రం టెకాన్‌పూర్‌లో ఈ పోటీలు జరిగాయని, ఈసారి హైదరా బాద్‌లోని జాతీయ పోలీసు అకాడమి ఇందుకు వేదికగా నిలిచిందని ఆయన తెలిపారు. ఈ పోటీలు ప్రతీ ఏడాది కొనసాగడం వల్ల క్రీడాకారులు మరింత నైపుణ్యం పెంచుకునేందుకు అవకాశం వుంటుందని ఆయన అన్నారు. కాగా ఈ పోటీలు అ॥ల భారత పోలీసు స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీలు ప్రధానంగా క్వాడ్రిల్లే, మిడ్‌లే రిలే, మెంటల్ హాజార్డ్స్, సైస్ ఫరియర్ తదితర అంశాలు హైలైట్‌గా నిలిచాయి. కాగా ముగింపు వేడుకలు అట్టహాసంగా సాగాయి. 22 జట్లకు చెందిన అశ్వారోహకులు తమ తమ గుర్రాలపై ఠీవిగా కూర్చొని పరేడ్ నిర్వహించడం ఆహు తులను అలరించింది. అనంతరం పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ఎయిర్ మార్షల్ శ్రీనివాస్‌తో పాటు అకాడమి ఇన్‌ఛార్జి డైరెక్టర్ అమిత్ గార్గ్‌లు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రయంలో పోలీసు అకాడమి జాయింట్ డైరక్టర్ మధుసూదన్ రెడ్డి సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.




# కన్నతల్లిని కడతేర్చిన కసాయి

## రోకలిబండతో కొట్టి దారుణ హత్య!

## అడ్డువచ్చిన పక్కింటి మహిళపైనా దాడి



మతిస్థిమితం లేని నిందితుడు రాజిరెడ్డి, ఇన్‌సెట్ తల్లి హైమవతి (ఫైల్)

**రేగొండ, జనవరి 5, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరిలో దారుణం చోటుచేసుకుంది. నవమాసాలు మోసి కనిపెంచిన తల్లిని సైకోగా ప్రవర్తిస్తున్న కొడుకు కడతేర్చాడు. అతికిరాతకంగా రోకలిబండతో బాది దారుణహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. తిరుమలగిరికి చెందిన కంచరకుంట్ల రాజిరెడ్డి కొంతకాలంగా మతిస్థిమితం బాగాలేక బాధపడుతుండగా తల్లి హైమవతి(58), భార్య సరిత చికిత్స చేయిస్తున్నారు. ఈ క్రమంలోనే తన కొడుకుకు మంత్రాలు చేయించారనే అనుమానంతో గురువారం బూతవైద్యులను తీసుకువచ్చి క్షుద్రపూజలు చేయించారు. అయితే రాత్రి కాగానే నిందితుడు రాజిరెడ్డి పెద్దగా కేకలు వేస్తూ పడుకున్న తల్లి, భార్య వద్దకు వారిని భయభ్రాంతులకు గురి చేయడంతో ఇంట్లో నుండి వెళ్లి పక్కనే ఉన్న మరో ఇంట్లో పడుకున్నారు. ఇదిలా ఉండగా.. అర్ధరాత్రి ఒంటిగంటకు బయటకు రావాలని, లేకుంటే ఇల్లు తగులబెడుతానని నిందితుడు రాజిరెడ్డి బెదిరించడంతో తల్లి హైమవతి బయటికి రాగానే హఠాత్తుగా రోకలిబండతో దాడిచేసి అతికిరాతకంగా కొట్టాడు. రాజిరెడ్డి భార్య సరిత పారిపోతూ కేకలు వేయడంతో ఇంటి పక్కనే ఉన్న రాజిరెడ్డికి వసరుసకు అత్త అయ్యే ఊకంటి తరుపతమ్మ అక్కడికి రావడంతో ఆమెపైనా రోకలి బండతో దాడి చేశాడు. కాగా ఈ ఘటనలో తల్లి హైమవతి అక్కడికక్కడే మృతి చెందగా కొనఊపిరితో ఉన్న తిరుపతమ్మను స్థానికులు 108 ద్వారా హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తర లించారు. ఎవరు దగ్గరకు వచ్చిన రోకలి బండతో చంపుతానంటూ నిందితుడు రాజిరెడ్డి వీరంగం సృష్టించాడు. అనంతరం అక్కడి నుండి పారిపోయి గోరుకొత్తపల్లి మండలం చిన్న కోడపాకలె తిరుగుతుండగా సోషల్ మీడియాలో వచ్చిన ఫొటోలను గుర్తించిన గ్రామస్థులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. సంఘటన స్థలానికి భూపాలపల్లి డిఎస్పీ అడ్లూరి రాములు, చిట్యాల సిఐ వేణుచందర్, రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి చేరుకొని విచారణ చేపట్టారు. మృతురాలి సోదరుడు మల్లారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# న్యాయశాఖ పోస్టుల్లో బిసి అడ్వొకేట్లకు ప్రాధాన్యత ఇవ్వండి

## సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** న్యాయాన్ని కాపాడాల్సిన న్యాయవ్యవస్థలో 50శాతానికి పైగా ఉన్న బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని శాఖలోని కీలకపోస్టుల్లో బిసి అడ్వకేట్లకు ప్రాధాన్యత కల్పించి సామాజిక న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ంరెడ్డిని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం పలు అంశాలతో కూడిన లేఖను సిఎంకు రాశారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ సామాజిక వర్గం ముఖ్యమంత్రి ఉంటే ఆ వర్గానికి చెందిన వ్యక్తులకే న్యాయ వ్యవస్థలో అవకాశాలు ఇస్తుండటం వివక్ష ఏస్థాయిలో జరుగుతుందో స్పష్టమవుతుందన్నారు. 75వ సంవత్సరాల్లో నేటి వరకు ఒక్కరు కూడా అడ్వకేట్ జనరల్, అడిషనల్ అడ్వకేట్ జనరల్ పదవులు దక్కలేదన్నారు. ఇటు న్యాయమూర్తుల నియామకాల్లో ఎస్సీ,ఎస్టీ బిసిలు వివక్షకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న బిసిలకు ప్రభుత్వ ప్లీడర్లు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, స్టాండింగ్ కౌన్సిల్ నియామకాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## సోనియాగాంధీ ఖమ్మం నుంచి పోటీచేస్తే

# అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం

## పిసిసి మాజీ అధ్యక్షుడు విహెచ్



**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** త్వరలో జరగుబోయే లోక్‌సభ ఎన్నికల్లో సోనియాగాంధీ ఖమ్మం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తే ఇల్లిల్లు తిరిగి ఆమెను భారీ మెజార్టీతో గెలిపిస్తామని మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ ఖమ్మం నుంచి బరిలో వుంటే ఆమె ప్రభావంతో అన్ని స్థానాలు సులభంగా గెలుస్తామని అన్నారు. కాంగ్రెస్ హామీలు నెరవేరుస్తుండటంతో బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలకు భయం పట్టుకుందని హనుమంతరావు ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలుస్తుందని రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని హనుమంతరావు ధీమా వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ 420 బుక్‌లెట్ తీవ్రంగా స్పందించారు. మోసంతో వంచనతో అధికార పీఠంలో ఉంది బిఆర్‌ఎస్ మాత్రమే అని ఆయన అన్నారు. ఇంటికో ఉద్యోగం, దళితుడికి మూడెకరాలు ఇంటికో ఉద్యోగం హామి ఏమైనాయని కెటిఆర్‌ను విహెచ్‌ను ప్రశ్నించారు. మేం ఇచ్చిన హామిలను నమ్మి ప్రజలుగెలిపిచారని ఆయన చెప్పారు.

# రైలు కిందపడి విద్యార్థి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, జనవరి 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలో రైల్ కింద ఓ విద్యార్థి పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం 2.15 గంటల సమయంలో బీబీనగర్ వైపున నుంచి సనత్‌నగర్ వెళ్తున్న గూడ్సు రైల్ కింద ఓ వ్యక్తి మృతిచెందినట్లు లోకో పైలట్ ఘట్‌కేసర్ డివైఎస్‌ఎస్‌కు సమాచారం అందించారు. వీటి సమాచారం మేరకు ఎస్‌హెచ్ఓ ఆదేశాను సారం ఘటన జరిగిన ప్రదేశానికి చేరుకుని పరిశీలించగ మృతుని తల, మొండం వేరే రైల్లే ట్రాక్‌పై వ్యక్తి మృతిచెంది ఉన్నట్లు గుర్తించారు. పెద్ద చర్లపల్లికి చెందిన మోటపోతెల విజయ్‌కుమార్ (27) విద్యార్థిగ గుర్తించారు.

మృతుని వద్ద లభించిన అతని పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్, ఇతర పత్రాల ఆధారంగ మృతుడు నారపల్లి సమీపంలోని నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మెకానికల్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. అతని వద్ద లభించిన అతని తండ్రి ఫోన్‌నెంబరుకు ఫోన్‌చేసి పిలిపించారు. తన కుమారుడు ఘట్‌కేసర్‌లోని ప్రిన్సెస్ కాలేజీలో డిప్లోమా చదివేటపుడు గంజాయికి అలవాటు పడినాడని, డిప్లోమా పూర్తి అయిన తరువాత పాతబస్తీలోని మెథడిస్ట్ ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్‌లో జాయిన్ చేయించగ అక్కడ కూడ గంజాయి వ్యసనానికి బానిసగ అయినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం అన్ని సబ్జెక్టుల్లోనూ ఫెయిల్ అయినట్లు, దానితో చదువు మాన్పిపించినట్లు, ఆ తరువాత చర్లపల్లిలో స్నేహచికెన్ సెంటర్‌ను ప్రారంభించటం జరిగిందన్నారు.

అతడు గంజాయి వ్యసనానికి బానిసగ మారి మానసికంగ కృంగుబాటుకు గురికావటంతో అతడిని ఆశ డ్రగ్ డి ఎడిసిన్ సెంటర్ సికింద్రాబాద్‌లోని యశోధ హాస్పిటల్‌లోనూ మరి కొన్ని చోట్ల చికిత్స జరిపించినట్లు బాధితులు పేర్కొన్నారు.

అయినప్పటికీ పూర్తిగ కోలుకొనలేదని మరల చదువుకుంటాను అంటే నారపల్లి సమీపంలోని నల్లమల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరంలో చేర్పించటం జరిగిందన్నారు.

అక్కడ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నారని, గత కొద్ది కాలం క్రితం నుంచి తనకు పిచ్చిపిచ్చి ఆలోచనలు వస్తున్నట్లు ఆత్మహత్య చేసుకుని చనిపోతానని అంటున్నాడని తాము నచ్చచెప్పి దైర్యం చెప్పిన తమ మాట వినకుండ శుక్రవారం ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలోని రైలు కింద పడి విజయకుమార్ ఆత్మహత్య చేసుకుని చనిపోయినట్లు బాధితులు పేర్కొన్నారు.

# మాజీ మంత్రులు కెటిఆర్, హారీశ్‌రావు గంజాయి బ్యాచ్

## తెలంగాణను మోసం చేసిన 420 కెసిఆర్

## బిఆర్‌ఎస్, బిజెపి వాళ్లు పగలు కొట్టుకుంటారు..

## రాత్రి కల్లు దుకాణంలో కలుస్తారు!

## సిఎం రేవంత్‌రెడ్డి పాలన బాగుంది: టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



శుక్రవారం గాంధీభవన్‌లో మాట్లాడుతున్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, జనవరి 5, ప్రభావార్త:** 'మాజీ మంత్రులు కెటిఆర్, హారీశ్‌రావు కాంగ్రెస్‌కు గంజాయి బ్యాచ్ లెక్క తయారైంది మేం ఎంత మంచిపని చేసినా బదనాం చేసే పనిలోనే ఉన్నారు' అని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీభవన్‌లో జగ్గారెడ్డిలో ఆయన మాట్లాడుతూ బావా బామ్మర్ధులు ఇద్దరూ జోగడు.. బాగడు.. హారీశ్‌రావు కెటిఆర్ మాట్లాడే మాటలు జిమ్మిదారి మాటాలు కావు అని ఆయన అన్నారు. టైం బాగోలేక ఓడిపోయినా నేను సభలో వుంటే హారీష్, కెటిఆర్‌ని ఆడుకునేవాణ్ణి అని జగ్గారెడ్డి అన్నారు.

బిఆర్‌ఎస్ పార్టీ నేతలకు అమరవీరుల స్థూపం మాత్రమే తెలుసు వచ్చి నివాళి అర్పించి పోతరు కానీ మాకు అమరవీరులకు ఏమి చేయాలో తెలుసు అని చెప్పారు. మా వాళ్ళకు బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సభలో మైకు ఇచ్చారా ఒక్కసారి గతం గుర్తుచేసుకోవాలని జగ్గారెడ్డి ప్రశ్నించారు. కెటిఆర్, హరీష్‌రావ్‌కు సవాల్ విసురుతున్న ఆరుగ్యారెంటీలు అమలు చేస్తున్నాం ఆరుకోట్ల మంది మహిళలు ఇప్పటి వరకు మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచితంగా ప్రయాణం చేశారు కాదని లెక్కచెప్పగలరా అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

బిఆర్‌ఎస్ పై చీటింగ్ కేసులు ఎన్నో వేయాల్సివేయాల్సి వుండేది. నిన్ననే తాళికట్టినం అప్పుడే కాపురం విశేషాలు అడిగితే ఎట్లా? అని ఆయన చమత్కరించారు. తెలంగాణను మోసం చేసిన 420 కెసిఆర్ అని కాంగ్రెస్‌ను గెలిపించారు, నెలరోజులు కాలేదు అపుడే 420 అంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను రేవంత్‌ను విమర్శించడానికి మీకు అర్హతలేదు. రేవంత్ పాలన బాగుంది అని ఆయన సమర్థించారు. పరిపానలను అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. ఆరోగ్యశ్రీకి మేం అధికారంలోకి వవచ్చిన 48 గంటల్లోనే పదిలక్షలకు పెంచాం కెసిఆర్‌కు ఈ పథకం అక్కరలేదనుకుంటా పేదలకు అవసరమే అని ఆయన వ్యంగంగా అన్నారు. కెటిఆర్‌హరీష్ రావులు మీ తొమ్మిదేళ్ళ పాలన కెసిఆర్ పాలన అని సూత్రీకరిస్తే రేవంత్ అధికారంలోకి రాగానే రేవంత్ పాలన అనలే ప్రజాపాలన అని అన్నారని గుర్తుచేశారు. ప్రజాపాలన అని చెప్పుకునే సంస్కారం మీకు లేదు అని దుయ్యబట్టారు. రైతు రుణమాఫీపై మాట్లాడే హక్కు మీరు కోల్పోయారు. లక్ష రుణమాఫికి నాలుగేండ్లు పట్టింది అప్పుతీరకపోగా రైతుకు వడ్డీ పెరిగిందని ఆయన ఆవేదన చెందారు.

9 ఏండ్లు మీ సిఎం సెక్రటేరియట్‌కు పోలేదు మేం అధికారంలోకి వచ్చాక ఫైళ్ళపై పేరుకుపోయిన దుమ్ముదులుపుతున్నాం అని జగ్గారెడ్డి అన్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు కుంగిన చరిత్ర లేదని అన్నారు. అప్పులు తెచ్చి పెట్టు అని జనం అడిగారా ప్రజలకు అప్పులు ఇచ్చాడు కెసిఆర్ పిల్లలకు ఆస్తులు పెంచాడు అని తూర్పుజయప్రకాశ్‌రెడ్డి దుయ్యబట్టారు. ఎవరు చీటరు రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రి చేస్తా అని చీట్ చేసింది ఎవరు? మూడెకరాల భూమి ఇస్తా అని చీట్ చేసింది ఎవరు? డబుల్‌బెడ్‌రూమ్ అని చీట్ చేసింది ఎవరు? పేపర్ లీకేజీలతో చీట్‌చేసింది మీ కుటుంబం కాదా? 12శాతం ముస్లింలకు రిజర్వేషన్లు అని అన్నారు. రైతులకు సంకెళ్ళు వేశారు 57 ఏళ్ళకు రైతుకు పెన్షన్ అన్నావు అని జగ్గారెడ్డి ఎవరిపై 420కేసులు పెట్టాలో ప్రజలు నిర్ణయిస్తారని అన్నారు. రేవంత్‌రెడ్డి సిన్సియర్‌గా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు కేంద్రమంత్రులను కలిసి నిధులు సమకూర్చుకుంటున్నారని సమర్థించారు. రేవంత్, భట్టీలు వందరోజుల్లో గ్యారెంటీలు సెటిల్ చేయాలనే పనిలో వున్నారు. మీరు మాకేమైనా ఖజానా ఇచ్చిపోయారా?! ప్రతిపక్ష పార్టీలు రెండు ఓపికతో ప్రశ్నించాలి అపుడే వారికి గౌరవం వుంటదని ఆయన అన్నారు.

బిఆర్‌ఎస్ బిజెపి పాలోల్లే పగలు కొట్లాడుకుంటారు రాత్రి కల్లుదుకాణం దగ్గర కలుసుకుంటారు అని ఆయన అన్నారు. రేవంత్‌రెడ్డిని గెలికితే మీ బండారం బయటపెడుతా అని జగ్గారెడ్డి హెచ్చరించారు. జగ్గారెడ్డి పేరే బ్రాండ్ పదవులతో బ్రాండ్ రాదు అని అన్నారు. నేను ఫ్రీగా వున్నాను వారానికి రెండు రోజులు పార్టీకి ఇస్తాను అని చెప్పారు. తెలంగాణ బిల్లు పెట్టినపుడు మీ నాయన సభలోనే లేడు సోనియాగాంధీ రాహుల్‌గాంధీ బిల్లు పాస్ చేశారని ఆయన చరిత్రను గుర్తుచేశారు.

# పార్టీ హైకమాండ్ ఏ బాధ్యత అప్పగించినా నమ్మకంగా పనిచేస్తా: వైఎస్ షర్మిల



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 5:** కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్ షర్మిల ఢిల్లీ పర్యటన ముగించుకొని శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న ఆమెకు పార్టీ నేతలు,అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీ పర్యటన విజయవంతంగా ముగిసిందన్నారు. పార్టీలో నా తదుపరి కార్యాచరణపై అధిష్ఠానం పెద్దలతో చర్చించానని, నాకు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారనే విషయం అతి త్వరలోనే తెలుస్తుందన్నారు. పార్టీ హైకమాండ్ ఏ బాధ్యత అప్పగించినా నమ్మకంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.

# అంతర్రాష్ట్ర ఉద్యోగుల బదలీలను చేపట్టాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కూనంనేని లేఖ

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభనాంతరం అప్పుడు ఆప్షన్లు ఇవ్వని మిగిలిన ప్రభుత్వ జిల్లా, జోనల్, మల్టీజోనల్ ప్రభుత్వ ఉద్యోగులను వారు కోరుకున్న రాష్ట్రాలకు(అంతర్రాష్ట్ర) ఉద్యోగ బదలీలను వేగవంతం చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుక్రవారం లేఖ రాశారు. ఏపీ నుంచి తెలంగాణకు 1808 మంది వరకు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు తెలంగాణ నుంచి ఆంధ్రకు 1396 మంది ఉద్యోగులు గత ప్రభుత్వాలు జారీ చేసిన సర్క్యూలర్ల ప్రకారం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. తెలంగాణ నుంచి ఆంధ్రకు దరఖాస్తు చేసుకున్న 1396 మంది ఉద్యోగుల బదలీల కొరకు ఏపీ ప్రభుత్వం గతంలో అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. ఏపీ నుంచి తెలంగాణకు బదలీ కొరకు దరఖాస్తు చేసుకున్న 1808 మందికి చెందిన ఫైల్ 18 నెలల నుంచి తెలంగాణ ప్రభుత్వం వద్ద అనుమతి కొరకు పెండింగ్‌లో ఉందన్నారు. ప్రస్తుతం ఈ సమస్య పరిష్కారం ముఖ్యమంత్రి పరిధిలోనే చాలా కాలం నుంచి అపరిష్కృతంగా ఉందని కూనంనేని లేఖ రాశారు. ఏడాదిన్నర కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల అంతర్రాష్ట్ర బదలీలను మానవాతదృక్పథంతో చేపట్టాలని కోరారు.

# సిరిసిల్ల నేతన్నలకు రూ.130 కోట్ల ఆర్డర్

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** సిరిసిల్ల నేతన్నలకు కీలకమైన ఆర్డరు లభించనుంది. రాజీవ్ విద్యామిషన్ 130 కోట్ల రూపాయల విలువైన వస్త్రాలను తయారు చేసేందుకు సిద్ధమైంది. దీనికి సంబంధించి రాష్ట్ర జౌళి శాఖ అధికారులు ఆర్డరు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. టెక్స్‌టైల్ పార్క్‌లోని అధునిక మగ్గాలపై షర్టింగ్ వస్త్రం, సిరిసిల్లలోని పవర్ లూమ్స్‌పై సూటింగ్, ఓనీ వస్త్రాన్ని ఉత్పత్తి చేసేందుకు సంబంధించిన ఆర్డర్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. గతానికి భిన్నంగా 50 శాతం కాటన్ నూలుతో కలిపి రాజీవ్ విద్యామిషన్ వస్త్రాలను ఉత్పత్తి చేయనున్నారు. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫాం కోసం ఈ ఆర్డరు ఇవ్వనుంది. వస్త్రాల ఉత్పత్తికి ముందే నూలును వార్పిన్ చేసి సైజింగ్ చేసిన తర్వాత మగ్గాలపై తయారు చేయనున్నారు.

# రుణమాఫీ ఏమైంది? రైతుబంధు నిధులు ఎక్కడికి పోయాయి?

## రైతులను హోల్‌సేల్‌గా మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

## మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి విమర్శ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 5:** ఢిల్లీలో తెలంగాణ నేతలు అంటే బిఆర్ఎస్ నేతలే గుర్తుకు వస్తారని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌నే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్.. కాంగ్రెస్‌కు మధ్య కేవలం 2శాతం ఓట్ల తేడా మాత్రమే ఉందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఓడిపోయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని,ప్రజలు బిఆర్ఎస్‌తోనే ఉన్నారని తెలిపారు. పార్లమెంట్,స్థానిక సంస్థల ఎన్నికల్లో మేమే గెలుస్తామన్నారు. ఎన్నికలప్పుడు రైతుబంధు ఆపింది కాంగ్రేస్సే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అందరికీ రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. మేము అధికారంలో ఉన్నప్పుడు చెప్పి మరీ రైతుబంధు ఇచ్చే వాళ్లమన్నారు. రైతుల వివరాలు మొత్తం వ్యవసాయ శాఖ వద్ద ఉన్నాయని, క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. ఇప్పటి వరకు ఒక్క రైతుకైనా బోనస్ ఇచ్చారా? రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి చిన్నదానికి ప్రశ్నించే మేధావుల నోళ్లకు పక్షవాతం వచ్చిందా? డిసెంబర్ 9న అందరు రైతుల ఖాతాలలో ఎకరాకు రూ.15వేలు రైతుబంధు ఇస్తామని అన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 29 రోజులు, రైతుబంధు సాయం అకౌంట్లలో వేయడం మొదలు పెట్టి 27 రోజు, ఇప్పటి ఒక్క ఎకరం వరకు రైతులకు కూడా పూర్తిగా డబ్బులు ఖాతాల్లో వేయలేదన్నారు. తాము 11 సార్లు రైతుబంధు పథకం కింద రూ.72 వేల కోట్ల పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు.

# కోటీ 8 లక్షలు దాటిన అభయహస్తం దరఖాస్తులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 5:** ప్రజాపాలనలో భాగంగా శుక్రవారం(7వ రోజు) నిర్వహించిన గ్రామసభల్లో 18,29,274 అభయహస్తం దరఖాస్తులు అందాయి. శుక్రవారంనాడు స్వీకరించిన వాటితో మొత్తం ఇప్పటి వరకు అందిన మొత్తం దరఖాస్తుల సంఖ్య 1,08,94,115లకు చేరింది. శుక్రవారంనాడు అందిన దరఖాస్తుల్లో ప్రధానంగా ఏడు గ్యారంటీలకు సంబంధించి 10,68,276 దరఖాస్తులు రాగా, 2,60,998 ఇతర అంశాలవి ఉన్నాయి. ఈ ఏడు రోజులకు కలిపి అభయ హస్తం ఆరు గ్యారంటీలకు సంబంధించి 93,38,111 దరఖాస్తులు ఉండగా, ఇతర అంశాలకు సంబంధించి 15,55,704 ఉన్నాయి. శుక్రవారం వరకు మొత్తం 12,171 గ్రామ పంచాయతీలు,3512 మున్సిపల్ వార్డుల్లో ప్రజాపాలన నిర్వహించారు. ఈ ప్రజాపాలన గ్రామ సభల్లో ఇప్పటి వరకు 1,02,49,312 హౌస్‌హోల్డ్స్ పాల్గొన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 761

## ఒక్క రోజు మృతులు 12

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 761 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా 12 మంది మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,16,604కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,78,885మంది కోలుకోగా 4,334మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,385కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,73,320కి చేరగా,80,23,837మంది వరకు కోలుకున్నారు.1,48,569 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,16,471కి చేరింది.అందులో 68,43,141 మంది కోలుకున్నారు.72,081మంది మరణించారు.

# రైతాంగానికి కన్నీళ్లను మిగిల్చిన కృష్ణమ్మ

**రాష్ట్రంలో 5 లక్షల ఎకరాలకు క్రాప్ హాలిడే**

**ఒక్క జూరాలకే లక్ష ఎకరాలకు నీటి సమస్య**

**10 యేళ్లలో తొలిసారి సాగర్ కింద సాగు బంద్**

**అయోమయంలో అన్నదాతలు**

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** ఈ యాసంగి సీజనులో కృష్ణమ్మ రైతాంగానికి కన్నీళ్లనే మిగిల్చింది. జూరాల, నాగార్జునసాగర్ తదితర ప్రాజెక్టుల ఆయకట్టు పరిధిలో సాగు ఆశలు ఆవిరయ్యాయి. యాసంగికి సాగు నీటి సమస్య ఉత్పన్నమయ్యే పరిస్థితులు తలెత్తాయి. రాష్ట్రంలో 5 లక్షల ఎకరాలకు క్రాప్ హాలిడే ప్రకటిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ 10 ఏళ్లలో తొలిసారిగా యాసంగి సీజన్‌కు సంబంధించి సాగర్ ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టుకు క్రాప్ హాలిడే ప్రకటించారు. తెలంగాణలోని నల్లగొండ, సూర్యాపేట్, ఖమ్మం జిల్లాల్లో సాగర్ ఎడమ కాల్వ కింద 12 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. నిర్ణయంతో రైతుల్లో యాసంగి పంటలపై సందిగ్ధత నెలకొంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యాసంగికి బోరుబావులే దిక్కయ్యాయి. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో దాదాపు 6 లక్షల ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఇక జూరాల ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో అధికారికంగా 70 వేల ఎకరాలు, అనధికారికంగా మరో 30 వేల ఎకరాలకు సాగు నీరు బంద్ అయింది.

ఎగువన నారాయణ్‌పూర్ డ్యాం కింద కూడా యాసంగిలో క్రాప్ హాలిడే ప్రకటించారు. నారాయణపూర్ డ్యాం కింద రెండవ పంట సాగైతే, దిగువన జూరాలకు కొంత నీరు వచ్చే అవకాశం ఉంటుంది. ఇప్పుడు ఎగువన ప్రాజెక్టు సైతం పంట విరామం ప్రకటించడంతో జూరాల కింద యాసంగి కష్టంగా మారింది. వర్షాలు కురవకపోవడం, ఎగువ నుండి వరద నీరు రాకపోవడంతో ప్రాజెక్టుల్లో తగినంత నీటి నిల్వలు లేవు. దీంతో జూరాల ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో రెండు నెలల పాటు వానాకాలం సీజనులోనే పంటలకు వారబందీ పద్ధతిలో నీటిని విడుదల చేశారు.

ఈ పరిస్థితుల్లో ప్రస్తుత యాసంగికి క్రాప్ హాలిడే ప్రకటిస్తూ అధికారులు నిర్ణయం తీసుకోవడంతో రైతుల పరిస్థితి అయోమయంలో పడింది. ప్రధానంగా శ్రీశైలం రిజర్వాయర్ బ్యాక్ వాటర్‌పై ఆధారపడిన ఎత్తిపోతల పథకాలు ఈ యాసంగిలో బందు పెట్టే పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగు నీటి ప్రాజెక్టుల్లో జూరాల కుడి, ఎడమ కాలువల కింద యాసంగి పంటలను పరిమితంగా సాగు చేయాలని ఇప్పటికే వ్యవసాయ, సాగునీటి అధికారులు రైతులకు స్పష్టం చేశారు. వారబందీ ప్రకటించిన తర్వాత నీటి లభ్యతను బట్టి ఏఏ ప్రాంతాలకు నీరందుతుందో చెబుతామని అధికారులు అంటుండటంతో రైతులు ఆయోమయానికి గురవుతున్నారు. ఈ యాసంగిలో ప్రాజెక్టుల కింద మొత్తంగా 28.95 లక్షల ఎకరాలకు మాత్రమే సాగు నీటిని ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. గత ఏడాది యాసంగి 33.65 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇచ్చిన అధికారులు ఈ సీజనులో 5 లక్షల ఎకరాలకు కోత పెట్టారు. ప్రధానంగా నాగార్జునసాగర్, మాధవరెడ్డి, కల్వకుర్తి ప్రాజెక్టుల కింద యాసంగికి సాగు నీరివ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఈ సీజనులో కాళేశ్వరం కింద 93.70 వేల ఎకరాలు, శ్రీరాంసాగర్ పరిధిలో 11.50 లక్షల ఎకరాలు, మధ్యమానేరు కింద 54 వేల ఎకరాలు, అలీసాగర్ కింద 48 వేల ఎకరాలు, గుత్ప కింద 33 వేల ఎకరాలు, నిజాంసాగర్ కింద 1.25 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీటిని ఇవ్వాలని అధికారులు ప్రతిపాదించారు. అలాగే మూసీ ప్రాజెక్టు కింద 30 వేల ఎకరాలు, సింగూరు కింద 40 వేల ఎకరాలు, దేవాదుల కింద 2.2 లక్షల ఎకరాలు, నెట్టెంపాడు కింద 5 వేల ఎకరాలకు సాగు నీరు అందించనున్నారు. ఈ నేపథ్యంలో యాసంగి సీజనులో ఏ పంటలు వేయాలనే దానిపై రైతుల్లో గందరగోళం నెలకొంది.

# లక్ష్యసాధనకు సమష్టిగా ముందుకెళ్దాం

**70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యం సాధించాలి**

**రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఒబి తొలగించాలి**

**జిఎంల సమీక్షలో సింగరేణి సిఎండి బలరామ్**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సిఎండి బలరామ్

**భూపాలపల్లి, జనవరి 5, ప్రభాతవార్త:** సింగరేణి పరిశ్రమ నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసి సంస్థ మనుగడకు సహకరించాలని సంస్థ సీఎండీ ఎన్ బలరాం స్పష్టం చేశారు. సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పదవి భాద్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా అన్ని ఏరియాలకు చెందిన జీఎంలతో పాటు ఇతర విభాగాలకు చెందిన అధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి, అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు సహా కంటిన్యూయస్ మైనర్లు, సీహెచ్‌సీలపై సమీక్ష చేయటంతో పాటు సంస్థ పురోగభివృద్ధిపై దిశా నిర్ధేశం చేశారు. దేశ ఇందన అవసరాలు, రానున్న వేసవి కాలలో థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 21 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేందుకు వీలుగా రోజుకు 2.24 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్‌ను తొలగించాలని ఆదేశించారు. ఈ ఏడాది మొదటి 9 నెలల కాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొన్నారు. గత ఏడాదితో పోల్చితే బొగ్గు ఉత్పత్తిలో 5.15 శాతం వృద్ధితో 49.66 మిలియన్ టన్నులు, రవాణాలో 8శాతం వృద్ధితో 51 మిలియన్ క్యూబిక్ మీటర్ల మేరకు లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాను్న మూడు నెలల్లో సమిష్టిగా లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ఇక జట్టుగా ముందుకు సాగాలని, ప్రతి ఒక్కరి పనితీరును పరిశీలిస్తామని అన్నారు. అలాగే నూతన ప్రాజెక్టులను ప్రారంభించటంలో ఎదురవుతున్న అవాంతరాలను అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ, ఇతర అనుమతులపై ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. సింగరేణి సంస్థ ఒడిశాలోని నైనీలో చేపట్టిన బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తిని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేందుకు ఆ రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడతామని అన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఒడిశా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇందన శాఖమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారని, త్వరలో ఆయన నేతృత్వంలో సింగరేణి ఉన్నతాదికారుల బృందం ఆ రాష్ట్రంలో పర్యటిస్తుందని వెల్లడించారు. సింగరేణిని దేశంలోనే అగ్రస్థాయి కంపనీగా నిలపటం కోసం ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి తమ వంతు భాద్యతగా పనిచేయాలని కోరారు. సింగరేణి పని సంస్కృతిని మరింత పెంచేందుకు అందరూ కృషి చేయాలని, సృజనాత్మకంగా పనిచేసే ప్రతి ఒక్కరు ప్రతిభను గుర్తిసామని పేర్కొన్నారు. నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ ఉత్పత్తి, ఉత్పాతదకతను పెంచాలన్నారు. సింగరణిలో అనుభవజ్ఞులైన జీఎంలు ఒకేసారి రిటైర్ అవుతున్నారని ఈ నేపద్యంలో యువ అధికారలును ప్రోత్సహించి సంస్థ భవిష్యత్‌కు బలమైన పునాదులు వేయాలన్నారు. ఈసమీక్షలో సంస్థ డైరెక్టర్‌లు డి సత్యనారాయణరావు (ఈ అండ్ ఎం), ఎన్‌వికే శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి వెంకటేశ్వర్‌రెడ్డి ( ప్రాజెక్టు అండ్ ప్లానింగ్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జే ఆల్విన్, జీఎం కో ఆర్డినేషన్ ఎం సురేష్, జీఎం సీపీపీ జక్కం రమేష్, జీఎం మార్కెటింగ్ మల్లేల సుబ్బారావు, జీఎం సివిల్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ, భద్రతాపరంగా యుఎస్, భారత్ సహకరించుకోవాలి

## యుఎస్ కాన్సులేట్‌జనరల్ జెన్నీఫర్ లార్సన్

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** భారత్, అమెరిగా మిత్రదేశాలని, ఈ సంబంధాలు ఇకపై కూడా కొనసాగాలని హైదరాబాద్ లోని అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ అన్నారు. శుక్రవారం ఇక్కడ భద్రత, రక్షణపై జరిగిన సదస్సులో ఆమె ప్రసంగించారు. భారత్ స్వయం శక్తితో ప్రపంచంలో బలమైన శక్తిగా ఎదుగుతోందని కితాబిచ్చారు. ఇండో పసిఫిక్ రీజియన్‌లో భారత్ కీలక శక్తిగా అభివర్ణించారు. అభివృద్ధి అనేది వినాశకానికి దారితీయరాదని హెచ్చరించారు. రెండు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలు ఇకపై కూడా కొనసాగుతాయన్నారు.

# బిఆర్ఎస్ పథకాలను రద్దు చేస్తోన్న ప్రభుత్వం

**నిరసన చేపట్టాలంటూ పార్టీ నేతలకు**

**మాజీమంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు పిలుపు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 5:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ ప్రారంభించిన అనేక పథకాలను కేవలం రాజకీయ అక్కసుతో రద్దు చేసుకుంటూ వెళుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారాక రామారావు, పార్టీ సీనియర్ నాయకులు హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు గత ప్రభుత్వం అనుమతులు,నిధులు ఇచ్చిన రోడ్లు, భవనాల వంటి ప్రజా ప్రయోజన మౌలిక వసతులను సైతం రద్దు చేస్తున్నాదన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జీలతో వారు శుక్రవారంనాడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు లబ్ధి కలిగిస్తున్న సంక్షేమ పథకాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్నదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు లబ్ధి కలిగించే సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేయడం పట్ల పార్టీ తరఫున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. గృహలక్ష్మీ,దళితబంధు,గొర్రెల పంపిణీ వంటి లబ్దిదారుల తరఫున ప్రభుత్వంపైన ఒత్తిడి తేవాలని సూచించారు. వీటిని రద్దు చేయడం అంటే దళితులకు తీరని ద్రోహం చేసినట్లేనన్నారు. పట్టణాలకు గత ప్రభుత్వం కేటాయించిన నిధులు,ఆర్ అండ్ బి,పంచాయతీరాజ్ రోడ్ల వంటి అభివృద్ధి కార్యక్రమాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసుకుంటూ వెళుతున్న తీరుపైన ప్రజలను మరింత చైతన్యవంతం చేయాలని ఎమ్మెల్యేలు,నియోజకవర్గ ఇన్‌చార్జీలు,మాజీ ఎమ్మెల్యేలకు సూచించారు.

# కాళేశ్వరం కేసును సిబిఐకి ఇవ్వకపోవడం ప్రజలను దగా చేయడమే

## బిజెపి సీనియర్ నేత మురళీధర్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 5:** జనవరి 22న అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం ఉండబోతుందని బిజెపి మధ్యప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మురళీధర్‌రావు వెల్లడించారు. ప్రపంచమంతా శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట కోసం ఎదురు చూస్తుంటే, కాంగ్రెస్ ఇండియా కూటమి కుట్ర పూరితమైన చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. శుక్రవారంనాడు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హిందూ వ్యతిరేక శక్తులతో కలిసి అసాంఘీక చర్యలకు పాల్పడుతుందని వ్యాఖ్యానించారు. శ్రీరాముడికి వ్యతిరేకంగా కాంగ్రెస్ కూటమి పనిచేస్తోందని,హిందు వ్యతిరేక కార్యక్రమాలకు మద్దతు తెలుపుతున్నారని ఆయన వెల్లడించారు.

# పార్లమెంట్ ఎన్నికలకు తెలంగాణ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్‌గా హరీశ్‌చౌదరి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 5:** పార్లమెంట్ ఎన్నికలకు తెలంగాణ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్‌గా హరీశ్‌చౌదరి నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసిసి కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం హరీశ్‌చౌదరి చండీగఢ్,పంజాబ్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా ఉన్నారు. స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో తెలంగాణలో 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.

# ఐటిని దేశంలోనే నంబర్ 1గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం

## టి హబ్ వేదికగా మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి ) రంగంలో హైదరాబాద్‌ను దేశంలోనే నంబర్ 1 గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు చెప్పారు. శుక్రవారం టిహబ్ వేదికగా జరిగిన 2024 అరైవల్ సమ్మిట్‌లో మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తమ ప్రభుత్వం వరల్డ్ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (డబ్ల్యుటిఐటిసి) , తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టిటా) కు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఐటి పరిశ్రమ అనేది కాంగ్రెస్ ప్రభుత్వాల ముందు చూపుతోనే హైదరాబాద్ ఈ స్థితికి చేరుకుందన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దూరదృష్టితోనే భారతదేశం ఐటి రంగంలో విప్లవాలు సృష్టిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టెక్నాలజీ కౌన్సిల్ చైర్మన్ సందీప్ మక్తాల, టి హబ్ సిఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొని తండ్రీకొడుకులు దుర్మరణం

**హైదరాబాద్ (హాయత్‌నగర్), జనవరి 5, ప్రభాతవార్త:** టిప్పర్ ఢీకొని తండ్రి, కుమారుడు మృతిచెందిన సంఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... కుత్బుల్లా పూర్‌కు చెందిన కూతాడి కుమార్(40), అతని కుమారుడు కూతాడి ప్రదీప్(13)లు శుక్రవారం తెల్లవారుజామున 4.40 గంటలకు బండ్లగూడ నుంచి పాపయ్యగూడ చౌరస్తా మీదుగా ఔటర్ రింగురోడ్డు వైపు ద్విచక్రవాహనం (టిఎస్07ఎఫ్‌వి 4539)పై వెళ్తున్నారు. అదే సమయంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన టిప్పర్ లారీ(టిఎస్23టి3373)ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో టిప్పర్ టైర్లు మీదుగా వెళ్లడంతో తండ్రి, కుమారుడు ఇరువురు అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాదంలో మంటలు చెలరేగి బైక్ కాలిపోగా... టిప్పర్ సైతం కాలిపోయింది. ప్రదీప్ కుత్బుల్లాపూర్‌లో 7వ తరగతి చదువుతున్నాడు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో కాలిపోతున్న టిప్పర్

# సంక్రాంతికి టిఎస్ఆర్టీసి 4,484 ప్రత్యేక బస్సులు

**626 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం**

**ప్రత్యేక బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణం**

**టిఎస్ఆర్టీసి ఎండి సజ్జనార్**



**హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో భాగంగా 4484 ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించింది. అందులో 626 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది. ఈ బస్సుల్లోనూ మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనుంది. ఈమేరకు శుక్రవారం సంక్రాంతికి ప్రత్యేక బస్సుల ఏర్పాటు, మహాలక్ష్మి పథకం అమలు, ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జన్నార్ బస్‌భవన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి స్కీం అమలు నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సంక్రాంతికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామనీ, హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్‌రోడ్స్, కేపీహెచ్‌బి, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే, ఏపీలోని వివిధ ప్రాంతాలకు సైతం టీఎస్ఆర్టీసీ బస్సులను నడిపిస్తుందనీ, షెడ్యూల్ సర్వీసులు యధావిధిగా నడుస్తాయని చెప్పారు. సంక్రాంతి పండుగకు చార్జీల పెంపు ఉండదనీ, గతంలో మాదిరిగానే సాధారణ చార్జీలతోనే ప్రత్యేక బస్సు సర్వీసులు నడుస్తాయన్నారు. అలాగే, సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ, ఆర్డినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ మహిళలకు ఉచిత బస్సు సదుపాయం ఉంటుందని ఈ సందర్భంగా సజ్జన్నార్ స్పష్టం చేశారు.

# 'నా సామిరంగ' నుంచి 'దేవుడే తన చేతిలో'..

కింగ్ నాగార్జున మోస్ట్ అవైటెడ్ అట్రాక్షన్ నా సామిరంగ.. కోసం ఆస్కార్ అవార్డు విన్నింగ్ కంపోజర్ ఎంఎం కీరవాణి సంగీతం అందించారు.. మొదటి పాట మెలోడీడియస్ చార్ట్‌బస్టర్ అయితే, టైటిల్ నంబర్ ఉన్న రెండో సాంగ్ మ్యాసీగా అలరించింది.. శుక్రవారం మూడవ సింగిల్ 'దేవుడే తన చేతిలో'.. పాటను విడుదల చేశారు. నాగార్జునన, అల్లరి నరేష్ మధ్య ఉన్న స్నేహం గురించి హృదయాన్ని హత్తుకునే పాట ఇది. విజువల్స్ చిన్నప్పటి నుంచి వారి బంధాన్ని



చూపుతున్నారు.. వారి ప్రయాణం మనసుని కదిలించేలా ఉంది.. వారి బంధం చాలా బలంగా ఉంది.. ఎంఎం కీరవాణి రాసిన సాహిత్యం స్నేహం గురించి గొప్పగా చెబుతుంది.. శాండిల్య పిసాపాటి అద్భుతంగా ఆలపించారు. నాగార్జున, అల్లరి నరేష్ కెమిస్ట్రీ బాగుంది.. నాగార్జున సరసన ఆశికా రంగనాద్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రాజ్‌తరుణ్, మిర్నా మీనన్ , రుక్సార్ థిల్లాన్ నటిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్‌పై శ్రీనివాసా చిట్టూరి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. సంక్రాంతి కానుకగా జనవరి 14న గ్రాండ్‌గా విడుదల కానుంది..

**వెంకటేష్‌గారి 75వ చిత్రం సైంధవ్ నిర్మించే అవకాశం రావటం నా అదృష్టమని ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి అన్నారు.. విక్టరీ వెంకటేష్, 75వ చిత్రం సైంధవ్. శైలేస్ కొలను దర్శకత్వం వహించారు.. ఈచిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు మంచి స్పందన అందుకున్నాయి.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈచిత్రం జనవరి 13న విడుదల కానుంది. ఈనేపథ్యంలో నిర్మాత వెంకట్ బోయనపల్లి మీడియాతో మాట్లాడారు.**

## ఇదంతా డెస్టినీ అని వెంకటేష్ అన్నారు...



**సైంధవ్ ప్రాజెక్టు ఎలా మొదలైంది?**
వెంకటేష్‌గారు నాకు ఇష్టమైన హీరో. నానిగారితో శ్యామ్ సింగరాయ్ సినిమా చేస్తునన సమయంలో శైలేష్ కొలను హిట్ ట్రైలర్ చూశారు.. అది నాకు నాని గారికి చాలా నచ్చింది. అప్పటికే నాకు శైలేష్‌తో పరిచయం ఉంది... వెంకటేష్ గారితో కలసి సినిమా చేస్తే బావుంటుందని అనుకున్నాం... శైలేష్ వెంకటేష్‌గారికి కలిశారు. వాళ్లిద్దరి వేవ్ లెంగ్త్ చక్కగా కలిసింది.. కథ వెంకటేష్‌గారికి నచ్చింది.. 24 గంటల్లో ప్రాజెక్టు ఓకే అవ్వటం నాకు సర్‌ప్రైజ్‌గా అన్పించింది...

**వెంకటేష్ 75వ చిత్రమని మీకు ముందే తెలుసా?**
వెంకటేష్ గారితో కలిసి పనిచేయాలని నా కోరిక.. దర్శకుడు శైలేష్ ఒక్కడే వెళ్లి ప్రాజెక్టు ఓకే చేయించుకుని వచ్చాడు.. ఈ విషయంలో క్రెడిట్ అతనికే దక్కుతుంది.. ఇది వెంకటేష్‌గారి 75వ చిత్రమని తెలుసు.. అయితే ఆయన ఒప్పుకుంటారా? లేదా? అనేది తెలీదు.. మా ప్రయత్నం మేం చేశాం... ఇదే విషయం వెంకటేష్‌గారికి చెప్పాను.. ఇదంతా డెస్టినీ అని వెంకటేష్‌గారు అన్నారు.

**సంక్రాంతికి ఫ్యామిలీ కథలు రావటం వేరు.. ఇలాంటి యాక్షన్ కథలు రావటం అరుదు కదా?**
సైంధవ్ చూస్తున్నపుడు అందులోని అద్భుతమైన ఎమోషన్ కన్నీళ్లు తెప్పిస్తుంది.. సినిమా చూసి బయటకు వస్తున్నపుడు ప్రేక్షకుడి కళ్లల్లో గొప్ప భావోద్వేగంతో కూడిన కంటతడి కన్పిస్తుంది... సైంధవ్ న్యూఏజ్ యాక్షన్‌తోపాటు మంచి ఫ్యామిలీ సినిమా.

**వెంకటేష్ ప్రమోషన్స్‌లో కాలేజీ ఈవెంట్స్‌కి హాజరవ్వటం ఎలా అన్పించింది?**
వెంకటేష్‌గారు చాలా సరదాగా ఉంటారు. సినిమా కంటెంట్ పట్ల చాలా ఆనందంగా ఉన్నారు.. ఆయన సహజంగానే చాలా యాక్టివ్‌గా ఉంటారు. ప్రమోషనల్ ఈవెంట్స్ను చాలా ఎంజాయ్ చేస్తూ చేశారు.

**మీ చిత్రాల్లో మ్యూజిక్‌ను కొంచెం డిఫరెంట్‌గా ప్రయత్నిస్తున్నారు కదా.?**
ఏదైనా సబ్జెక్ట్‌ను బట్టి ఉంటుంది.. శ్యామ్ సింగరాయ్‌కి సాఫ్ట్ మ్యూజిక్ కావాలి... మిక్కీజే మేయర్ చక్కని మ్యూజిక్ ఇచ్చారు.. సైంధవ్ యాక్షన్, ఎమోషన్ లార్జర్‌గా ఉంటాయి.. సంతోష్ నారాయణ్ చాలా అద్భుతంగా చేశాడు.

**వెంకీ 75 వేడుక ఆలోచన ఎవరిది?**
ఇది రానా గారి ఆలోచన.. సినిమా మొదలుపెట్టినపుడు స్పెషల్ చేయాలని అనుకున్నాం.. రానాగారు వేడుక ఆలోచన చెప్పారు.. ఆ క్రెడిట్ రానా గారికి దక్కుతుంది..

**వెంకటేష్, నానితో కలిసి మల్టీస్టార్ చేయాలనే ఆలోచనలో ఉన్నారని విన్నాం?**
అవునండి.. వెంకటేష్‌గారు, నానిగారు నాకు ఇష్టమైన హీరోలు.. ఇద్దరితో విడివిడిగా సినిమాలు చేశాను. వారిద్దరితో మల్టీస్టారర్ మూవీ చేయాలనేది నా డ్రీమ్.. నేను చేయాలని ప్రయత్నిస్తా.. ఎవరు చేసినా ఎంజాయ్ చేస్తారు.

# రవితేజచే 'లవ్ మౌళి' ఆడియో



సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తర్వాత లవ్ మౌళిగా సరికొత్తగాప్రేక్షకులను పలకరించబోతున్నారు. విభిన్నమైన వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంరద దర్శకుడు.. వైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్లతో కలిసి సి స్పేస్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్‌తోపాటు ద యాంథమ్ ఆఫ్ లవ్ మౌళి ..సాంగ్ మంచి స్పందన రాబట్టుకుంది.. ఈ ప్రమోషనల్ కంటెంట్‌లో నవదీప్ డిఫరెంట్‌గా కన్పించటంతోపాటు ఈసినిమా నవదీప్2.0గా అభిమానులు వర్ణిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం ఆడియో జూక్ బాక్స్‌ను మాస్ మహారాజా రవితేజ విడుదల చేసి యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు.. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఈవెంట్‌లో పాటలను వినూత్నంగా విడుదల చేశారు.. ఈసినిమాలోని పాటలను ఎవరైతే పాడారో, వారితోనే ఆ పాటను ఈ ఈవెంట్‌లో పాడించారు. వారిచేతులమీదుగానే విడుదల చేయించారు.. అనంతరం పాటలన్నీ కలిసి ఉన్న జూక్‌బాక్స్‌ను రవితేజ సోషల్‌మీడియా ద్వారా విడుదల చేశారు. నవదీప్ మాట్లాడుతూ, రవితేజగారి చేతులమీదుగా పాటలు విడుదల కావటం ఆనందంగా ఉందన్నారు.. నా ఆలోచన విధానానికి నేనుచేయాలనుకుంటున్న సినిమాలకు లవ్ మౌళి దగ్గరగా అన్పించిందన్నారు.. కార్యక్రమంలో నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.



న్యూ ఫోటో షూట్
నభా నటేష్

# విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు 'కన్నప్ప'తో అవ్రామ్ మంచు ఎంట్రీ

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టుగా రాబోతున్న కన్నప్ప చిత్రం మీదున్న అంచనాలు గురించి అందరికీ తెలిసిందే.. న్యూజిలాండ్‌లో లాంగ్ షెడ్యూల్‌ను పూర్తిచేసుకుని ఇటీవల ఇండియాకు వచ్చింది టీం.. తాజాగా ఈచిత్రం నుంచి మరో అప్‌డేట్‌ను ఇచ్చారు.. ఇపుడు మంచు ఫ్యామిలీ నుంచి మూడోతరం కూడ కన్నప్పలో నటిస్తున్నారు. మోహన్‌బాబు వారసుడిగా విష్ణు మంచు రాగా, విష్ణు మంచు వారసత్వంగా అవ్రామ్ మంచు కన్నప్పతో ఎంట్రీ ఇవ్వబోతున్నాడు.



విష్ణు మంచు తన ఐదేళ్ల కుమారుడు అవ్రామ్ సినిమా రంగ ప్రవేశాన్ని అద్భుతమైన దృశ్యకావ్యమైన కన్నప్పతో మొదలుపెట్టారు. న్యూజిలాండ్‌లో సుందరమైన ప్రకృతి దృశ్యాల నడుమ 90 రోజులు నిర్విరామంగా షూటింగ్ చేసిన సంగతి తెలిసిందే. అవ్రామ్ పాత్రకు కన్నప్పలో ఎంతో ప్రాధాన్యత ఉందని తెలుస్తోంది.. తన కొడుకు ఇలా సినీ ఎంట్రా ఇస్తుండటంపై విష్ణు మంచు స్పందించారు.. ఈ కన్నప్ప సినిమాకు నా జీవితంలో ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. నా కొడుకు అవ్రామ్ కీలక పాత్రలో నటించటం చాలా గర్వకారణం. ఇది కేవలం ఒక చిత్రం మాత్రమే కాదు.. ఇది మా కుటుంబం యొక్క మూడు తరాల కలయికతో వస్తున్న అరుదైన చిత్రం అంటూ పేర్కొన్నారు.

# ఈతరాన్ని మెప్పించే 'శ్రీరంగనీతులు'

యువతరం భావోద్వేగాలతో సినిమాలోని పాత్రలతో తమను తాము ఐడెంట్‌ఫై చేసుకునే కథలతో, సహజగా సాగే మాటలు, మనసుకు హత్తుకునే సన్నివేశాలతో వచ్చే సినిమాలు చాలా అరుదుగా ఉంటాయి.. సరిగ్గా అలాంటి సినిమానే శ్రీరంగ నీతులు.. ఈచిత్రం టీజర్ చూసిన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఇదే ఫీల్ కలుగుతుంది.. ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి ఆహ్లాదకరమై పాత్ర చెప్పే మాటలతో ప్రారంభమైన టీజర్ ఎంతో నాచరుల్‌గా అన్పించే సంభాషణలతో సన్నివేశాలతో ఆద్యంతం ఆకట్టుకునే విధంగా కొనసాగుతుంది.. విభిన్నమైన పాత్రలతో వైవిధ్యమైన సినిమాలతో సినిమాలు చేస్తూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుహాస్, కార్తీక్ రత్నం, రుహాని శర్మ, విరాజ్ అశ్విన్, ముఖ్య తారలుగా రూపొందుతున్న ఈచిత్రానికి ప్రవీణ్‌కుమార్ దర్శకుడు.. రాధాని ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు. చిత్రీకరణ పూర్తిచేసు కుంది.. తాజాగా ఈచిత్రానికి సంబందించిన టీజర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా దర్శకుడు చిత్ర విశేషాలను తెలిపారు.. ఈతరం యువత వారి ఆలోచనలను, వారి ఎమోషన్స్ ఏవిధంగా ఉంటున్నాయి. అనేది ఈచిత్రంలో ఉండే పాత్రల ద్వారా చూస్తామన్నారు.. ఆసక్తికర కథ, కథనాలు ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తాయన్నారు.



# మురళీమోహన్‌చే 'రేవు' టీజర్

ఆధిపత్యం కోసం ఆశ పుట్టిన ప్రతిచోటా చిన్నదో పెద్దదో ఒక యుద్ధమైతే జరగాల్సిందే.. అలాంటి యుద్ధాలు నిత్యకృత్యంగా జరిగే జాలర్ల జీవిత నేపథ్యంలో రూపొందిన యాక్షన్ కల్ట్ ఫిలిం రేవు.. సముద్రంలోని మత్స్య సందప మీద అధిపత్యం కోసం జరిగే పోరాటాన్ని చాలా వాస్తవికంగా తెరకెక్కించిన యువ దర్శకుడు హరినాథ్ పులిచర్లను మనస్ఫూర్తిగా అభినందించారు ప్రముఖ నిర్మాత , సీనియర్ నటుడు మురళీమోహన్.. ఎఆర్‌ఫిలిం టీం , విజయ టాకీస్ సంయుక్త నిర్మాణంలో రూపొందిన రేవు చిత్రం పోస్టర్, టీజర్‌ను మురళీమోహన్ చేతులమీదుగా ఆవిష్కరించారు.. ఈసందర్భంగా యూనిట్‌ను అభినందించారు.. చేపల వేటయే జీవనోపాధి అయిన జాలర్ల జీవిత నేపథ్యంలో రూపొందిన చిత్రమన్నారు.. ఈచిత్రా న్ని చాలా రియలిస్టిక్‌గా తీశారన్నారు.. కొత్తవాళ్లందరూ చక్కగా నటించిన చిత్రమిదని అన్నారు.. చిన్న సినిమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు హరినాథ్ తదితరులు మాట్లాడారు. ఈచిత్రాన్ని ఫిబ్రవరి మొదటివారంలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈచిత్రంలో హీరోగా వంశీరాం, హీరోయిన్‌గా స్వాతి భీమ్‌రెడ్డి నటించారు.



# గోపీచంద్ 'భీమా' టీజర్

స్టార్ హీరో గోపీచంద్, యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా... మేకర్స్ టీజర్ విడుదల చేసి ప్రమోషన్స్‌ని కిక్‌స్టార్ట్‌చేశారు.. ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ హర్ష తెలుగు డెబ్యూ చేస్తున్న ఈచిత్రాన్ని శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మాత కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత... అనే భగవద్గీత శ్లోకాల పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభం అవుతుంది... ఈ రాక్షసుల్ని వేటాడే బ్రహ్మ రాక్షసుడు వచ్చాడ్రా.. అని బ్యాక్‌గ్రౌండ్లఓ వాయిస్ విన్పిస్తుంది.. ఆ తర్వాత ఎద్దుపై కూర్చొని మ్యాసివ్, వైల్డ్ అవతార్‌లో



గోపీచంద్ పరిచయం అయ్యారు.. టీజర్ ఓపెనింగ్ ఆధ్యాత్మిక కంటెంట్‌తో మునులు, దుష్ట శక్తులు కన్పి స్తాయి. గోపీచంద్ పోలీసు అవతార్‌లో మాచోగా కన్పించారు.. ఖాకీలో పవర్ ప్యాక్డ్ లుక్‌లో గోపీచంద్‌ను చూడటం అభిమానులకు, మాస్‌కు పండగ.. టీజర్‌లో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. హర్ష తన అద్భుతమైన టేకింగ్‌తో ఆకట్టుకున్నాడు.. ప్రియభవానీ శంకర్, మాళవిక శర్మ ఈసినిమాలో హీరోయిన్లుగా నటించారు..

# సత్యభామ: భారీ షెడ్యూల్ కంప్లీట్



స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్‌రోల్‌లో నటిసు_న్న చిత్రం సత్యభామ.. ఈచిత్రంలో కాజల్ పవర్ ఫుల్ పోలీసు ఆఫీసర్ పాత్రలో నటిస్తోంది.. సత్యభామ చిత్రానిన అవురమ్ ఆర్ట్స్ పతాకం పై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కపల్లి నిర్మిస్తున్నారు.. మేజర్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ, స్క్రీన్‌ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు.. గత నవంబర్, డిసెంబర్‌లో శరవేగంగా షూటింగ్ జరుపు కుందీ సినిమా.. సత్యభామ సినిమాకు సంబంధించిన భారీ షెడ్యూల్‌ను కంప్లీట్ చేశారు. 35రోజులపాటు సాగిన ఈ షెడ్యూల్‌తో సినిమా చిత్రీక రణ 90 శాతం పూర్తయ్యింది. ఈ షెడ్యూల్‌లో హ్యూజ్ యాక్షన్ సీన్స్ చేసింది కాజల్... ఫైట్‌మాస్టర్ సుబ్బు ఆధ్వర్యంలో ఈ యాక్షన్ సీక్వెన్స్ లను తెరకెక్కించారు.. కాజల్ గతంలో ఎపుడూ కన్పించని యాక్షన్ మోడ్‌లో సత్యభామలో కన్పించబోతోంది.. కాజల్ ఎక్కువగా కాంప్రమైజ్ కాకుండా ఎంతో శ్రమించి ఈ యాక్షన్ సీక్వెన్సులను కంప్లీట్ చేశారు.. సినిమాలో ఈ పోరాట ఘట్టాలు ప్రత్యేక ఆకర్షణ అవుతాయని టీమ్ నమ్ముతోంది.. సత్యభామ బ్యాలెన్స్ షూటింగ్ కంప్లీట్ చేసి త్వరలోనే రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయబోతున్నారు.

# శివ కందుకూరి 'భూతద్ధం భాస్కర్ నారాయణ'



శివ కందుకూరి హీరోగా భూతద్ధం భాస్కర్ నారాయణ సినిమా రూపొందింది.. స్నేహాల , శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈసినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన ఈసినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు చాలా మంచి స్పందన వచ్చింది.. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో టీజర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచింది.. న్యూఏజ్ స్టార్ కంపోజర్ శ్రీచరణ్ పాకాల సంగీతం అందిం చారు. ఈచిత్రం నుంచి టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు.. శ్రీచరణ్ పాకాల స్వరపరిచి స్వయంగా పాడిన ఈ పాట చాలా క్యాచీగా ఉంది.. పురుషోత్తం రాజ్, సురేష్ బనిశెట్టి రాసిన లిరిక్స్ హీరో క్యారెక్టరైజేషన్‌ను ఆకట్టు కునేలా ప్రజెంట్ చేశాయి.. పాటలో విజువల్స్ చాలా ఎట్రాక్టివ్‌గా ఉన్నాయి.. ఫిబ్రవరిలో ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# ఫిబ్రవరిలో 'గేమ్ ఆన్'

గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన చిత్రం గేమ్ ఆన్.. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై దయానంద్ దర్శకత్వంలో రవి కస్తూరి నిర్మించారు..




ఈచిత్రం ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్మాత రవి కస్తూరి మాట్లా డారు.. గేమ్ ఆన్ చిత్రం సెన్సార్ కార్యక్రమా లు పూర్తిచేసుకుందని తెలిపారు.. విడుదల చేసిన రెండు పాటలకు మంచి స్పందన వచ్చిందన్నారు.. త్వరలో మిగతా పాటలు, ట్రైలర్ రిలీజ్ చేసి సినిమాను ఫిబ్రవరి 2న విడుదల చేయనున్నట్టు తెలిపారు.. గీతానంద్ ఈచిత్రంతో హీరోగా నెక్స్ట్ లెవల్‌కు వెళ్తాడన్న నమ్మకం ఉందన్నా రు. అలాగే నేహా సోలంకి తన అందంతో పాటు అభినయంతో ఆకట్టుకుంటుందన్నారు. దర్శకుడు దయానంద్ కథ చెప్పిన దానికన్నా కూడ ఈచిత్రా న్ని అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు.. సినిమా అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు. న్యూఏజ్ కథతో ఈచిత్రం రాబోతోందని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, ఈచిత్రంలో పాత్రలన్నీ గ్రేషేడ్‌లో ఉంటాయన్నారు.. ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. తన జీవితాన్ని చాలించుకునే ఓ వ్యక్తి రియల్ టైమ్ సైకలాజికల్ గేమ్‌లోకి ఎలా ప్రవేశించాడు.. గేమ్‌లోని టాస్క్‌ను ఎలా స్వీకరిం చాడు... అసలు ఆ గేమ్ ఎంచుకోవటానికి కారణం ఏంటి? ఈ గేమ్ ఎవరు ఆడిస్తున్నారు.. అనే అంశాలతో గేమ్ ఆన్ సినిమా తెరకెక్కిందని తెలిపారు.. యాక్షన్, రొమాన్స్, ఎమోషన్స్ ఆకట్టుకుంటాయన్నారు..

# ఉద్యోగులే ఆమె బిడ్డలు..



కొన్ని లక్షల కోట్లకు అధిపతి ఆమె. అయినా సాధారణ చీరకట్టులో సాదాసీదాగాఉండడానికే ఇష్టపడతారు. తన సంస్థలో పనిచేసే ఉద్యోగుల్ని, కార్మికుల్ని.. కన్నబిడ్డలుగా చూసుకుంటారు. అలా తనదైన మంచితనంతో,

నిరాడంబరతతో భారతీయుల మనసులు గెలుచుకున్న ఆమె. ఆర్జనలోనూ ఈ ఏడాది అందరికంటే ముందున్నారు. ఈ ఏడాది అత్యధిక సంపద ఆర్జించిన భారత వ్యాపారవేత్తల జాబితాలో సావిత్రి జిందాల్ అగ్రస్థానంలో నిలిచినట్లు 'బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్' వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఈ శ్రీమంతురాలి గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

మనదేశంలో అత్యంత సంపన్నమైన మహిళగా సావిత్రీ జిందాల్‌కు పేరుంది. ప్రస్తుతం జిందాల్ గ్రూప్ గౌరవ ఛైర్‌పర్సన్‌గా కొనసాగుతోన్న ఆమె. తన భర్త ఓం ప్రకాశ్ జిందాల్ 2005లో ఓ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన తర్వాత ఈ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఈ గ్రూప్‌లో జెఎస్‌డబ్ల్యూ స్టీల్, జెస్‌డబ్ల్యూ స్టీల్ అండ్ పవర్, జెఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, జిందాల్ స్టెయిన్‌లెస్, జిందాల్ సా, జెఎస్‌డబ్ల్యూ హోల్డింగ్స్.. మొదలైన కంపెనీలు ఉన్నాయి. ఆమె సారథ్యంలో తక్కువ సమయంలోనే సంస్థ ఆదాయం వృద్ధి చెందిందంటే.. ఇందుకు ఆమె తీసుకున్న చర్యలు తన వ్యాపారదక్షతే ప్రధాన కారణం అని చెప్పచ్చు.

**ఉద్యోగులకు అమ్మై.....** తమ సంస్థలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులందరినీ తన కుటుంబ సభ్యుల్లానే చూసుకోవాలనేది ఓం ప్రకాశ్ జిందాల్ పట్టుకున్న ఆశయం. ఆయన మరణం తర్వాత కంపెనీ బాధ్యతల్ని భుజాలకెత్తుకున్న సావిత్రి. తన భర్త అడుగుజాడల్లోనే నడుస్తూ ఆయన మాటల్ని నిజం



చేస్తున్నారు. కంపెనీలో పనిచేసే ఉద్యోగుందరినీ తమ కుటుంబ సభ్యుల్లా భావిస్తూ అందరికీ తాను అమ్మయ్యారు. ఇలా ఓవైపు కంపెనీ కార్యకలాపాల్లో భాగం పంచుకుంటూనే.. మరోవైపు హరియాణా రాష్ట్ర మంత్రిగానూ సేవలందించారు. ప్రస్తుతం హరియాణాలోని 'మహారాజా అగ్రసేన్ మెడికల్ కాలేజీ' అధ్యక్షురాలిగానూ కొనసాగుతున్నారు. తొమ్మిదిమంది పిల్లలకు తల్లైన సావిత్రి ఇండియాస్ రిచెస్ట్ మదర్'గానూ పేరు గాంచారు.

**శ్రీమంతురాలు.. సేవామూర్తి !......** ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలన్న సిద్ధాంతాన్ని నమ్ముతారు సావిత్రి. ఇందుకు ఆమె కట్టూబొట్టు, నడవడికే ప్రత్యక్ష నిదర్శనం! తన సంపన్న మహిళల్లో ఒకరిగా నిలుస్తుంటారు. ఫోర్బ్స్, ఫార్చ్యూన్.. వంటి పత్రికలు విడుదల చేసే శ్రీమంతుల జాబితాల్లో.. మహిళల్లో సావిత్రిదే అగ్రస్థానం. ఈ ఏడాది ఆమె సంపద 9.6 బిలియన్ డాలర్లు పెరిగినట్లు, తద్వారా ఈ క్రమంలో ఈ ఏడాది అత్యధిక సంపద ఆర్జించిన భారత వ్యాపారవేత్తల జాబితాలో ఆమె అగ్ర స్థానంలో నిలిచినట్లు పలు ఆంగ్ల పత్రికలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఆమె సంపద విలువ 25.3 బిలియన్‌డాలర్లు. ఆర్జనలోనే కాదు.. సమాజ సేవలోనూ సావిత్రి ముందుంటారు. జిందాల్ ఫౌండేషన్' వేదికగా చిన్నారులకు విద్య, పేద వారికి వైద్య సదుపాయాలు అందించడంతోపాటు, సమాజాభివృద్ధికి సంబంధించిన వివిధ

# 21వ పాశురం



ఏత్తకలంగళ్ ఎదిర్ పొంగి మీదళిప్ప
మాత్తాదే పాల్ శోరియుం వళ్లల్ పెరుం బశుక్కళ్
ఆత్తప్పడైత్తాన్ మగనే అఱివురాయ్
ఊత్తముడై యాయ్ పెరియాయ్, ఉలగినిల్
తోత్తమాయ్ నిన్ఱ శుడరే తుయిలెళాయ్
మాత్తారునక్కు వలితులైన్దున్ వాశఱ్కణ్
ఆత్తాతు వన్దున్న డిపణియు మాప్పోలే
పోత్తియాం వన్దోం పుగళ్న్దేలో రెమ్బావాయ్॥

**ఇరవై ఒకటవ పాట**

పిండకుండగనె పెనుకుండలందు
కుంభవృష్టిగ పాలు కురిసి కురిసి
అవని అంతయు తడసి ఆకశంబున కెగసి
పాల సముద్రము ముంచి పలుదెసల పరుగుతీసి

## తిరుప్పావై

అద్భుతంబుగ తోచు పాడి పశువులున్న
ఆనందగోపుని గారాలపుత్రలెమ్మ
ఆశ్రితుల రక్షకై అవతరించినవాడ
దేదీప్యమానమై వెలుగువాడ
నాల్గువేదాలు చదివి నిన్నరయలేరు
వేదవేదాంగులైన నిన్ ఎరుగలేరు
తామసాదులు వచ్చి నీ పాదములజొచ్చి
శరణు శరణంచు వేడిరి బిక్కచచ్చి
మేల్కొనుము మేల్కొనుము మేల్కొనగరాదా!
నీకు మంగళం మంగళం పాడవచ్చితిమి
ఇహాపరంబెరుగమని వేడవచ్చితిమి.

**భావం:** నందగోపాలుని వద్ద మంచి స్వభావము గల పెద్ద ఆవులు ఎన్నో కలవు. అవి పుష్కలంగా పాలిస్తాయి. అటువంటి నందగోపాలుని కుమారుడా మేలుకో! "అప్రమేయా, తేజస్వరూపా, నీ శత్రువులు బలముడిగి నీ వాకిట నీ పాదములను స్తుతిస్తున్నారు. మేము కూడా నీకు మంగళం పాడుటకు వచ్చియున్నాము. మేలుకో!" అని వెలుపలి గోపికలు కృష్ణుణ్ణి కోరుతున్నారు.

**ఫలం:** వేదార్థ జ్ఞానం. ❒

# ఆకట్టుకునే టాసిల్స్








మెడచుట్టూ ఎంబ్రాయిడరీ.. దాంతో జత కట్టే వరుసల టాసిల్స్ చూడముచ్చటగా ఉన్నాయి కదూ! రంగురంగుల టాసిల్స్‌కి చిప్స్, బీడ్స్, నాణాలను జోడించిన ఈ వస్త్రశ్రేణి యువతనెక్కువగా ఆకట్టుకుంటోంది. పొడవు స్కర్టు, గాగ్రా, వదులైన ప్యాంటు, డ్రేప్డ్ స్కర్టు.. ఇలా ఆధునిక, సంప్రదాయ వస్త్రధారణలు రెండింటితో ఇవి జాత కడుతున్నాయి. పార్టీలు, షాపింగ్.. సందర్భమేదైనా అందరిలో ప్రత్యేకంగానూ నిలుపుతాయి. మీకూ నచ్చాయేమో చూడండి.






## చెలి చిట్కా



ఒక టొమాటోని మెత్తగా గుజ్జు చేసుకొనిఓట్స్, పెరుగు ఒక చెంచా చొప్పున కలుపుకోవాలి. ముఖం మిఒత్తానికి సమానంగా రాసుకోవాలి. 20 నిమిషాల తర్వాత చన్నీళ్లతో కడిగితే సరి. ఇలా చేస్తే చర్మానికి తేమ అంది ముఖం తాజాగా ఉంటుంది. ❒

## ఆరోగ్య భాగ్యం

# సెరిబ్రల్‌పాల్సీ లక్షణాలు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

పిల్లల మెదడులోని సెరిబ్రల్ మోటార్ కార్టెక్స్‌లోని జీవకణాలు దెబ్బతినడం వల్ల లేదా పక్షవాతం రావడం వల్ల ఏర్పడే న్యూరాలాజికల్, మస్కులార్ ప్రాబ్లమ్‌నే సెరిబ్రల్ పాల్సీ అంటారు. దీంతో బాధపడేవారి సంఖ్య మనదేశంలో 25-30 లక్షల దాకా ఉంది. ప్రతి వెయ్యి మందిలో ముగ్గురు సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్నారు. దీన్ని 5వ శతాబ్దంలో పిల్లల్లో గుర్తించడమైనది. 19వ శతాబ్దంలో విలియం జాన్ లిటిల్ దీనికి 'లిటిల్స్ డిసీజ్' అని పేరు పెడితే విలియం ఆస్టర్ 'సెరిబ్రల్ పాల్సీ' అని పేరు పెట్టడమైనది. ఇది పుట్టుకతో లేదా నెల లోపలే గుర్తిస్తే దీన్ని కంజెనిటల్ సెరిబ్రల్ పాల్సీ అంటారు. ఇది జెనటిక్ కారణాల వల్ల 85% మందిలో వస్తుంది. ఇది చిన్న పిల్లలప్పుడు అంటే 2-3 సంవత్సరాలలో వస్తే దీన్ని 'అక్వైర్డ్ సెరిబ్రల్ పాల్సీ' అంటారు. ఇది పిల్లల్లో ఇన్ఫెక్షన్స్, గాయాలు, వ్యాధుల వల్ల 15% మందిలో వస్తుంది.

**కారణాలు:** వంశపారం పర్యంగా, జెనిటిక్ కారణాల వల్ల , మేనరికాలు దగ్గరి బంధుత్వాల్లో జరిగే వివాహాల వల్ల, పుట్టుకతోనే మెదడులో అనారోగ్యం వల్ల కూడా సెరిబ్రల్ పాల్సీ వస్తుంది. గర్భనిరోధక మాత్రలు, సాధనాలు వాడే వారిలో ఒక్కొక్కసారి వాడేటప్పుడు వారికి తెలియకుండానే గర్భం నిలబడినపుడు, గర్భస్త శిశువులోని జీవకణాలు దెబ్బ తింటాయి. నెలలు నిండి ఆల స్యంగా డెలివరీ అయినప్పుడు, కాన్పు కష్టమైనప్పుడు, సిజేరియన్, ఫోర్ సెప్స్ డెలివరీలో బిడ్డకు తగిలే గాయాల వల్ల రావచ్చు. డెలివరీ సమయంలో తల్లికి థైరాయిడ్, రక్తపుపోటు ఎక్కువగా ఉన్న, ప్రీఎంక్లాప్సియా, టాక్సీమియా వంటి స్థితిలోను, ఫిట్స్ వచ్చినపుడు, రక్తస్రావం ఉన్నప్పుడు బిడ్డకు సెరిబ్రల్‌పాల్సీ రావచ్చు. ప్రెగ్నెన్సీగా ఉన్న మొదటి మూడు నాల్గు నెలల్లో చికెన్‌పాక్స్, జర్మన్ మీజిల్స్, హెర్పిస్, సిఫిలిస్, సైటోమెగలో వైరస్, జికా వైరస్, టాక్సోప్లాస్మోసిస్ వచ్చిన బిడ్డకు చెవుడు, మూగ, పిచ్చి గుండెజబ్బులు, కాటరాక్ట్, సెరిబ్రల్ పాల్సీ వస్తాయి. కాన్పు సమయంలో పిండం మీద వత్తిడి కలిగినా, బిడ్డకు సరైన ఆక్సిజన్ కొరవడినా, ప్రమాదాలు, మెంటల్‌షాక్. తలరే దుబ్బ తగిలినప్పుడు, తల్లీ రక్తంలో ఆర్‌హెచ్ ఫ్యాక్టర్ ఉన్నా, ఆల్కహాల్, గంజాయి పొగత్రాగడం వంటి మత్తు పదార్థాల వాడకం అలవాట్లున్నా బిడ్డకు హాని కల్గుతుంది. గర్భవతుల్లో వాంతులు నివారించడానికి వాడే థాలిడోమైడ్ మందులు వల్ల, ఆస్మా, కేన్సర్, లెప్రసీ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు వాడే మందుల వల్ల, ఇష్టానుసారం వాడే ఆంటి బయాటిక్స్, విటమిన్ల లోపం వల్ల కూడా ఇది వచ్చే అవకాశముంది. నెలలు నిండకుండా పుట్టేటప్పుడుగాని, గర్భంలోనే బిడ్డకు పచ్చ కామెర్లు, మెనింజైటిస్, వైరల్ ఎన్‌సెఫలైటిస్, బ్లూ బేబీ వంటి వ్యాధుల వల్ల మెదడు దెబ్బతిన్నా ఈ ప్రమాదం వచ్చే అవకాశం ఉంది. బిడ్డ పుట్టిన తర్వాత పోషకాహారలోపం క్రింద పడినా, తల, వెన్నెముకకు దెబ్బ తగిలినా, టీకాలు ఇప్పించకపోయినా, నిరాదరణ వంటివి మానసిక, శారీరక అంగవైకల్యానికి దారి తీస్తుంది.

**రకాలు :** ఇది బ్రెయిన్ సెల్స్ దెబ్బ తిన్న పరిమాణాన్ని బట్టి, జీన్స్ బట్టి, దీనికి గురైన అవయవాల్ని, రోగి స్థితిని బట్టి 5 రకాలుగా ఉంటుంది.

**స్పాస్టిక్ రకం :** ఇది 80% మందిలో ఉంటుంది. కాళ్ళు చేతుల్లోని సెంబ్రల్ సెల్స్ బిగుసుకొని పోవడం వల్ల బిగువైన కండరాలు కలిగి కదలడం కష్టంగా ఉంటుంది.

**అథిలాయిడ్ రకం :** ఈ స్థితిలో రోగి కండరాలు మరీ వదులుగా ఉండడం వల్ల వాటిలో పటుత్వం లేకుండా ఉంటుంది. ఏ వస్తువునూ సరిగా పట్టుకొనలేక జారవిడవడంర నడుస్తూ క్రిందపడడం ఉంటుంది. చచ్చుగా ఉంటారు. 3. అటాక్సిన్ రకం : తమ కదలికల మీద తమకు అదుపు లేకుండా ఉండడం, బ్యాలెన్స్ లేకపోవడం, నడుస్తూ పడిపోతుంటారు.

**ట్రెమర్స్ రకం :** ఈ స్థితిలో రోగి శరీరం అదురుతున్నట్లు ఫిట్స్ లాంటి జర్క్స్ ఉంటాయి.

**మిక్స్‌డ్ రకం :** కొందరిలో 2-3 రకాలు కల్గి ఉంటాయి. ఇది బిడ్డ మెదడుపైన, శరీరంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ❒

# వాడిన పూలతో సువాసన !

పెరట్లో పూలు పూస్తే చాలు.. దేవుడికో, జడలోనో అలంకరించేస్తాం. తర్వాత వాటిని వ్యర్థంగా భావించి తీసి బయట పారేస్తాం. కానీ, వీటితో బోలెడు ప్రయోనాలున్నాయని మీకు తెలుసా !

❖ సీజన్‌లో బంతిపూలు ఎక్కువే పూస్తుంటాయి. పండగల్లో అలంకరణలోనూ ఎక్కువగానే వాడతాం. అవి కాస్తా ఎండిపోయాక తీసి పారేయకండి. వీటితో ఇంట్లోకి దోమలు, కీటకాలు రాకుండా చేయొచ్చు. ఇందుకోసం మిక్సీ జార్‌లోకి గుప్పెడు బంతి పూల రేకల్ని తీసుకుని, అందులో కాస్త బేకింగ్ సోడా, మూడు వెల్లుల్లి రెబ్బలు, కొన్ని నీళ్ల కూడా చేర్చి మెత్తగా రుబ్బు కోవాలి. దీన్ని వడ కట్టి ఓ స్ప్రే సీసాలోకి నింపి ఉదయం, సాయంత్రం కిటికీలూ, మూలల్లో చల్లితే సరి. లోపలకేవీ రావు.

❖. అందమైన గులాబీలు వాడిపోయాక పరేయొద్దు. వీటిని రేకలుగా విడదీసి, కాస్త మైనం కలిపి మిక్సీలో వేసి మెత్తగా చేయండి. దీనికి రెండు చుక్కల రోజ్ ఆయిల్‌ని చల్లి ఈ మిశ్రమాన్ని గాజు సీసాలో పోసి మధ్యలో దారం ఉంచాలి. ఆపై దాన్ని రోజంతా ఫ్రిజ్‌లో ఉంచితే సరి. దీన్ని వెలిగిస్తే ఇల్లంతా వెలుగులు నిండడమే కాదు. సువాసనా వెదజల్లుతుంది.

❖. అలానే మల్లె, సంపంగి వంటి సువాసన ఇచ్చే పూలలో కొద్దిగా రోజ్ వాటర్ కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని వడకట్టి అందులో కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ వేసి గదిలో స్ప్రే చేసుకుంటే తాజా అనుభూతి కలుగుతుంది. ❏



# ముత్యాల ముగ్గు

16 చుక్కలు
4 వరుసలు
4 వరకు





చందరి తన్మయి
ఎస్.ఆర్.నగర్ , హైదరాబాద్

21 చుక్క
9 వరుసలు
9 వచ్చే వరకు



.టి.యమ్. దమయంతి
సనత్‌నగర్

# గాయాల మంటకు ఇంటి చికిత్స..



**తాలింపు చెదిరి మీద పడటం.. ఏ కుక్కరో చిమ్మి గాయాలవ్వడం మనకు అనుభమే. వాటిని నిర్లక్ష్యం చేయకుండా వంటింట్లో దొరికే వాటితో నయం చేసుకోవచ్చు.**

❖ కాలిన గాయాలని అలాగే వదిలేస్తే అవి బొబ్బలెక్కి మచ్చలు పడుతుంటాయి. బదులుగా కలబంద గుజ్జుని రాసి చూడండి. ఉపశమనం ఉంటుంది. దీనిలోని గ్లూకోమానస్ అనే పదార్థాం కొలాజెన్‌ని ఉత్పత్తి చేసిచర్మాని పూర్వపు స్థితిని తీసుకొస్తుంది.

❖ కాలిన గాయాలకు తేనె కూడా బాగానే పనిచేస్తుంది. దీనిలోని యాంటీఇన్ఫ్లమేటరీ,యాంటీ ఫంగల్,యాంటీ బాక్టీరియల్ లక్షణాలు గాయాన్ని వేగంగా తగ్గిస్తాయి. ❖. బ్లాక్ టీ కాలిన గాయాలకు చక్కని ఉపశమనం కలిగిస్తుంది. కాలిన చోట శుభ్రంగా కడిగి.. చల్లని నీటిలో ముంచి తీసిన టీ బ్యాగ్ ఉంచాలి. ఉపశమనం ఉంటుంది. తేలికపాటి గాయాలకు ఆలు మంచి మందు, బంగాళదుంప రసాన్ని మంటపుడుతున్న ప్రాంతంలో రాస్తే వేగంగా ఉపశమనం పొందొచ్చు.

❖ ఉలిపాయ రసంలోని సల్ఫర్‌కి నొప్పి, బొబ్బలు ఏర్పడకుండా చేసే శక్తి ఉంది. కాలిన చోట ఉల్లిపాయ పేస్ట్‌ని పల్చగా రాసి చూడండి. ❏

**ముగ్గులకు ఆహ్వానం....** మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్: cheli@vaartha.com



## సఫారీ సిరీస్‌లో బుమ్రా అరుదైన ఘనత

**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో అద్భుత బౌలింగ్‌లోరాణించిన బుమ్రా అరుదైన ఘనత సాధించాడు. రోజున్నరలోనే రెండో టెస్టు ముగియడంపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటరన్సన్ ఆసకినతకరంగా మాట్లాడాడు. రంజీల్లోకి అడుగుపెట్టిన అతిపిన్న వయసైఉక్కడిగా బీహార్‌కుర్రాడు రికార్డు సాధించాడు. ఒకే మైదానంలో అత్యధిక వికెట్లు తీసిన రెండో పర్యాటక బౌలర్‌గా బుమ్రానిలిచాడు. ఈక్రమంలో ప్రముఖ స్పిన్నర్ షేన్ వార్న్‌ను అధిగమించాడు. అందరికంటే ఎకునకవగా ఇంగ్లండ్ మాజీ బౌలర్ కొలిన్ 25 వికెట్లు తీయగా బుమ్రా 18 వికెట్లతో రెండోస్థానంలో ఉన్నాడు. షేన్‌వార్న్ 17 వికెట్లు తీసాడు. దక్షిణాఫ్రికాలో అత్యధిక సార్లు ఐదు వికెట్లకంటే ఎక్కువ తీసిన భారత బౌలర్ల జాబితాలో జవగళ్ శ్రీనాథ్ సరసన నిలిచాడు. దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా (సేన) దేశాల్లో ఐదు వికెట్ల ప్రదర్శనలను బుమ్రా ఆరుసార్లుచేసాడు. ఈ జాబితాలో కపిల్‌దేవ్ ఏడు వికెట్లతో ముందున్నాడు.

# టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌లో భారత్ టాప్

## ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మాత్రం సెకండ్



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌డ్రాచేసుకున్న భారత్‌ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో అగ్రస్థానానికి చేరింది. కానీ ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్‌లో మాత్రం రెండోస్థానానికే పరిమితం అయింది. ఈ సిరీస్‌కుముందువరకూ ఆసీస్‌తో కలిసి భారత్ సంయుక్తంగడా 118 పాయింట్లతో ఉంది. తొలి టెస్టులో ఓడిపోవడం రెండోమ్యాచ్‌లో టీమిండియా గెలవడంతో సిరీస్ 1-1తో సమం అయింది. మరోవైపు ఆస్ట్రేలియా మాత్రం పాకిస్థాన్‌పై మూడు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

ఆ సిరీస్‌ను దకినకంచుకోవడంతో ఐసిసి ర్యాంకింగ్స్‌లోను ఆసీస్ 118 పాయింట్లతో అగ్రస్థానానికి చేరింది. టీమిండియా 117 పాయింట్లతోరెండో ప్లేస్‌లోనే ఉంది. అంతకుముందు విడుదలయిన ప్లేయర్ల ర్యాంకుల్లో విరాట్‌కోహ్లీ తొమినమదో ర్యాంక్‌లో ఉన్నాడు. రెండేళ్ల తర్వాత టాప్ పదిలోకి వచ్చాడు. జనవరి 25నుంచి ఇంగ్లండ్‌లో ఐదు టెస్టుల సిరీస్‌ప్రారంభం కానుంది. ఆ సిరీస్‌ను టీమిండియా సొంతంచేసుకుంటే మళ్లీ అగ్రస్థానంలోకి దూసుకురావడం కష్టమేమీ కాదు. గత ఏడాది వన్డే క్రికెటర్ల నామినేషన్‌పరంగా ముగ్గురుభారత ఆటగాళ్లు ఉన్నారు. వరల్డ్‌కప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచిన విరాట్‌కోహ్లీ, అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ మహనమద్ షమీతోపాటు వన్డేల్లో డబుల్‌సెంచరీచేసిన శుభ్‌మన్‌గిల్ ఉన్నాడు. వీరితోపాటు న్యూజిలాండ్‌క్రికెటర్ డారిల్‌మిచెల్ నామినేషన్‌లో చోటుసంపాదించాడు. మహిళల విభాగంలో ఆసీస్‌కు చెందిన ఇద్దరు ఇంగ్లండ్ న్యూజిలాండ్ జట్లనుంచి చెరొకరు నామినేషన్ సాధించారు.




## అఫ్ఘాన్ సిరీస్‌తో మళ్లీ కోహ్లీ, రోహిత్ జోడీ!

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో సిరీస్ తర్వాత కోహ్లీ, విరాట్‌లకు మరో కొత్తబాధ్యతలు వస్తున్నాయి. భారత్ ఆఫ్ఘనిస్తాన్‌లమధ్య మూడు టి20ల సిరీస్ జరుగనున్నది. జనవరి 11న మొహాలి వేదికగా తొలిమ్యాచ్, 14న ఇండోర్‌లో రెండో టి20 మ్యాచ్‌జరుగుతుంది. చివరిమ్యాచ్ బెంగళూరు వేదికగా జరుగుతుంది. ఆఫ్ఘన్ సిరీస్‌కు బుమ్రా,సిరాజ్‌కు విశ్రాంతినివ్వాలని సెలక్టర్లు భావిస్తున్నారు. ఈనెల 25నుంచి ఇంగ్లండ్‌తోఐదు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుండటంతో ఈ స్టార్‌ప్లేసర్లపై పనిభారం తగ్గిస్తున్నారు. జట్టుకు గాయంతో దూరం అయిన పాండ్య, సూర్యకుమార్‌యాదవ్‌లకు కూడా విశ్రాంతినిస్తున్నారు.

అందుకే ఈసిరీస్‌కు మరోసారి యువప్లేయర్లకు ఛాన్స్ వస్తుంది. అయితే ఆఫ్ఘన్ సిరీస్‌లో విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మలు ఆడతారని అంచనా. ఇదనదరూ భారత్ తరపున పొట్టిఫార్మాట్‌కు దూరం అయి 14 నెలలు దాటింది. చివరిగా 2022లో జరిగిన టి20 ప్రపంచకప్‌లో సెమీఫైనల్స్ ఆడారు. ఆ తర్వాత టి20 ఫార్మాట్‌కుదూరం అయ్యారు. అందువల్లనే మరికొన్ని నెలల్లో టి20 ప్రపంచకప్ జరగనున్నందున స్టార్‌క్రికెటర్ల జోడీని మళ్లీ జట్టులోకి తీసుకువస్తోంది. అందుకే ఆఫ్ఘన్‌స ఇరీస్‌కు ముందు ఎంపికచేస్తోంది.

## ఆర్కా కంపెనీ భాగస్వాములపై

# ధోనీ చీటింగ్ కేసు



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ మరోసారి వార్తల్లోకి వచ్చారు. క్రికెట్ అకాడమీ విషయంలో ధోనీ భాగస్వామిగా ఉన్న ఒక కంపెనీ ఆయన్ను 15కోట్లమేర మోసగించిం ది. దీనితో ఆ భాగస్వామ్యంనుంచి వైదొలిగిన ఆయన వారిపై క్రిమినల్‌కేసు పెట్టారు. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అకాడమీలు ఏర్పాటుచేసేందుకు ఆర్కా స్పోర్ట్స్ అండ్‌మేనేజ్‌మెంట్ లిమిటెడ్‌సంస్థ 2017లో ధోనీతో ఒప్పందంచేసుకుంది. దీనిప్రకారం ఆర్కాస్పోర్ట్స్ ఫ్రాంచైజీ ఫీజులు, లాభాల్లో వాటానుక్రికెటర్‌కు చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఒప్పందం షరతులను పాటించడంలో కంపెనీ విఫలం అయింది. దీనిపై ఆర్కా స్పోర్ట్స్‌కు చెందిన మిహిర్ దివాకర్ సౌమ్య విశ్వాస్‌తో చర్చించినా ఫలితం లేకపోవడంతో ఆ ఒప్పందంనుంచి ధోనీ వైదొలిగారు. 2021 ఆగస్టు 15న ఆర్కాస్పోర్ట్స్‌కు ఇచ్చిన అథారిటీ లెటర్‌ను ఆయన రద్దుచేసుకున్నారు. తర్వాత పలు సార్లు లీగల్‌:నోటీసులు పంపించారు. అయినప్పటికీ అటువైపునుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ధోనీ తాజాగా కోర్టును ఆశ్రయించారు. మిహిర్, దివాకర్, సౌమ్య విశ్వాస్‌పై రాంచీ కోర్టులోక్రిమిల్‌కేసులు దాఖలుచేసినట్లు ఆయన తరపున ఆ్యయవాది వెల్లడించారు ఒప్పందాన్ని ఉల్లంఘించి ఆర్కాస్పోర్ట్స్ చేసిన మోసం కారణంగా ధోనీకి 15 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. దీనితో వారిద్దరిపై క్రిమినల్‌కేసు నమోదయింది. ధోనీ క్రికెట్ అకాడమీ పేరుతో ఆర్కాస్పోర్ట్స్ దేశంలోప లు చోట్ల అకాడమీలు ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇకదుబాయ్‌లో నూతన సంవత్సర వేడుకలు చేసుకున్న ధోనీ ఇటీవలే స్వదేశానికి తిరిగొచ్చారు. ఈ ఏడాదిజరగబోయే ఐపిఎల్‌కోసం సిద్ధం అవుతున్నారు.

## కొత్త ఐపిఎల్‌కు శక్తివంతమైన

# ముంబయి ఇండియన్స్ టీమ్

**ముంబయి:** వేలం తర్వాత ఐపిఎల్ 2024 కోసం ముంబయి ఇండియన్స్ స్మార్ట్‌గా తయారయింది. అందుబాటులోని బడ్జెట్‌ప్రకారం కావాల్సిన వారిని మాత్రమే కొనుగోలుచేసింది. ఈమినీ వేలంలో ముంబయి ఇండియన్స్ 17.75 కోట్ల పర్స్‌మనీతో బరిలోకి దిగింది. తక్కువ సొమ్ములే ఉన్నా ఎనిమిది మంది కత్తిలాంటి ఆటగాళ్లను కొనుగోలుచేసింది. వీరిలో నలుగురుఓవర్సీస్ ఆటగాళ్లు ఉండగా మరో నలుగురు స్వదేశీ ప్లేయర్లు ఉన్నారు. జోఫ్రా ఆర్చర్‌కు బదులుగా దక్షిణాఫ్రికానుంచి గెరాల్డ్ కోయిట్జీని కొనుగోలుచేస్తే మరో ఓవర్సీస్ పేసర్‌స్లాట్‌ను భర్తీ చేసేందుకు జూనియర్ మలింగగా గుర్తింపుపొందిన శ్రీలంక బైలర్ నువాన్‌తుషార్‌ను సాధించింది. స్పిన్ ఆల్‌రౌండర్‌గా ఆఫ్ఘన్ స్పిన్నర్ మహనమద్‌నబీనీ తీసుకుంది. మొత్తం ఆటగాళ్లు ఇపుడు జట్టుపరంగా 25 మందివరకూ ఉన్నారు. ఇంకా జట్టుపర్స్‌లో 1.05 కోట్లు ఉన్నాయి. వేలానికి ముందే గుజరాత్ టైటాన్స్‌కెప్టెన్ హార్దిక్ పాండ్యాను ట్రేడింగ్‌లో సాధించింది. వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ రొమారియో షెపర్డ్‌ను ఎల్‌ఎస్జీనుంచి ట్రేడింగ్‌చేసింది. 50 లక్షలకనీసధరకే కొనుగోలుచేసింది. ఇక ముంబయి ఇండియన్స్ పూర్తిజట్టులో కోయిట్జీ, దిల్షాన్ మధుషంక, శ్రేయస్ గోపాల్, నువాన్ తుషార్, నమాన్‌ధిర్,అన్షుల్ కంబోజ్, మహ్మద్ నబీ, శివాలిక్‌శర్మ, రోహిత్‌శర్మ డెవాల్డ్ బ్రెవిస్ సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, తిలక్‌వర్మ, టీమ్‌డేవిడ్ విష్ణువినోద్, అర్జున్ టెండూల్కర్ శామ్స్‌ములాని నేహాల్ వధేరా, జస్‌ప్రీత్‌బుమ్రా, కుమార్ కారినతకేయ, పియూష్ చావ్లా, ఆకాశ్‌మధ్వాల్, జాసన్ బ్రెహండార్ఫ్, రొమారియో షెపర్డ్ హార్దిక్ పాండ్యాలు ఉన్నారు.

# ప్రగతిపథంలోకి భారత్: ఐక్యరాజ్యసమితి నివేదిక

**న్యూఢిల్లీ, జనవరి 5:** ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతోందని ఐక్యరాజ్యసమితి నివేదిక తెలిపింది. 2024లో భారత వృద్ధిరేటును 6.2 శాతంగా అంచనా వేసింది. ఈ మేరకు 'ప్రపంచ ఆర్థిక పరిస్థితి, అవకాశాలు 2024' పేరిట ఐక్యరాజ్య సమితిలోని 'ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం' శుక్రవారం నివేదిక విడుదల చేసింది. భారత వృద్ధిరేటు 2024లో 6.2 శాతానికి చేరుకుంటుందని అంచనా వేసినా, 2023 అంచనా అయిన 6.3శాతంతో పోలిస్తే ఇది తక్కువ. ఈ యేడాది వృద్ధికి బలమైన దేశీయ గిరాకీ, తయారీ, సేవల రంగాల నుంచి మద్దతు లభిస్తుంది. చైనాలో ప్రభుత్వ మౌలిక సదుపాయాల పెట్టుబడులు ప్రైవేట్ పెట్టుబడుల కొరతను పాక్షికంగా భర్తీ చేస్తున్నాయి. అయినప్పటికీ, స్థిరాస్తి రంగంలోని సవాళ్ల వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థలో ఎదురుగాలులు వీస్తున్నాయి. అందుకు భిన్నంగా భారత్‌లో ప్రభుత్వ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, బహుళజాతి కంపెనీల పెట్టుబడుల్లో గణనీయ వృద్ధి నమోదైంది. ఆర్థిక కార్యకలాపాల తీరును తెలియచేసే మ్యానుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్‌ఇండెక్స్ (పిఎంఐ)' 2023 మూడో త్రైమాసికంలో ఒక్క భారత్ మినహా ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలన్నింటిలో క్షీణించింది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల కంటే అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే పెట్టుబడులు బలంగా ఉన్నాయి. దక్షిణాసియాలో ముఖ్యంగా భారత్‌లో 2023లో పెట్టుబడుల సెంటిమెంట్ బలంగా ఉంది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు తమ సరఫరా గొలుసులను వైవిధ్యీకరిస్తున్నాయి. దీంతో అనేక దేశాలు భారత్‌ను ప్రత్యామ్నాయ తయారీ కేంనరదంగా చూస్తున్నాయి. ఇది భారత్‌కు కలిసొస్తుంది. 2023లోనూ ప్రకృతి విపత్తులు దక్షిణాసియా ప్రాంతాన్ని ప్రభావితం చేశాయి. జులై, ఆగస్టులో భారత్, నేపాల్, బంగ్లాదేశ్‌లోని చాలా ప్రాంతాలు అనావృష్టిని ఎదుర్కొన్నాయి. పాకిస్థాన్‌లో మాత్రం సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. భారత్‌లో ఆగస్టు నెలలో గత నాలుగు దశాబ్దాల్లోనే అత్యంత తక్కువ వర్షపాతం నమోదైంది. దీంతో ప్రధాన పంటల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడింది. ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న అనిశ్చితి నేపథ్యంలో ప్రపంచ జిడిపి వృద్ధి 2023లో 2.7 శాతం నుంచి 2024లో 2.4శాతానికి తగ్గుతుందని అంచనా.




## బ్రూక్‌ఫీల్డ్ చేతికి అమెరికన్ టవర్స్ భారత్ బిజినెస్

**న్యూఢిల్లీ, జనవరి 5:** భారత టెలికం రంగంలో మరో భారీ ఒప్పందం ఖరారైంది. 'అమెరికన్ టవర్ కార్పొరేషన్ (ఎటిసి)' భారత వ్యాపారాన్ని కెనడాకు చెందిన బ్రూక్‌ఫీల్డ్ సొంతం చేసుకోనుంది. ఈ కొనుగోలు ఒప్పందం విలువ రెండు బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.16,500 కోట్లు పేర్కొంటూ శుక్రవారం ఓ సంయుక్త ప్రకటన విడుదలైంది. దీనికి నియంత్రణా పరమైన అనుమతులు రావాల్సి ఉంది. ఎటిసి ఇండియా పోర్ట్‌ఫోలియోలో దేశవ్యాప్తంగా 78వేల సైట్లు ఉన్నాయి. భారత టెలికం రంగంలో బ్రూక్‌ఫీల్డ్‌కు ఇది మూడో కొనుగోలు. 2022లో ఈ కంపెనీ దేశంలో 5వేల ఇండోర్ బిజినెస్ సొల్యూషన్ సైట్లు, స్మాల్ సెల్ సైట్లను సొంతం చేసుకుంది. తద్వారా టెలికం ఆపరేటర్లు 5జి నెట్‌వర్క్‌ను మారుమూల ప్రాంతాలకూ విస్తరించేందుకు తోడ్పాటునందించింది. 2020లో రిలయన్స్ ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ హోల్డింగ్స్ లిమిటెడ్ నుంచి 1,75,000 టవర్లను కొనుగోలు చేసింది. 'భారత దేశంలో మా టెలికం టవర్ పోర్ట్‌ఫోలియోను విస్తరించాలనుకుంటున్నాం. తద్వారా మా కస్టమర్లు, భాగస్వాముల కోసం విస్తృత శ్రేణి పరిష్కారాలను అందిస్తాం. ఎటిసి ఇండియా వంటి వ్యూహాత్మక కొనుగోళ్ల ద్వారా డిజిటల్ కనెక్టివిటీని విస్తృతం చేస్తాం. టెలికం మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి కట్టుబడి ఉన్నాం' అని బ్రూక్‌ఫీల్డ్ ఇండియా ఎంటి అర్పిత్ అగర్వాల్ అన్నారు. భారత్‌లో ఈ కంపెనీ నిర్వహణలో 25 బిలియన్ డాలర్లు విలువ చేసే ఆస్తులున్నాయి. మౌలిక, స్థిరాస్తి, పునరుత్పాదక ఇంధనం, ప్రైవేట్ ఈక్విటీ రంగాల్లో ఇవి విస్తరించాయి.




## కెసి ఎనర్జీ లిస్టింగ్ జోష్

**ముంబై, జనవరి 5:** కెసి ఎనర్జీ షేర్లు 367 శాతం లాభంతో రూ.252 వద్ద మార్కెట్లో లిస్టయ్యాయి. ఐపిఒలో ఇన్వెస్టర్లు కేసీ ఎనర్జీ షేర్లను గరిష్ఠ ఇష్యూ ధర రూ.54కి పొందారు. దీంతో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు తొలిరోజే ఒక్కో షేరుపై రూజ.198 చొప్పున భారీ లాభాన్ని ఆర్జించారు. అయితే లిస్టింగ్ అయిన వెంటనే అనేక మంది లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో షేర్లు 5శాతం లోయర్ సర్క్యూట్‌కు చేరి రూ.239.45 వద్దకు చేరుకున్నాయి. వాస్తవానికి కంపెనీ ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో జాబితా చేయబడిం ది. ఈ క్రమంలో లాట్ పరిమాణాన్ని 2000 షేర్లుగా నిర్ణయించింది. ఈ ఐపిఒలో షేర్లను కొనుగోలు చేసేందుకు రిటైల్ ఇన్వె స్టర్లు ఒక్కోలాట్‌కోసం కనీస పెట్టుబడిగా రూ.1,08,000పెట్టుబడిగా పెట్టారు. అయితే ఒకలాట్ షేర్లు పొందిన వ్యక్తి తొలిరోజు రూ.3,96,000 భారీ లాభాన్ని అందుకున్నారు. కేసీ ఎనర్జీ ఐపిఒ మొత్తంగా 1,052.45 సార్లు సబ్ స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల వర్గం 1,311.10రెట్, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకోటా 1,668.97 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 127.71 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కె ట్ల నుంచి రూ.156.93 కోట్లను సమీకరించింది. ఈ ఐపిఒ కోసం ప్రైస్




## వాణిజ్యం

## ప్రపంచ దేశాలపై డాలర్ పెత్తనం..అగ్రరాజ్యానికి భారీ షాక్!

**వాషింగ్టన్, జనవరి 5:** అగ్రరాజ్యం అమెరికాకు భారీ షాక్. ఈ యేడాది ప్రపంచంలో పలు దేశాలు వ్యాపార నిమిత్తం వినియోగించే డాలర్‌ను ఇకపై తాము వినియోగించబోమని, సొంత కరెన్సీతో సంబంధిత లావాదేవీలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని 20 దేశాలు తీర్మానించుకున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ వాణజ్యం అంటే మనకు టక్కున గుర్తుకొచ్చేది అమెరికన్ డాలర్. ప్రపంచంలోనే 95శాతం దేశాలు అమెరికన్ డాలర్ ఆధారంగా వ్యాపారాన్ని కొనసాగిస్తూ వస్తున్నాయి. అయితే ఇకపై ట్రెండ్ మారనుంది. ఇప్పటికే బ్రిక్స్ దేశాలు అమెరికా డాలర్ వినియోగాన్ని తగ్గించేశాయి. సొంత కరెన్సీని ఆయా వాణిజ్య లావాదేవీలకు ఉపయోగిస్తున్నాయి. అయితే తాజాగా మరిన్ని బ్రిక్స్‌లో కూటమైన దేశాలు, ఆసియన్ దేశాలు డాలర్ పెత్తనాన్ని అంగీకరించడం లేదు. సొంతంగా తమ స్థానిక కరెన్సీని మాత్రమే ఉపయోగించుకునేందుకు సిద్ధమయ్యాయి. అటు బ్రిక్స్ కూటమితో పాటు ఆసియన్ దేశాలు కూడా డాలర్ ఆధిపత్యానికి చెక్ పెట్టనున్నాయి. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు లాంటి అంతర్జాతీయ సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యం పెంచేందుకు, గళాన్ని వినిపించేందుకు 2006లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనాలకు 'బ్రిక్' కూటమి ఏర్పాటైంది. 2010లో దక్షిణాఫ్రికా చేరాక అది బ్రిక్స్‌గా అవతరించింది.



తాజాగా మరో 5 దేశాలకు బ్రిక్స్ కూటమిలో సభ్యత్వం ఇస్తూ ప్రభుత్వం అధ్యక్షత వహిస్తున్న రష్యా ఒక ప్రకటన విడుదల చేసింది. కొత్తగా ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వచ్చి చేరాయి. ప్రస్తుతం బ్రిక్స్ 10 దేశాల కూటమి అమెరికన్ డాలర్ వినియోగాన్ని విరమించుకోనున్నాయి. అదే సమయంలో 10 ఆసియన్ దేశా లు బ్రూనై, కంబోడియా, ఇండోనేషి యా, లావోస్, మలేసియా, మయ న్మార్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయి లాండ్, వియత్నాంలు వ్యాపార లావా దేవీలకు యుఎస్ డాలర్ సొంత కరెన్సీ ని వినియోగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఫలితంగా ఈ యేడాది అదనంగా మరో 16 దేశాలు ఈ డి-డాలరైజేషన్ మిషన్‌లో చేరతాయని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఇది బలీయమైన ప్రపంచ ఆర్థిక కూటమిగా బ్రిక్స్ స్థానాన్ని


# ఆసియా బిలియనీర్ మళ్లీ అదానీయే

**న్యూఢిల్లీ, జనవరి 5:** అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ తిరిగి ఆసియా కుబేరుడిగా అవతరించారు. అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలపై సెబి విచారణను మినహాయించి ప్రత్యేకమైన దర్యాప్తులేమీ అవసరం లేదంటూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆయన సంపద గణనీయంగా పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం గౌతమ్ అదానీ సంపద ఒక్కరోజే 7.7 బిలియన్ డాలర్లు పెరిగి 97.6 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ఆయన రిలయర్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీని దాటేసి ప్రపంచ సంపన్నుల జాబితాలో 12వ స్థానానికి చేరారు. 97 బిలియన్ డాలర్లతో అంబానీ 13వ స్థానంలో కొనసాగుతున్నారు. అదానీ గ్రూప్ నమోదిత సంస్థల స్టాక్ విలువ పెంచేందుకు అవకతవకలు జరిగాయని, అకౌంట్ మోసాలకూ పాల్పడినట్లు హిండెన్‌బర్గ్ గతేడాది ఆరంభంలో ఆరోపించిన విషయం విదితమే. దీంతో గ్రూప్ కంపెనీల షేర్లు భారీ పతనమయ్యాయి. ఒ దశలో అదానీ కంపెనీల మార్కెట్ విలువ 150 బిలియన్ డాలర్ల మేర తగ్గిపోయింది. ఈ సంక్షోభం నుంచి బయటపడేందుకు అదానీ గ్రూప్ అనేక చర్యలు చేపట్టింది. రుణ వాయిదాలను గడువు కంటే ముందుగానే చెల్లించింది. ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపేందుకు కొత్త పెట్టుబడిదారులతో భాగస్వామ్యం కుదుర్చుకొంది. బ్యాంకుల నుంచి కొత్తగా రుణాలు సమీకరించుకుంది. దీంతో కంపెనీ షేర్లు తిరిగి గాడినపడ్డాయి. హిండెన్‌బర్గ్ నివేదికపై సెబి దర్యాప్తు చేసి, అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలకు ఆధారాలు లేవని పేర్కొంది. సెబి దర్యాప్తుపై అనుమానాలు వ్యక్తం చేస్తూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సెబి దర్యాప్తుపై తమకు విశ్వాసం ఉందని తెలిపింది. విచారణను ప్రత్యేక దర్యాప్తు బృందం లేదా దర్యాప్తు సంస్థకు బదలీ చేయడానికి నిరాకరించింది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 5:** దేశీయ స్టాక్ మార్కెట్ల సూచీలు లాభాల్లో ముగిసాయి. వరుసగా రెండో రోజూల లాభపడ్డాయి. రిలయన్స్, ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ 72వేల మార్కును అందుకుంది. నిఫ్టీ కూడా 21,700 మార్కుపైన ముగిసింది. చివరికి సెన్సెక్స్ 178.58 పాయింట్లు పెరిగి 72,026.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 52.20 పాయింట్లు పెరిగి 21,710.80 పాయింట్ల వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.16గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్‌క్రూడాయిల్ ధర 78.35 డాలర్లుగా ఉంది. అంతర్జాతీయంగా ఔన్సు బంగారం ధర 2045 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.